

రాజశేఖర చరిత్రము
రూ॥ 180/-
పేజీలు: 190
నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★



జులై 31న 'స్వదేశీ' ఉగ్రవాదం గుట్టు రట్టు?

స్నేహం పేరుతో ట్రంప్‌కు మోదీ లొంగుబాటు

మరోవిడత వాణిజ్య చర్చల కోసం వచ్చేవారమే వాషింగ్టన్‌కు భారత్ బృందం

లోపలి పేజీల్లో



సంపుటి 08, సంచిక: 221 | శుక్రవారం | 11-07-2025 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00




# 42% కోటాతోనే స్థానిక ఎన్నికలకు

బిసిలకు రిజర్వేషన్ల పెంపునకు అనుగుణంగా ప్రస్తుత పంచాయతీరాజ్ చట్టానికి సవరణ

ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా పరిగణనలోకి అడ్వకేట్ జనరల్ సలహాలు

సూచనలు : రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం



- మార్చి లోపు లక్ష ఉద్యోగాలు ఇవ్వడమే లక్ష్యం
- అమిటీ, సెంటినరీ రిహాబిలిటేషన్ విద్యాసంస్థలకు యూనివర్సిటీ హోదా
- ఈ విశ్వవిద్యాలయాల్లో రాష్ట్రానికి 50 శాతం సీట్ల కేటాయింపు
- అధునాతన గోశాలల ఏర్పాటుకు ముగ్గురు అధికారులతో కమిటీ
- పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేయాలని నిర్ణయం

ప్రజాపక్షం/హైదరాబాద్

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. రిజర్వేషన్ల పెంపునకు అనుగుణంగా ప్రస్తుం రాష్ట్రంలో అమలులో ఉన్న పంచాయతీరాజ్ చట్టం 2018 సవరణకు మంత్రివర్గం ఆమోదించింది. రిజర్వేషన్లను అమలు చేసే క్రమంలో ఎటువంటి న్యాయ పరమైన చిక్కులు రాకుండా రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సూచనలు, సలహాలను కూడా మంత్రి వర్గం పరిగణలోకి తీసుకున్నది. మార్చి లోపు ఒక లక్ష ఉద్యోగాలను ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నది. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేసే అంశంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు మంత్రివర్గ సమావేశంలో ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ఆహ్వానించి చర్చించారు. కాగా గతంలో జరిగిన 18 మంత్రివర్గ సమావేశాలలో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు తీరుపై చర్చించారు. ఇప్పటి వరకు జరిగిన 18 మంత్రివర్గ సమావేశాల్లో 23 డిపార్ట్‌మెంట్లకు సంబంధించి ఆమోదించిన సుమారు 327 అంశాలపై మంత్రివర్గం చర్చించింది. ఈనెల 25న మరోసారి మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, చర్చించిన అంశాలను మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్ల కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఆడ్లురి లక్ష్మణ్‌తో కలిసి సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాకు వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు జరిగిన 18 మంత్రివర్గ సమావేశంలో ఆమోదించిన 327 అంశాలలో 321 అంశాలను 96 శాతం అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలు ప్రజలకు అందుతున్నాయా? లేదా, అమలు తీరుపైన చర్చించామన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ తరువాయి 2లో



# ఓటు హక్కును హరించే కుట్ర

- భగ్నం చేయకపోతే ప్రజాస్వామ్యానికే ప్రమాదం
- పునర్నిర్మిత మఖ్దూంభవన్ ప్రారంభోత్సవంలో డి.రాజా హెచ్చరిక
- వర్గ దోపిడీ కొనసాగినంత కాలం కమ్యూనిస్టులు ఉంటారు : సురవరం సుధాకర్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పేరుతో ఒక వర్గానికి చెందిన ఓట్లను తొలగించేందుకు ఎన్నికల కమిషన్ ప్రయత్నం చేస్తున్నదని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. బిహార్ మాదిరిగానే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, కేరళ తదితర ఏ రాష్ట్రంలోనైనా ఓటర్లను తొలగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో ప్రజలు, ప్రజాస్వామ్య పార్టీలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లో పునర్ నిర్మితమైన సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ ప్రారంభోత్సవం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో రాజా ప్రసంగిస్తూ దేశంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించి నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించాల్సిన రాజ్యాంగ బద్ధమైన ఎన్నికల కమిషన్ చర్యలు ఓటర్లకు ప్రమాదకరంగా మారాయన్నారు. అందుకే బిహార్‌లో ప్రత్యేక సవరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడి ముందుకు తీసుకు వెళ్లడానికి లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలు, శక్తులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని డి.రాజా అన్నారు. 'భారతదేశం ప్రస్తుతం సంక్షోభంలో ఉంది. అనేక క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటుంది. కేంద్రంలో మతతత్వ శక్తులు అధికారాన్ని హస్తగతం చేసుకున్నాయి. ఆ శక్తులు తమ చేతుల్లో ఉన్న రాజకీయ శక్తిని, ప్రభుత్వ అధికారాన్ని ఉపయోగించి అంబేద్కర్ సహా మహనీయులు అందించిన రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తున్నాయి. రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు, రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక, ప్రజాస్వామ్య, సంక్షేమ దేశాన్ని మతతత్వ, ఫాసిస్టు శక్తులు దేశాన్ని మతరాజ్యంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. అందులో భాగంగానే దేశాన్ని, దేశ చరిత్రను మార్చేందుకు రాజ్యాంగం నుంచి సెక్యులరిజం పదాన్ని తొలగించడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి'' అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక, ప్రజాస్వామ్య, ఫెడరల్ వ్యవస్థలు మతతత్వ ఫ్యాసిస్టుల శక్తుల దాడికి గురవుతున్నాయని ఆందోళన తరువాయి 12లో





ఎర్రజెండాలు ఒక్కటైతే

## కమ్యూనిస్టులకు ఎదురే ఉండదు

ఎర్రజెండాలన్నీ ఒక్కటైతే కమ్యూనిస్టులకు ఎదురే ఉండబోదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు చెప్పారు. వందేళ్లు అయినా కమ్యూనిస్టు పార్టీ మరింత పెరగడమే తప్ప తగ్గిందిలేదని, కమ్యూనిస్టు నాయకుల నాలుగవ తరం కూడా వచ్చిందన్నారు. 'మగ్దూంభవన్' అనేది ఒక వారసత్వం లాంటిదని, కమ్యూనిస్టులకు ఇదే తాజ్‌మహాల్, తరువాయి 2లో

## హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావుకు రిమాండ్

- ఆయనతోపాటు మరో నలుగురికి కూడా..
- నకిలీ పత్రాలు సృష్టించి అధ్యక్ష పదవి పొందారని ఇడి ఆరోపణలు
- మాజీ మంత్రి కృష్ణయాదవ్ సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు గుర్తింపు

ప్రజాపక్షం/హైదరాబాద్



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) అధ్యక్ష ఎన్నికలో అక్రమాల కేసులో అధ్యక్షుడు జగన్మోహన్‌రావుతో పాటు మరో నలుగురికి మల్కాజ్‌గిరి కోర్టు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది. వారిని అరెస్టు చేసినట్లు సిఐడి గురువారం ఉదయం ప్రకటన విడుదల చేసింది. జగన్మోహన్‌రావు, శ్రీనివాసరావు, సునీల్, రాజేందర్‌రావు, కవితకు వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరు పరుచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. సిఐడి వెల్లడించిన వివరాల ప్రకారం, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ పేరుతో జగన్మోహన్‌రావు నకిలీ పత్రాలు సృష్టించారు. ఈ క్లబ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కవిత, గౌలిపురా క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు, మాజీ మంత్రి సి. కృష్ణయాదవ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఆ పత్రాలను జగన్మోహన్‌రావుకు అందజేశారు. వాటిని ఆధారంగా చేసుకుని ఆయన హెచ్‌సిఎ ఎన్నికల్లో పోటీ చేసి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత హెచ్‌సిఎలో నిధుల దుర్వినియోగం జరిగిందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసిఎ) ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేయడంతో తరువాయి 2లో

ఆధార్, ఓటర్, రేషన్ కార్డులూ

# గుర్తింపు కార్డులే

- బిహార్ ఇసికి సుప్రీంకోర్టు ఆదేశం
- ఎస్ఐఆర్ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరణ

**న్యూఢిల్లీ :** బిహార్ ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ( ఎస్ఐఆర్)ను 'రాజ్యాంగ ఆదేశంగా' పేర్కొంటూ కొనసాగించడానికి గురువారం సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి అనుమతించింది.జస్టిస్ సుధాంశు ధులియా, జోయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం బిహార్‌లో ఎస్ఐఆర్ సమయంలో ఆధార్‌కార్డు, ఓటర్ ఐడి కార్డు, రేషన్‌కార్డులను గుర్తింపు కార్డుగా పరిగణించవచ్చనే ప్రాథమిక అభిప్రాయాన్ని వ్యక్తీకరించింది. ఈ ప్రక్రియ సమయాన్ని ద్విసభ్య ధర్మాసనంప్రశ్నించింది. 10 ప్రతిపక్ష పార్టీల నాయకులు సహా పిటిషనర్లు ఎవరూ ఎన్నికల సంఘం కసరత్తు పై మధ్యంతర స్టే విధించాలని పేర్కొంటూ ప్రార్థించలేదని, ధర్మాసనం పిటిషనర్ల బ్యాచ్‌పై స్పందన కోరింది. అనంతరం ఈ పిటిషన్లపై




విచారణను జులై 28కి వాయిదా వేసింది. జులై 21లోగా భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) కౌంటర్ అఫిడవిట్ పిటిషన్లు దాఖలు చేయాలని, జులై 28లోగా రీజాయిండర్లను తప్పకుండా దాఖలు తరువాయి 2లో

## ఎల్‌ఐసిలో మరోసారి వాటాల విక్రయం

- రెండేళ్ళలో దశలవారీగా పెట్టుబడుల ఉపసంహరణకు సిద్ధమైన కేంద్రం
- విషయం తెలియగానే మార్కెట్లో క్షీణించిన షేర్ల ధర

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం వనరుల సేకరణలో భాగంగా ప్రభుత్వరంగ దిగ్గజం జీవిత బీమా సంస్థ (ఎల్ ఐ సి)లో పెట్టుబడుల ఉపసంహరణకు సిద్ధపడింది. మరోసారి ఎల్ ఐసి వాటాలు విక్రయించేందుకు ఆమోదం తెలిపింది. 2026 ఆర్థిక సంవత్సరంలో అతిపెద్ద పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియలో భాగంగా ఈ బృహత్తర ప్రణాళికకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ప్రస్తుత మార్కెట్ విలువను దృష్టిలో పెట్టుకుని రాబోయే రెండు సంవత్సరాలలో దశలవారీగా ఈ పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమం జరుగుతుంది. వాటాలు విక్రయిస్తారన్న వార్త బయటకు రాగానే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో గురువారం ఉదయం ఎల్‌ఐసి షేర్లు 1.23 శాతానికి పడిపోవడంతో స్టాక్ మార్కెట్‌లో ధర రూ.934.35కు తగ్గింది. ఇప్పటివరకూ బహిరంగ పెట్టుబడిదారుల వాటా ఐపిఓ ధర రూ.949లకు సమీపంలో ఉంది. 2025లో 5.5 శాతం మేరకు మాత్రమే లాభపడింది. కానీ గడచిన 52 వారాలలో ఈ ధర భారీగా రూ.1,222లుగా ఉండేది. ప్రభుత్వ ఆమోదం తర్వాత ఈ ధర పడిపోయి ఎల్‌ఐసి ఐసిఓ షేరు చిక్కిపోయింది. ఐతే ఎల్ ఐ సి లో ఎంత వాటా విక్రయి




స్తారు? అందుకు ముహూర్తం ఎప్పుడు? అనే విషయాలను తదుపరి వారాలలో తెలియజేస్తారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఎల్ ఐ సి మార్కెట్ వాటా రూ.6,00,000 కోట్లుగా ఉంది. అంటే దీని అర్థం ప్రతి ఒక్క శాతం వాటా అమ్మకానికి ఆఫర్ ఆఫ్ సేల్ (ఓఎఫ్ఎస్) కింద దాదాపు రూ.6000 కోట్లు వస్తాయి. ఈ లెక్కన వచ్చే ఆర్థిక సంవత్సరంలో భారీ ఎత్తున కేంద్ర ప్రభుత్వానికి ఈ పెట్టుబడుల ఉపసంహరణవల్ల అనేక తరువాయి 2లో

## సినీ సెలబ్రిటీలపై ఇడి కేసు

బెట్టింగ్ యాప్ వ్యవహారంలో 29 మందిపై చర్యలు

ప్రజాపక్షం/హైదరాబాద్

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) రంగంలోకి దిగింది. ఏకంగా 29 మంది సినీ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంపెనీలపై మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద కేసులు నమోదు చేసింది. ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల మరికొందరిపై కేసు నమోదు చేశారు. ప్రముఖుల పేర్లు ఈ జాబితాలో



ఉండటం టాలీవుడ్‌లో తరువాయి 2లో

## కాళేశ్వరం వద్ద ప్రాణహిత పరవళ్ళు

- గోదావరి ఉగ్రరూపం
- తీరంవద్ద 10.520 మీటర్లకు చేరిన నీటి మట్టం

ప్రజాపక్షం/కాళేశ్వరం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద గురువారం గోదావరి పరవళ్ళు తొక్కుతోంది.గత కొద్ది రోజులుగా ఎగువలోని మహారాష్ట్ర ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ నుండి ప్రవహిస్తున్న ప్రాణహిత వరద నీరు పోటెత్తి త్రివేణి సంగమం వద్ద గోదావరిలో చేరుతుండటంతో గోదావరి నిండుకుండలా మారి ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తోంది. పుష్కర ఘాట్ తీరం వద్ద వరద ఉధృతి తరువాయి 2లో



## ప్రైవేటు స్కూల్ బస్సు దగ్ధం

- విద్యార్థులకు తృటిలో తప్పిన ప్రమాదం
- సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో ఘటన

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి



అమీన్‌పూర్‌లో స్కూల్ బస్సు దగ్ధం అయ్యింది. ఈ ఘటనలో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో ఓ ప్రైవేటు స్కూల్ బస్సు అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమైంది. ఉదయం బస్సు కిష్టారెడ్డి పేట కళ్యాణి ఎస్టేట్ వద్ద స్కూల్ పిల్లలను ఎక్కించుకోవడానికి అపార్ట్‌మెంట్ వద్దకు వెళ్లింది. అక్కడ తరువాయి 2లో

## ఫీజుల పెంపు వ్యవహారంపై నేడు తీర్పు

ప్రజాపక్షం/హైదరాబాద్




ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్ల భర్తీకి కౌన్సెలింగ్,అడ్మిషన్లు ప్రారంభించడానికి ముందే ఫీజుల పెంపుపై ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు నియంత్రణ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ)ని హైకోర్టు ప్రశ్నించింది. కాలేజీల నుంచి గత డిసెంబర్‌లో ప్రతిపాదనలు అందితే జూన్ వరకు ఏ నిర్ణయం తీసుకోకుండా ఎలా ఉంటారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రతీ యేటా ఫీజుల అంశం ఓ ప్రహసనంలా మారిందని వ్యాఖ్యానించింది. శుక్రవారంతో కౌన్సిలింగ్ పూర్తవుతుందని, ఇంకా ఫీజుల పెంపుపై నిర్ణయం తీసుకోలేదని తప్పుపట్టింది. తరగతులు ప్రారంభం అయ్యాక నిర్ణయం తీసుకుంటారనే సందేహాన్ని వ్యక్తం చేసింది. పలు ఇంజినీరింగ్ కాలేజీలు గురువారం దాఖలు చేసిన లంచ్‌మోషన్ రూపంలో పిటిషన్లను జస్టిస్ కె.లక్ష్మణ్ విచారించారు. డిసెంబర్‌లోని ప్రతిపాదనలపై కమిటీ నిర్ణయం తీసుకోలేదంటూ కౌన్సెలింగ్ ముగిసే దశలో అత్యవసర లంచ్‌మోషన్ పిటిషన్లు వేసిన కాలేజీల తీరును తప్పుబట్టారు. ఫీజుల తరువాయి 12లో

10 మంది బందీల విడుదలకు

## హమాస్ అంగీకారం

- చర్చల్లో ఫలించిన మధ్యవర్తి దేశాల యత్నం
- సమస్యలు పూర్తిగా అధిగమించే ప్రయత్నం చేస్తున్నట్లు హమాస్ ప్రకటన

**జెరూసలెం:** గాజాలో కాల్పుల విరమణ ఒప్పంద చర్చల్లో భాగంగా పదిమంది బందీల విడుదలకు హమాస్ ఎట్టకేలకు అంగీకరించింది. నెలరోజులుగా జరుగుతున్న చర్చల ప్రక్రియలో మధ్యవర్తి దేశాల ప్రయత్నం ఫలించింది. శాంతియత్నాల్లో భాగంగా హమాస్ అయిష్టంగానే అంగీకరించింది. ఇజ్రాయెల్ రాజీపడకుండా మొండితనంగా వ్యవహరిస్తోందని, ఈ పరిస్థితుల్లో చర్చలు కష్టంగా మారాయని చెప్పిన హమాస్, సమస్యలను పూర్తిగా అధిగమించే ప్రయత్నం చేస్తున్నామని ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి, దాని భాగస్వామ్య సంస్థల ద్వారా ధారాళంగా ఆహార, ఇతర మానవతా సహాయం



సరఫరాతోపాటు, ఇజ్రాయెల్ సైనికులు వైదొలగినప్పుడే గాజాలో నిజమైన తరువాయి 12లో



# ప్రపంచం
WORLD NEWS

## క్యూ లైన్లో నిలబడితే చంపేశారు

**గాజా:** గాజాలో పాలస్తీనియన్ల పరిస్థితి అత్యంత దయనీయస్థితికి దిగజారింది. పోషకాహార సప్లిమెంట్స్ తీసుకోవడానికి న్యూట్రిషన్ క్లినిక్ వద్ద క్యూ లైన్‌లో నిలబడిన అమాయక సామాన్య ప్రజలు 15 మందిని ఇజ్రాయెల్ సైనికులు కాల్చి చంపేశారు. వీరిలో ఇద్దరు మహిళలు, ఎనిమిది మంది పిల్లలు ఉన్నారు.సెంట్రల్ గాజాలోని ఒక క్లినిక్ వద్ద గురువారంనాడు ఈ ఘటన జరిగింది. డైర్ అల్ బలాహ్ మార్టైర్స్ ఆసుపత్రివర్గాలు తీసిన ఒక వీడియోలో పిల్లలు, మహిళలు రక్తపు మడుగులో పడిఉన్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. అమెరికా కేంద్రంగా పనిచేసే ప్రాజెక్ట్ హోప్ ఎయిడ్ గ్రూపు ఈ పోషకాహార క్లినిక్‌ను నడుపుతోంది. ఈ కాల్పులు అంతర్జాతీయ చట్టాలను పూర్తిగా ఉల్లంఘించినట్టేనని మానవహక్కుల సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. అదేవిధంగా గాజాలో మరో చోట జరిగిన దాడుల్లో 37 మంది పాలస్తీనియన్లు మరణించారు.



## ఎర్రసముద్రంలో మరో నౌకను పేల్చేసిన హౌతీలు



### ముగ్గురు మృతి,అనేకమంది కిడ్నాప్

**సనా :** యెమెన్ కేంద్రంగా పనిచేస్తున్న హౌతీ ఉగ్రవాదులు వారం రోజుల వ్యవధిలో ఎర్ర సముద్రంలో మరో నౌకను పేల్చేశారు. ఆ నౌక మునిగిపోయింది. నౌకలో ఉన్న వారికోసం గాలింపు జరుగుతున్న తరుణంలోనే ఇజ్రాయెల్‌లో విమానాశ్రయంపై కూడా హౌతీలు దాడి చేశారు. ఎర్రసముద్రంలో మునిగిపోయిన నౌక నుండి పదిమంది సిబ్బంది సురక్షితంగా బయటకు వచ్చినట్లు యూరోపియన్ మిషన్ గురువారం ఉదయం ప్రకటించింది. ఇజ్రాయెల్‌కు సరుకులు తీసుకువెళుతున్న ఈ నౌకను పేల్చివేసి నీట ముంచేశామని, నౌకలో ఉన్న అనేకమందిని కిడ్నాప్ చేసి సురక్షితంగా గుర్తు తెలియని ప్రాంతానికితరలించినట్లు హౌతీలు ప్రకటించారు. వీరిలో రష్యా, అమెరికా, ఫిలిప్పీన్స్ దేశాల పౌరులు, సిబ్బంది ఉన్నారు. కిడ్నాప్ ఘటనపై యెమెన్‌లో అమెరికా దౌత్య కార్యాలయం తీవ్రంగా స్పందించింది. వెంటనే అందరినీ విడుదలచేయాలనిహెచ్చరించింది. బుధవారం రాత్రంగా సిబ్బందికోసం సముద్రంలో గాలించి అనేకమందిని కాపాడారు. అటుగా వెళుతున్న ఒక వాణిజ్య నౌక 22 మందిని కాపాడింది. ఈ నౌకను పేల్చివేసిన ఘటనలో ముగ్గురు నావికాదళ సిబ్బంది మరణించారు. 2023లో హౌతీలు ఎర్ర సముద్రంలో, గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌లో 70 వాణిజ్యనౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశారు. అమెరికా దాడులవల్ల నష్టపోయిన యెమెన్‌లోని హౌతీలు, ఎర్ర సముద్రంలో దాడులు ఆపేస్తామని, కాల్పుల విమరణ పాటిస్తామని ఈ ఏడాది మే నెలలో ప్రకటించారు. కానీ ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ ఇటీవల దాడులు చేశాక, ఎర్రసముద్రంలో దాడులు ఉద్ధృతం చేస్తామని, ఎవ్వరినీ వదిలిపెట్టేదిలేదని శపథం చేశారు. ఇప్పటివరకూ హౌతీలు నాలుగు నౌకలను ధ్వంసం చేశారు. మరో నౌకను స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురు సిబ్బందిని హత్యచేశారు.పాలస్తీనియన్లకుమద్దతుగాతాము పోరాటం చేస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ నేపథ్యంలో లైబీరియా జెండా తగిలించుకుని వెళుతున్న గ్రీకుల నిర్వహణలో ఉన్న 'ఎటెర్నిటీ సి'సరుకు రవాణా నౌకపై చిన్న చిన్న బోట్లలో వచ్చిన ఉగ్రవాదులు రాకెట్ల ద్వారా గ్రెనేడ్స్‌ను నౌకపై ప్రయోగించారు. నౌక పూర్తిగా ధ్వంసమైపోయి ఎర్రసముద్రంలో మునిగిపోయింది. ఈ వీడియో దృశ్యాలు ఇప్పుడు అందరికీ అందుబాటులోనే ఉన్నాయి. సోమవారం, మంగళవారం రెండు రోజులు ఈ దాడులు కొనసాగాయని బ్రిటన్‌కు చెందిన మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ ఏజన్సీ (యుకెఎంటిఓ) తెలియజేసింది.

#### విమానాశ్రయంపై దాడి

హౌతీ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌లోని బెన్ గుయెన్ విమానాశ్రయంపై దాడి చేశారు. ఎర్ర సముద్రంలో ఒక్కవారంలోనే రెండు నౌకలను పేల్చేసిన హౌతీలు ఆ దేశానికి ఊపిరిసలకుండా వెంటనే విమానాశ్రయంపై కూడా దాడి చేశారు. గాజాలో అమాయకులైన పాలస్తీనియన్లపై ఐ డి ఎఫ్ చేస్తున్న హింసాకాండకు ప్రతీకారంగా ఈ దాడులు చేస్తున్నట్లు హౌతీ ఉగ్రవాదులు ప్రకటించారు. ఎంతో పక్కా ప్రణాళికతో ఎర్ర సముద్రంలో నౌకలపైనా, విమానాశ్రయంపైనా దాడులు చేసినట్లు హౌతీ ప్రతినిధి యాహ్యా శారీ గురువారంనాడు చెప్పారు.

## హసీనా నేరాలపై వచ్చేనెల ఐసిటి విచారణ

### ప్రభుత్వతరపుసాక్షిగా మారేందుకు ఐజిపి అంగీకారం



**ఢాకా:** పదవీచ్యుతురాలైన బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా మరో ఇద్దరిపై ఆ దేశ ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రైబ్యునల్–1 (ఐసిటి) తీవ్ర నేరాభియోగాలు మోపింది. ఈ నేరాలపై ఆగస్టు 3,4 తేదీలలో విచారణజరుగుతుంది. హసీనాతోపాటు మాజీ హోంమంత్రి అసదుజ్జామన్ ఖాన్ కమాల్, మాజీ ఇన్‌స్పెక్టర్ జనరల్ చౌధురి అబ్దుల్లా అల్ మామున్‌లపై కూడా ఐసిటి నేరాభియోగాలు మోపింది. మానవాళికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకుగాను మొదటి సారి ఈ విచారణ ప్రారంభం కానున్నది. ఈ కేసులో మామున్ ఒక్కరే కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరై తాను తప్పు చేయలేదని వాదిస్తున్నారు. కాగా మామున్ ప్రభుత్వానికి అనుకూలంగా మారిపోయి సాక్ష్యం ఇచ్చేందుకు అంగీకరించారని ఆయన తరపు న్యాయవాది గురువారంనాడు పాత్రికేయులకు తెలిపారు. జస్టిస్ మహ్మద్ మోర్తూజా మొజుందర్ సారథ్యానగల ముగ్గురు సభ్యులుగల న్యాయమూర్తుల ట్రైబ్యునల్ ఈ విచారణ చేస్తుంది. హసీనాసహా ముగ్గురమీదా మొత్తం ఐదు రకాల తీవ్ర నేరాభియోగాలు మోపారు. ఉద్యమకాలంలో సామూహిక హత్యాకాండ, ఉద్యమ సమయంలో విద్యార్థులను చిత్రహింసలకు గురిచేయడం ఈ అభియోగాలలో ప్రధానమైనవి. ఈ నేరాభియోగాలు రుజువైతే ఈ ముగ్గురికీ ఉరిశిక్షలు పడతాయి. ఐక్య రాజ్యసమితి మానవహక్కుల సంస్థ సమర్పించిన నివేదిక ప్రకారం, గత ఏడాది జులై 15 నుండి ఆగస్టు 15 వరకూ 1400 మంది విద్యార్థులు, ప్రజలను హసీనా ప్రభుత్వం ఊచకోత కోసింది. ఆరోపణలను తిరస్కరిస్తూ డిఫెన్స్ లాయర్ కోర్టులో దాఖలు చేసిన విజ్ఞప్తిని జస్టిస్ మొజుందర్ తోసిపుచ్చారు. గత ఏడాది జులైలో జరిగిన విద్యార్థుల తిరుగుబాటులో 1400 మందిని నిర్దాక్షిణ్యంగా చంపారన్నది ప్రధాన నేరం. తమ ముందు హాజరుకావాలని బంగ్లాదేశ్ న్యాయస్థానం ఇప్పటికే రెండుసార్లు హసీనాకు నోటీసులు జారీ చేసింది. కోర్టు ఉల్లంఘన నేరం కింద ఇప్పటికే ఆమెకు ఆరునెలలు జైలుశిక్ష పడింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం కూడా హసీనాను తమకు స్వాధీనం చేయాలని పదే పదే భారతదేశానికి విజ్ఞప్తులు చేస్తోంది. తాజాగా ఆ దేశ తాత్కాలిక అధిపతి యూనుస్ తన మీడియా కార్యదర్శి ద్వారా సోషల్ మీడియాలో మరోసారి ఒక ప్రకటన అప్‌లోడ్ చేశారు.

## దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడి అరెస్టుకు కోర్టు ఆదేశం



**సియోల్ :** దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను అరెస్టు చేయాలని ఆ దేశ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. దేశంలో మార్షల్ లా విధించి కుట్రపూరిత చర్యలకు పాల్పడ్డారన్న అభియోగంపై దక్షిణ కొరియా పార్లమెంటు 204–96 మెజారిటీ తీర్మానం ద్వారా యూన్ సుక్ యోల్‌ను పదవీచ్యుతుణ్ణి చేసింది. తర్వాత కోర్టు కేసు ఎదుర్కొన్నారు. న్యా యస్థానం ఈ కేసు దర్యాప్తు చేసిన స్వతంత్ర ప్రత్యే క కౌన్సిల్ బృందం న్యాయవాది చో యున్ సుక్ చేసిన అభ్యర్థనను అంగీకరించిన సెంట్రల్ డిస్ట్రిక్ట్ కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. కౌన్సిల్ బృం దం అధికార ప్రతినిధి గురువారం ఉదయమే ఆయనఅరెస్టువారెంటు విషయాన్ని ప్రకటించారు. న్యాయాన్నిఅడ్డుకోవడం,నకిలీ అధికార ఉత్తర్వుల తయారీ,అధికార దుర్వినియోగం వంటి అంశాలపై ఈ దర్యాప్తు జరిగింది. గత ఏడాది డిసెంబరు మూడో తేదీన మార్షల్ లా ప్రకటనకు ముందుగా జరిగిన సమావేశం నుండి మంత్రివర్గ సభ్యులను రాకుండాచేసివారి హక్కులను హరించారని, తప్పు డు ప్రచారాలు చేయాలని విదేశీ మీడియాకుఆ దేశాలిచ్చారన్న ఆరోపణలపై దర్యాప్తు జరిగింది. ఈ ఏడాది జనవరి నెలలో తన అరెస్టును అడ్డుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేయాలని, కాల్ రికార్డుల నుండి సమాచారాన్ని తొలగించాలన్న ఆదేశాలు వంటి అనేక అంశాలపై దర్యాప్తు జరిగింది. ఈ ఏడాది జూన్ 18న ప్రత్యేక బృందం దర్యాప్తు ప్రారంభించింది. దేశంలో ప్రతిపక్షాలు పొరుగున ఉత్తర కొరియాతో సంబంధాలు పెట్టుకుని దేశ ద్రోహానికి పా ల్పడుతున్నాయని ఆయన తొలుత ఆరోపించారు. తర్వాత దేశంలో మార్షల్ లా విధించారు. కానీ కొద్ది గంటల వ్యవధిలోనేఆ ఉత్తర్వులనువెనక్కు తీసుకున్నారు. దేశం లోను, కూటమి పార్టీలోనూ అంతర్గతంగా వ్యతిరేకత వచ్చింది. ప్రతిపక్షాలు కోర్టును ఆశ్రయించాయి.

## ట్యునీషియా ప్రతిపక్షనేత సహా 21 మంది ప్రముఖులకు జైలుశిక్ష

**ట్యునిస్:**దేశద్రోహనేరంపైట్యునీషియాలో సీనియర్ ప్రతిపక్ష నాయకుడు రాచెడ్ ఘనౌచీ, ఇతర రాజకీ ప్రముఖులు 21 మందికి న్యాయస్థానం 14 నుండి 12 సంవత్సరాలుపాటుజైలుశిక్ష విధించింది. పరారీలో ఉన్న ఘనౌచీ కుమారుడు మోజ్ ఘనౌచీ సహా అనేకమంది ప్రముఖులకు 35సంవత్సరాలువంతున శిక్షలు ప్రకటించింది. టైమ్స్ పత్రిక 2012లో ఎంపిక చేసిన ప్రపంచంలో అత్యంత ప్రభావశీలమైన100మందివ్యక్తుల జాబితాలో ఘనౌచీని కూడా ఉన్నారు. ప్రస్తుతం ఆయన వయసు84సంవత్సరాలు. రాజకీయ స్వప్రయోజనాలకోసం, దురుద్దేశంతోనే అనేకమందికి కోర్టుశిక్షలు విధించిందని పలు పార్టీలనాయకులు,ప్రముఖులువిమర్శలు చేస్తున్నారు.దేశంలో సద్విమర్శలను, మానవహక్కుల వ్యతిరేక చర్యలను ప్రశ్నించే వారిని భయపెట్టి వారిగొంతు నొక్కడం కోసమే ఇలాంటి తీర్పులు చెప్పారని విమర్శలు వెల్లువెత్తాయి. అధికారులు ఈ విమర్శలను తిరస్కరించారు. దేశాధ్యక్షుడు సయీద్ పార్లమెంటును రద్దుచేసి కొత్త రాజ్యాంగం రాసేందుకు వరుస ప్రయత్నాలు జరిగాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇదేవిధంగా 40 మందిపై విచారణలు జరిపి నాలుగు నుండి 66 సంవత్సరాల పాటుకోర్టు శిక్షలు విధించింది. ఎన్నాహ్దా పార్టీ సహ వ్యవస్థాపకుడు,జాతీయ అసెంబ్లీ మాజీ స్పీకర్ (2019–2021)గా పని చేసినఘనౌచీతో సహ నిందితులుగా ఉన్న పలువురురాజకీయప్రముఖులకు, ప్రభుత్వ అధికారులకు రెండోవిడత తీర్పుల్లో 12 ఏళ్ళు వంతున జైలు శిక్షలు పడ్డాయి.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు ఉచ్చు బిగిస్తున్న సిట్

### అరెస్ట్‌పై స్టే ఎత్తివేయాలని సుప్రీంకోర్టుకు సిట్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎ1 నిందితుడు ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విషయంలో సిట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయనకు సుప్రీంకోర్టు ఇచ్చిన అరెస్టు మినహాయింపులను రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీ బాట పట్టారు. ఈ కేసు విచారణలో భాగంగా వెస్ట్ జోన్ డిసిపి విజయ్ కుమార్, ఎసిపి వెంకటగిరితో కూడిన సిట్ బృందం ఢిల్లీకి చేరుకుంది. ప్రభాకర్ రావు విచారణకు ఏమాత్రం సహకరించడం లేదని, ఆయనను కస్టడీలోకి తీసుకుని విచారిస్తేనే కీలక వాస్తవాలు వెలుగులోకి వస్తాయని సిట్ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయన అరెస్ట్‌పై ఉన్న స్టేను ఎత్తివేయాలని కోరుతూ గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ఐదుసార్లుగా దాదాపు 40 గంటల పాటు ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. అయితే, ప్రతిసారీ ఆయన పొంతనలేని సమాధానాలు ఇస్తూ దర్యాప్తును తప్పుదోవ పట్టిస్తున్నారని అధికారులు పేర్కొంటున్నారు. పై అధికారుల ఆదేశాల ప్రకారమే తాను నడుచుకున్నానని ఆయన చెబుతుండగా, ఆయన ఆదేశాలతోనే తాము ఫోన్ ట్యాపింగ్ చేశామని ఇప్పటికే అరెస్టయిన ఇతర నిందితులు వాంగ్మూలం ఇచ్చారు.ఈ వైరుధ్యాల నేపథ్యంలో, ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయరాదన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులను రద్దు చేయించడం ద్వారా, కస్టోడియల్ విచారణకు మార్గం సుగమం చేసుకోవాలని సిట్ అధికారులు యోచిస్తున్నారు.

## కమ్యూనిస్టులకు ఎదురే ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

ఇదే చార్మినార్ అన్నారు. పెద్దలు నిర్మించిన భవనంలో పురావాస్తు లాంటి జ్ఞాపకాలు ఉండాలనే ఉద్దేశంతోనే ఈ భవనాన్ని పునర్ నిర్మితం చేశామని కూనంనేని సాంబశివరావు వివరించారు. మఖ్దూంభవన్ పునర్ నిర్మితం పూర్తికావడంతో కమ్యూనిస్టు నాయకులు రాజ్‌బహదూర్ గౌర్ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఇందుకు సహాయ సహకారాలు అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కోరినట్లు తెలిపారు. ఇందకు సహకరించాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టులతో ప్రభుత్వం శాంతిపూర్వక చర్చలు నిర్వహిస్తే, దేశానికి ఒక మంచి సందేశాన్ని పంపించినట్టుగా ఉంటుందని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌కు సూచించారు. ఏమాత్రం అవకాశం ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపడం లేదని మండిపడ్డారు.

## స్థానిక ఎన్నికలకు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోనే మొదటి సారి మంత్రివర్గ నిర్ణయాలపై సమీక్షిస్తున్నామని తెలిపారు. ప్రతి నెలకు రెండు సార్లు మంత్రివర్గ సమావేశాలు, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరు క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు తీరుపైన సమీక్షించాలని నిర్ణయం తీసుకున్నట్టు పొంగులేటి పునరుద్ఘాటించారు. బిసిరిజ్వేషన్ బిల్లు ఆమోదం కోసం సిఎం, మంత్రులు ఢిల్లీలో అధికారులును, మంత్రులతో చర్చించినట్టు వివరించారు. ఆ కమిటీ విద్యా సంస్థతో పాటు, సెంట్‌నరీ రియాబిలిటేషన్ విద్యా సంస్థను విశ్వవిద్యాలయంగా గుర్తింపు కల్పించామని, అమితి యూనివర్సిటీలో తెలంగాణ రాష్ట్రానికి 50 శాతం సీట్లను కేటాయించాలని యాజమాన్యాన్ని ఒప్పించామని వివరించారు. గత ప్రభుత్వం వ్యక్తిగత లబ్ధి, స్వార్థం కోసం ఆలోచించిందని, అందుకే పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్‌లలో రెండు నుంచి నాలుగు శాతం పెండింగ్ ప్రాజెక్ట్ పనులను చేపట్టలేదని ఆరోపించారు.

**బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చారిత్రాత్మక నిర్ణయం : మంత్రి పొన్నం**

బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బిసిలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నందుకు బలహీనవర్గాల తరపున మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ల అమలు నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వ ఆలోచన అని అన్నారు.

**రూ.122కోట్లతో 82కోట్ల చేపలు : మంత్రి శ్రీహరి...**

పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలోని చెరువులలో 82కోట్ల చేపలను వేసేందుకు ప్రతేకంగా రూ.122 కోట్ల బడ్జెట్‌ను కేటాయించామన్నారు. ప్రతి చెరువులో చేప పిల్లలను వదిలే కార్యక్రమంలో అందరినీ భాగస్వాములు చేస్తామన్నారు.

మత్స్యశాఖను గత ప్రభు త్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ప్రభు త్వం గోశాల పాలసీని తీసుకొస్తుందని, ఇప్పటికే తాను రాష్ట్రంలోని ఐదు, ఆరు గోశాలలను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేశానని వివరించారు. గోశాలలో అవులకు సరైన ఆహా రం, నీళ్ల కావాల్సిన స్థలాలు లేవని వివరించారు. కొన్ని అవులకు కొమ్ములు విరిగి ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో మొత్తంగా 300 గోశాలలను గుర్తించామని, మంత్రివర్గంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని వివరించారు.

**మంత్రి వర్గం తీసుకన్న నిర్ణయాలు...**

* స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుబాటులో ఉన్న ఎంపిరికల్ డేటా ఆధారంగా, జనాభా ప్రకారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు తదుపరి చర్యలు చేపట్టాలని తీర్మానించింది. రిజర్వేషన్లను ఖరారుకుగాను గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపిటిసిలకు మండలం యూనిట్‌గా, ఎంపిపి, జెడ్‌పిటిసిలకు జిల్లా యూనిట్‌గా, జెడ్‌పి చైర్మన్లకు రాష్ట్రం యూనిట్ గా పరిగణించాలని నిర్ణయం. రిజర్వేషన్ల పెంపునకు అనుగుణంగా రాష్ట్రంలో ప్రస్తుతం అమలులోఉన్న పంచాయతీరాజ్ చట్టం 2018 సవరణకు అవసరమైన చర్యలు చేపట్ట నుంది.
* రాష్ట్రంలో కొత్తగా ఎమిటీ యూనివర్సిటీ, సెయింట్ మేరీ రిహాబిలిటేషన్ యూనివర్సిటీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.
* సంగారెడ్డి జిల్లాలో ఇటీవల కొత్తగా మున్సిపాలిటీగా ఏర్పడిన జిన్నారం, ఇంద్రీశం మున్సిపాలిటీల పరిధిలో చేర్చే 18 గ్రామ పంచాయతీలను డీ లిస్టింగ్ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం.
* రాష్ట్రంలో అధునాతనంగా గోశాలల ఏర్పాటు, నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు. రానున్న మంత్రివర్గ సమావేశంలోపు కమిటీ తమ నివేదికను అందించాలని గడువు నిర్ణయించింది.
* రాష్ట్రంలో 306 గోశాలలు ఉన్నాయి. హైదరాబాద్‌లో ఎన్కేపల్లి, వెటర్నరీ యూనివర్సిటీ, వేములవాడ, యాదగిరిగుట్టలో అత్యాధునికంగా గోశాలలు నిర్మాణాలకు నిర్ణయం. అలాగే రాష్ట్రంలో ఉన్న గోశాలల రిజిస్ట్రేషన్లు, వాటి నిర్వహణపై సమగ్ర విధానపత్రం రూపొందించాలని నిర్ణయం.
* రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయం
* ఏ ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలను ఇప్పటికే భర్తీ చేసింది. వీటితో పాటు మరో 17084 ఉద్యోగాల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉన్నందున, కొత్తగా 22,033 ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్లు ఇవ్వాలని మంత్రివర్గంలో చర్చ.
* వివిధ విభాగాల్లో పని చేస్తున్న ప్రతి అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల పనితీరును సమీక్షించేందుకు వీలుగా వారి ఆధార్, పూర్తి వివరాలు సేకరించాలని ఆర్థికశాఖకు ఆదేశాలు.
* ప్రభుత్వ ఉద్యోగుల హాజరుతో పాటు విధినిర్వహణలో జవాబుదారీతనం పెంచేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్‌రెడ్డి. ఇప్పటికే ఉద్యోగులకు సంబంధించి నియమించిన అధికారుల కమిటీకి ఈ బాధ్యత అప్పగించాలని నిర్ణయం. రెండు నెలల్లో పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆదేశాలు.

## ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం: టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో హర్షంవ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో బిసి రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. 2018 చట్టాన్ని సవరించి బిసిలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చేసిన ప్రకటనను ఆయన 'సామాజిక విప్లవానికి నాంది'గా అభివర్ణించారు. ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన 'జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి' అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క కి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## సెలబ్రిటీలపై ఇడి కేసు

(మొదటి పేజీ తరువాయి)

కలకలం రేపుతోంది. గతంలో సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఇడి ఈ దర్యాప్తును చేపట్టింది. ఈ సెలబ్రిటీలు భారీ మొత్తంలో పారితోషికాలు తీసుకుని, నిషేధిత బెట్టింగ్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశారన్నది ప్రధాన ఆరోపణ. వీరి ప్రచారం కారణంగా ఎంతోమంది యువత ఈ యాప్‌ల బారిన పడి, ఆర్థికంగా చితికిపోయి ఆత్మహత్యలకు పాల్పడ్డారని పోలీసుల ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో యాంకర్లు శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, సిరి హనుమంతుతో పాటు పలువురు బుల్లితెర నటులు, యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల పేర్లను కూడా చేర్చారు. తెలంగాణ గేమింగ్ చట్టం, ఐటీ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేయగా, ఇప్పుడు ఈడీ దర్యాప్తుతో ఈ కేసు మరింత తీవ్రరూపం దాల్చింది. త్వరలోనే వీరందరినీ విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ప్రాణహిత పరవళ్ళు

(మొదటి పేజీ తరువాయి)

భారీగా పెరిగి స్నాన ఘట్టాలను ముంచెత్తి ప్రవాహ వేగం కొనసాగుతోంది.పుష్కర ఘాట్ తీరం వద్ద భారీ ఎత్తున వరద నీరు చేరి సరస్వతీ పుష్కర ఘాట్ తీరం జ్ఞాన దీపం గద్దెలను చుట్టు ముట్టి, పూర్తి స్థాయిలో స్నాన ఘట్టాలను ముంచెత్తి ప్రవహిస్తోంది. ప్రధాన పుష్కర ఘాట్ తీరం వద్ద గురువారం సాయంత్రానికల్లా నీటి మట్టం 10.520 మీటర్ల ఎత్తుకు చేరుకొని 6.36 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం దిగువకు తరలి పోతున్నాయి. ఎగువ నుండి ప్రాణహిత వరద ఉధృతి ఇలాగే కొనసాగితే తెల్లారేసరికి మొదటి ప్రమాద స్థాయికి చేరుకునే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రాణహిత వరద ఉధృతి భారీ స్థాయిలో పెరుగుతుండటంతో అధికార యంత్రాంగం గోదావరి పరివాహక లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేస్తున్నారు.

## బస్సు దగ్ధం

(మొదటి పేజీ తరువాయి)

పిల్లలను బస్సు ఎక్కించే సమయంలో బస్సు కింద మంటలు వచ్చినట్లు అక్కడ ఉన్న వాచ్‌మెన్ గమనించి డ్రైవర్‌కు సమాచారం అందించాడు. వెంటనే అప్రమత్తమైన బస్సు డ్రైవర్ అందులో ఉన్న పిల్లలందరిని కిందకు దింపివేశారు. డ్రైవర్ సహాయకుడి చాకచక్యంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పివేసింది. ఎవరికి ఏలాంటి ప్రమాదం జరగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## జగన్మోహన్‌రావుకు రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ మోసంలో జగన్మోహన్‌రావుకు హెచ్‌సిఎ కోశాధికారి శ్రీనివాసరావు, సిఇఒ సునీల్ సహకరించినట్లు దర్యాప్తులో తేలిందని సిఐడి పేర్కొంది. దీంతో జగన్మోహన్‌రావు, శ్రీనివాసరావు, సునీల్, రాజేందర్ యాదవ్‌తో పాటు ఫోర్జరీకి పాల్పడిన కవితను కూడా అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు.

## వాటాల విక్రయం

(మొదటి పేజీ తరువాయి)

దశల్లో వేలకోట్ల రూపాయల ఆర్థిక వనరులు సమకూరుతాయి. ఆర్థిక వనరుల సేకరణ మాత్రమే కాకుండా, సెబీ (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) నిబంధనల లక్ష్యాన్ని పూర్తిచేయడం కూడా దీని వెనుక ఉద్దేశ్యమని కేంద్రం చెబుతున్నది. సెబీ ప్రకారం 75 శాతం వాటాకు మాత్రమే కేంద్రం పరిమితం కావాల్సి ఉంటుంది. దాన్ని తీసేస్తే రూ.1.28 లక్షలకోట్ల వాటా ఉంటుంది. వీటిని స్వేచ్ఛగా పెట్టుబడుల్లో సమకూరుస్తారు. వీటిల్లో 1.13 శాతం మ్యూచ్యువల్ ఫండ్స్‌లో ఉంటే, 1.67 శాతం వాటాతో 23 లక్షలమంది పైగా రిటైల్ షేర్ హోల్డర్లు ఉంటారు. ప్రస్తుతం ప్రభుత్వానికి జీవిత బీమా సంస్థలో 96.5 శాతం వాటా ఉంది. ప్రజలవాటా 3.5 శాతం ఉండగా 2027 నాటికి ప్రజల వాటాను కనీసం 10 శాతానికి పెంచాలని సెబీ ఇప్పటకే తన నిబంధనల నివేదికలో తెలియజేసింది. సెబీ నిబంధనల ప్రకారం ప్రజల వాటాను పదీ శాతానికి పెంచేందుకు వీలుగా పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తారు. ఇంతకుముందు మొదటిసారి ప్రభుత్వం 2022లో 3.5 శాతం వాటాను (ఎల్ ఐ సి–ఐపిఓ) విక్రయించి రూ.21,000 కోట్లు సేకరించింది. 2024–25 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో జీవిత బీమా సంస్థ అత్యంతబలమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. మొత్తం ఆదాయం రూ.2.50 లక్షల కోట్ల నుండి రూ. 2.41లక్షల కోట్లకు తగ్గినప్పటికీ, నికర లాభాల్లో ఏడాదికి 38 శాతం మేరకు అంటే రూ.19,013 కోట్లు వృద్ధి సాధించింది. ఇన్వెస్టర్లకు ఎల్ ఐ సి బోర్డు రూ.12 లు షేరు ఫైనల్ డివిడెండ్‌ను ఇవ్వాలని ప్రతిపాదించింది. కేంద్ర ప్రభుత్వం జీవిత బీమా సంస్థలో భారీ వాటాను విక్రయించాలనుకోవడం భారత పెట్టుబడి ఉపసంహరణల ప్రయాణంలో ఒక కీలకమైన మైలురాయి. రిటైల్ భాగస్వామ్యాన్ని భారీ ఎత్తున పెంచాలని ప్రభుత్వం ఆశించిందని ప్రభుత్వ సానుకూల వర్గాలు విశ్లేషించాయి. మార్కెట్ నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వరంగం పనిచేయాలనే ఉద్దేశంతో కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం దలాల్ స్ట్రీట్‌లో ఉద్ధృత కార్యకలాపాలకు దారి తీస్తుందన్నది ప్రభుత్వ విశ్లేషకుల వాదన.

## గుర్తింపు కార్డులే

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని బెంచ్ సూచించింది. ఎన్నికల సంఘం అర్హతలను, ఈ కసరత్తును చేయడంలో ఎన్నికల సంఘం అధికారాలను అనుమానించడంలేదని ధర్మాసనం ఈ సందర్భంగా స్పష్టం చేసింది.ఇది రాజ్యాంగం ఆదేశం కానీ ప్రక్రియ సమయం సందేహాలను లేవనెత్తుతోందని బెంచ్ పేర్కొంది. 'మీ నిజాయితీని మేం అనుమానించడం లేదు కానీ కారణాలున్నాయి. ఇది రాజ్యాంగ బద్ధమైన విషయ కాబట్టి మిమ్మల్ని నిలువరించాలని మేం ఆలోచించడం లేదు' అని ఎన్నికల సంఘం తరుపున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేదీకి బెంచ్ తెలియజేసింది. ద్వివేదీ మాట్లాడుతూ 60శాతం మంది ఓటర్లు తమ అర్హతలను ధృవీకరించుకున్నారని చెప్పారు. విచారణకు హాజరు కాకుండా ఓటర్ల జాబితా నుంచి ఎవరి పేర్లను తొలగించబోమని న్యాయస్థానానికి హామీ ఇచ్చారని చెప్పారు. 'రాజ్యాంగం చేయాల్సిన పని చేయకుండా మేం ఆపలేం. అదే సమయంలో, వారు చేయకూడనిది ఏదైనా వారిని మేం చేయనివ్వం' అని ధర్మాసనం స్పష్టం చేసింది. పిటిషనర్ల వాదనను ప్రస్తావిస్తూ బిహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ కసరత్తు ప్రజాస్వామ్యానికి, ఓటు హక్కుకు మూలం కాబట్టి భారత ఎన్నికల సంఘం మూడు ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉన్నదని బెంచ్ పేర్కొంది. కాలక్రమేణా ఓటర్ల పేర్లను చేర్చడం లేదా తొలగించడం వంటి అంశాలను పరిశీలించడానికి ఓటర్ల జాబితాలను సవరించాల్సిన అవసరం ఉందని, దీన్ని చేయడానికి ప్రత్యేక సమగ్ర సవరణ మాత్రమే ఏకైక కసరత్తు' అని ఎన్నికల సంఘం తరుపు న్యాయవాది రాకేష్ ద్వివేదీ అన్నారు. ఎన్నికల జాబితాను సవరించడానికి భారత ఎన్నికల సంఘానికి లేకపోతే మరి ఎవరికి ఉందని ఆయన ప్రశ్నించారు. అయితే వాదనలు వినిపించే అవకాశం లేకుండా ఓటర్ల జాబితా నుంచి ఎవరినీ తొలగించబోమని ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. దీనికి ముందు, అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ అనే స్వచ్ఛంద సంస్థ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణన్ తన వాదన వినిపిస్తూ ఓటర్ల జాబితాలను ప్రజా ప్రాతినిధ్యం కింద అనుమతించవచ్చని బెంచ్‌కు వివరించారు.



# జనరల్
STATE & REGIONAL NEWS



మఖ్దూంభవన్ ను ప్రారంభిస్తున్న సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి



మఖ్దూం భవన్‌ను పరిశీలిస్తున్న సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



రీడింగ్ రూమ్‌లో సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శుల చిత్రాలను చూస్తున్న డి.రాజా



ఆధునీకరించిన సి. రాఘవాచారి గ్రంథాలయాన్ని పరిశీలన



ఆఫీస్ రూమ్‌లో రాష్ట్ర కార్యదర్శుల చిత్రాల వీక్షణ



సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరంకు స్వాగతం పలుకుతున్న డి.రాజా, కూనంనేని

# సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ పునర్ నిర్మిత భవనం ఘనంగా ప్రారంభం

## ప్రారంభించిన సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర రెడ్డి

**ప్రజాపక్షం/స్టేట్ బ్యూరో :** సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ పునర్ నిర్మిత భవనం ప్రారంభోత్సవం కనుల పండువగా జరిగింది. సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి పునర్ నిర్మిత భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా 4వ అంతస్తులోని తమ్మారెడ్డి సత్యనారాయణ సమావేశం హాల్‌ను ప్రారంభించారు. రాఘవాచారి పేరుతో ఏర్పాటు చేసిన లైబ్రరీ హాల్‌ను సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, మొదటి అంతస్తు ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాల్‌ను సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా ప్రారంభించగా, డి.ఎస్.రామచంద్రరావు పేరుతో ఏర్పాటు చేసిన క్యాంటిన్ హాల్‌ను సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిపిఐ అగ్రనేతలతోపాటు కాంగ్రెస్, వామపక్షాల నాయకులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గం, రాష్ట్ర కార్యవర్గం, కౌన్సిల్ సభ్యులతో పాటు పలువురు కమ్యూనిస్టు నాయకుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, సిపిఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా, బాలచందర్ కాంగొ, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ, అక్కినేని వనజ, జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్, సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ నాయకులు వెంకటరామయ్య, సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హన్మేష్, ఆర్ఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి ఎ.జానకిరాములు తదితరులు ప్రసంగించారు. సభలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రముఖ సినీ నటులు ఆర్.నారాయణమూర్తి, మాదాల రవి, ప్రముఖ సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, ప్రముఖ రచయిత సుద్దాల అశోక్ తేజ, కమ్యూనిస్టు సీనియర్ నాయకులు కందిమళ్ల ప్రతాపరెడ్డి, నవచేతన పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు ఏటూకూరి ప్రసాద్, సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు కళవేణ శంకర్, వి.ఎస్. బోస్, ఇ.టి.నరసింహ, ఎం.బాలనరసింహా, బాగం హేమంతరావు, కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్సలర్ ఆచార్య ఎస్.వి.సత్యనారాయణ, చంద్ర పూర్ణచందర్ రావు, మఖ్దూం మొహియుద్దీన్ తనయుడు జాఫర్ మొయినుద్దీన్ తదితరులు వేదికపై ఆశీనులయ్యారు.



**ఉత్సవ భరిత వాతావరణంలో..**

సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ పునర్ నిర్మిత భవన ప్రారంభోత్సవం ఉత్సవ భరిత వాతావరణంలో జరిగింది. ప్రజలకోసం ప్రాణాలను అర్పించిన కమ్యూనిస్టు పార్టీ నాయకుల వారసులు, పార్టీ నేతల కుటుంబ సభ్యులు, గతంలో పార్టీలో ప్రజా సంఘాల్లో పనిచేసి వివిధ రంగాల్లో స్థిరపడిన పలువురు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. చాల కాలం తర్వాత కలుసుకోవడంతో ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలికరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మఖ్దూంభవన్‌తో ఉన్న గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. పార్టీ కోసం ప్రాణత్యాగం చేసిన పలువురి కమ్యూనిస్టు దిగ్గజాల ఫోటోలను ఏర్పాటు చేయడంతో వాటిని చూసిన వారి వారసులు వారిని గుర్తు చేసుకుని తీవ్రభావోద్వేగానికి గురయ్యారు.

### పలువురికి సన్మానం

మఖ్దూంభవన్ పునర్ నిర్మిత భవనం ప్రారంభోత్సవం అనంతరం పలువురిని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పునర్ నిర్మిత భవనాన్ని ప్రారంభించిన సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డిని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఇటీవల నూతనంగా తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, ఎంఎల్‌సిగా ఎన్నికైన నెల్లికంటి సత్యం, కార్మికుల వేజ్ బోర్డు సభ్యులుగా ఎన్నికైన ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్, తెలంగాణ సాంస్కృతిక, సామాజిక, అభివృద్ధి పథకాల సలహామండలి సభ్యులుగా నియమితులైన పల్లె నరసింహలను సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మఖ్దూం భవన్ పునర్ నిర్మితంలో భాగస్వామ్యమైన పలువురిని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ ఘనంగా సన్మానించింది. భవన నిర్మాణానికి సమయం, సహకారాన్ని అందించిన చంద్ర పూర్ణచందర్ రావును సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావులు ఘనంగా సన్మానించారు. అదే విధంగా సురవరం కపిల్, ప్రజాపక్షం ఫోటో జర్నలిస్టు కర్నకోటి అనిల్ కుమార్, మఖ్దూంభవన్ కార్యాలయం స్టాఫ్ గోవింద్, శ్రీరాములు, దశరథ్, అంజయ్యలను సన్మానించారు. అదేవిధంగా భవనం పునర్ నిర్మితంలో సేవలందించిన ఆంజనేయులు, నారా శ్రీనివాస్, సురేష్, బాలకృష్ణ, సంజయ్‌లను శాలువతో సత్కరించారు.

### వెలుగు జిమ్ముతున్న మఖ్దూం భవన్

సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ పునర్ నిర్మితంతో వెలుగులు జిమ్ముతోంది. కార్యాలయానికిఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రవేశ మార్గంలో ఇరువైపులా ఏర్పాటు చేసిన పార్టీ గుర్తు సుత్తి కొడవలి ఆకట్టుకుంటున్నాయి. అదే విధంగా కార్యాలయం ముందు భాగంలోని పోర్ట్‌కోపై ఏర్పాటు చేసిన కమ్యూనిస్టు సిద్ధాంతకర్తలు కారల్ మార్క్స్, ఎంగిల్స్, లెనిన్‌ల ఛాయా చిత్రాలు లైటింగ్‌లో జిగేలుమంటున్నాయి. అదేవిధంగా ప్రవేశ ద్వారం వద్ద ఇరువైపుల ఎరుపురంగులో ఏర్పాటుచేసిన డిజైన్ వాల్ ధగధగ మెరిసిపోతుండడంతో మఖ్దూంభవన్ సరికొత్త రూపు సంతరించుకుంది.

**ఆకట్టుకుంటున్న కమ్యూనిస్టు యోధుల చిత్ర పటాలు :**

మఖ్దూంభవన్ పునర్ నిర్మితంలో భాగంగా ఏర్పాటు చేసిన కమ్యూనిస్టు యోధుల చిత్రపటాలు ఆకట్టుకుంటున్నాయి. మఖ్దూంభవన్ ప్రవేశ ద్వారం బయట ఉన్న పోర్ట్‌కోకు మూడు వైపులా ఏర్పాటు చేసిన కమ్యూనిస్టు దిగ్గజాల ఫోటోలు స్ఫూర్తి రగిలిస్తున్నాయి. పోర్ట్‌కో పడమర దిశగా కె.ఎల్ మహేంద్ర, రాజ్ బహదూర్ గౌర్, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూం మొయినుద్దీన్‌ల చిత్ర పటాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ముందు భాగంలో ఏర్పాటు చేసిన కమ్యూనిస్టు దిగ్గజాలు చండ్ర రాజేశ్వరరావు, బొమ్మగాని ధర్మబిక్షం, నల్లమల్ల గిరి ప్రసాద్, గురువారెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి, కోరుట్ల రామచంద్రారెడ్డి దంపతులు, గుజ్జుల ఎల్లామందారెడ్డి దంపతులు, తమ్మారెడ్డి సత్యనారాయణ, కంభంపాటి సీనియర్‌ల చిత్రపటాలు ఆకట్టుకుంటున్నాయి. పోర్ట్‌కో దక్షిణ దిశగా చే గువురా, సర్దార్ భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలు స్ఫూర్తిని రగిలిస్తున్నాయి. మఖ్దూంభవన్‌లో రీడింగ్ రూంలో సిపిఐ జాతీయ ప్రధానకార్యదర్శులు సింగారు వేలు మొదలుకొని ఎ.బి.బర్దన్ చిత్రపటాలను ఏర్పాటు చేశారు. ప్రముఖ సంపాదకులు సి.రాఘవాచారి లైబ్రరీ హాల్‌లో అభ్యుదయ కవులు శ్రీశ్రీ, డాక్టర్ సి.నారాయణరెడ్డి, ఆరుద్ర లాంటి పలువురు మహాకవుల చిత్రపటాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా మెట్లమార్గంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమురయ్య, చిట్యాల ఐలమ్మ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మహనీయుల చిత్రపటాలు ఆకట్టుకుంటున్నాయి. మొదటి అంతస్తులోని కార్యాలయం లో 1936 మొదల్కొని సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు బాధ్యతలను నిర్వహించి అమరులైన వారి చిత్రపటాలను ఏర్పా టు చేశారు. 4వ అంతస్తులోని తమ్మారెడ్డి సత్యనారాయణ సమావేశం హాల్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకుల చిత్రపటాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా భవనాన్ని పూర్తిగా ఆధునీకరించడంతోపాటు వివిధ జిల్లాల నుంచి వచ్చే పార్టీనేతలు ఉండేందుకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు.

## భారతదేశాన్ని కాపాడుకునేందుకు

# కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు కలిసి నడవాలి

### మహేష్‌కుమార్ గౌడ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** లౌకిక, ప్రజాస్వామిక భారతదేశాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు కలిసి ముందుకు సాగాలని టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కమ్యూనిస్టు, కాంగ్రెస్ అనుబంధం విడదీయరానిదని, ఇది ఇలాగే కొనసాగిస్తూ ముందుకు సాగాలని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని కోరారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లో పునర్ నిర్మితమైన సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్ ప్రారంభోత్సవ సభ గురువారం జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో మహేష్‌కుమార్‌గౌడ్ సందేశమిస్తూ కాంగ్రెస్‌తో పాటు కమ్యూనిస్టులు కూడా బలపడాలని నేను కోరుకునే వ్యక్తిని అని అన్నారు. కమ్యూనిస్టు భావజాలానికి మరణం లేదని, సిద్ధాంతాలకు కొదవలేదని, నాయకత్వం వహిస్తూనే ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో కమ్యూనిస్టులు, కాంగ్రెస్‌ల కలయికను ప్రజలు కూడా విశ్వసించారని చెప్పారు.



1976లో జరిగిన మఖ్దూంభవన్ ప్రారంభోత్సవ సమయంలో నాడు కాంగ్రెస్ మంత్రులు పాల్గొన్నారని, ప్రస్తుతం పునర్ నిర్మిత మఖ్దూం భవన్ ప్రారంభోత్సవంలో తాను పాల్గొన్నానని మహేష్ కుమార్‌గౌడ్ గుర్తు చేసుకున్నారు. మఖ్దూం మొహియుద్దీన్ తన జీవితాంతం ప్రజల కోసమే పనిచేశారని కొనియాడారు. ప్రజా భవనాలు, కమ్యూనిస్టు ఆస్తులు ప్రజలకు ఉపయోగపడేవన్నారు.

**లౌకికవాదమంటే అర్బన్ నక్సలైట్‌గా ముద్ర వేస్తున్నారు**

దేశం బలపడి, మరింత ముందుకు సాగాలంటే లౌకికవాద శక్తులు బలపడాలని మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. దేశాన్ని పాలిస్తున్న ఫాసిస్టు ప్రభుత్వం లౌకికవాదం అంటే అర్బన్ నక్సలైట్లుగా, ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడితే దేశ ద్రోహులుగా ముద్ర వేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మావోయిస్టులు లొంగిపోయేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాల్పులు జరుపుతోందని విమర్శించారు. దీనికి సంబంధించిన చర్చలలో తాను పాల్గొంటే, తనను కూడా అర్బన్ నక్సలైట్‌గా చిత్రీకరిస్తున్నారన్నారు. అడవుల్లో ఉన్న విలువైన ఖనిజ సంపదను ప్రైవేటు వ్యక్తుల చేతిలో పెట్టేందుకు నరమేధానికి పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. తాను కూడా హిందూవునేనని, కానీ హిందూ కార్డును ఉపయోగించుకోబోనని, కానీ కొందరు మేధావులు కూడా హిందువు కార్డులను వాడుకోవడం దురదృష్టకరమన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినప్పటికీ కష్టనష్టాలను అధిగమిస్తూ తాము ముందుకు సాగుతున్నామన్నారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తూ ముందుకు వెళుతున్నామని, మరింత చేయాల్సి ఉందని, ఇందుకు కమ్యూనిస్టుల సహకారం కావాలని కోరారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు కాంగ్రెస్, సిఎం రేవంత్‌రెడ్డి సహకరిస్తారన్నారు. డి.రాజా, సురవరం సుధాకర్ రెడ్డి జీవితాలు తమకు స్ఫూర్తి దాయకమని, వారు తమ జీవితం మొత్తం ప్రజలకు త్యాగం చేశారని మహేష్ కుమార్‌గౌడ్ కొనియాడారు. కేరళ రాష్ట్రంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్ వేర్వేరుగా ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ, జాతీయ, లౌకికవాదం, ప్రజాస్వామ్యవాదం విషయంలో జాతీయ స్థాయిలో అందరూ కలిసి ముందుకు సాగుతామని అన్నారు. బిజెపి ప్రభుత్వం తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకు రాజ్యాంగబద్ధ సంస్థలను ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేస్తోందన్న ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశాన్ని న్యాయవ్యవస్థను కాపాడాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.



**ప్రభుత్వ వ్యతిరేక నిరసనలకు వేదికగా 'మఖ్దూంభవన్'**

సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో ధర్నాలు నిషేధించారని, ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌ను ఎత్తివేసి, అనేక నిర్బంధాలు విధిస్తే, అన్ని రాజకీయ పార్టీలకు 'మఖ్దూంభవన్' నిరసనలకు వేదికగా మారిందని గుర్తు చేశారు. లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్షవాదులు ఒక వేదిక మీదకు వచ్చారన్నారు. మావోయిస్టులు కాల్పులను విరమించిన తర్వాత కూడా 'ఆపరేషన్ కగార్'లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా యుద్ధం ప్రకటించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ఏకపక్ష యుద్ధం ప్రకటించడాన్ని నారాయణ ఖండించారు. మనుషులను,నక్సలైట్లను కేంద్ర ప్రభుత్వం చంపవచ్చుని, కానీ నక్సలిజాన్ని మాత్రం చంపలేరని స్పష్టం చేశా రు.

సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ పేద, ధనిక, కుల, మత, స్త్రీ, పురుష అసమానతలు లేని, సమాజ నిర్మాణానికి, సోషలిస్టు భావాలను ముందుకు తీసుకెళ్లే విషయంలో దోపిడీ వర్గాలకు కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు భావాలు కలిగిన వారే ప్రత్యామ్నాయం అవుతారని, ఆ దిశగా ప్రత్యామ్నాయ ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కృషి చేయాలని కోరారు.



మతోన్మాద, హిందూత్వ ఎజెండా పేరుతో కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బిజెపి దోపిడీ వ్యవస్థకు, భావజాలానికి వ్యతిరేకంగా లౌకిక శక్తులతో కలిసి పోరాటం చేయాలని, బిజెపిని గద్దె దించేందుకు అందరూ కలిసి ముందుకు సాగాలన్నారు. సిపిఐ (న్యూడెమోక్రసీ) రాష్ట్ర నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ హిందూత్వం, మదోన్మాదం, ఫాసిస్టు శక్తుల ప్రమాదాన్ని తక్కువ అంచనా వేయవద్దని, అది అందరినీ మింగేస్తుందన్నారు. వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ రెండు కలిసి విద్యుత్ ఉద్యమం చేసి చరిత్ర సృష్టించామన్నారు.



ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో ఒక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజా చొరవ తీసుకోవాలని కోరారు. తద్వారా పార్లమెంట్ సమావేశంలో ప్రతిపక్ష ఎంపిలు ఆపరేషన్ కగార్ అంశాన్ని లేవనెత్తాలని విజ్ఞప్తి చేశారు. కమ్యూనిస్టు వాసనే ఉండకూడదనే పరిస్థితుల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముస్లిం, క్రైస్తవులు ఆ తర్వాత కమ్యూనిస్టులే లక్ష్యం చేసుకున్న నేపథ్యంలో ఒక విప్లవ కేంద్రంగా మఖ్దూంభవన్ పునర్ నిర్మాణం ఎంతో దోహదపడుతుందని సిపిఐ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు హన్మేష్ చెప్పారు. ఆర్ఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఎ.జానకిరాములు మాట్లాడుతూ వామపక్ష ఉద్యమానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమ కేంద్రంగా మఖ్దూంభవన్ అనేక సేవలను అందిస్తుందన్నారు.



తమ్మారెడ్డి సత్యనారాయణ హాల్ ప్రారంభం



కాన్ఫరెన్స్ హాల్‌ను ప్రారంభించిన అజీజ్ పాషా



సి.రాఘవాచారి గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న నారాయణ



డి.ఎస్. రాంచందర్ రావు క్యాంటిన్‌ను ప్రారంభిస్తున్న చాడ



సురవరం సుధాకర రెడ్డితో నల్గొండజిల్లా సిపిఐ నేతలు



డి. రాజాను సన్మానిస్తున్న నారాయణ



తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌కు సన్మానం



సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంకు సన్మానం



చంద్ర పూర్ణచంద్రరావుకు సన్మానం



ఈస్ట్ ఎఫెక్ట్స్ అధినేత కపిల్‌కు సన్మానం



తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారుల ఆట పాట



ప్రజాపక్షం ఫోటోగ్రాఫర్‌కు అనిల్ కుమార్‌కు



పల్లె నర్సింహ్మకు









మఖ్దుంభవన్ సిబ్బంది గోవింద్, శ్రీరాములు, దశరథ్, నర్సింహ్మంకు సన్మానం



సిపిఐ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ శ్రీమాన్‌కు

**నాగారం మున్సిపాలిటీ కార్యాలయం**
మేడ్చల్ - మల్కాజిగిరి

No. E1/05/2025-26, ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు తేది: 11.07.2025

పనుల సంఖ్య: 4.00 (ఎలక్ట్రికల్ పనులు), అంచనా విలువ: రూ. 17.40 లక్షలు, బిడ్ దాఖలుకు ప్రారంభ తేది: 11.07.2025న ఉ.11.00గం.లకు, బిడ్స్ దాఖలుకు ఆఖరి తేది: 15.07.2025న సా.4.00గం.ల వరకు, బిడ్స్ ప్రారంభం: 15.07.2025న సా.4.10గం.లకు, మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన నెం. 7075596119, 8008066188, మరియు http://tender.eprocurement.gov.in లో చూడవచ్చు.

సం/- కమిషనర్,
నాగారం మున్సిపాలిటీ.

DIPR R.O. No. : 4838-PP/CL/ADVT/1/2025-26, Date: 10-07-2025

ప్రజాపక్షం
శుక్రవారం, 11 జులై

## బిహార్‌లో ఇసికి సుప్రీం బంధనాలు

న్యాయస్థానాలు ఎన్ని పర్యాయాలు ఆక్షేపించినా... ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి వెన్నుపోటుపొడిచే కుట్రలు ఆగడం లేదు. నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లో 'స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్' పేరుతో ఓటర్ల జాబితాను సమూలంగా సవరించాలన్న ఎన్నికల కమిషన్ నిర్ణయం వెనుక మోదీ సర్కారు హస్తం ఉందనేది బహిరంగ రహస్యం. రాజ్యాంగం ద్వారా ఏర్పడిన యంత్రాంగాలను కేంద్రం తన చెప్పుచేతల్లో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నదనడానికి ఇది తాజా నిదర్శనం. ప్రతిపక్ష 'ఇండియా' కూటమి నేతృత్వంలో 'మహాఘట్‌బంధన్' బుధవారం బీహార్ బంద్‌కు పిలుపు స్పందన రావడం ఎన్నికల కమిషన్ నిర్ణయంపై హెచ్చరిక. ఓటర్ల జాబితా సవరణ ప్యానెల్ ఏర్పాటుకు 'ప్రజాప్రతినిధుల చట్టం'లో అవకాశం ఎక్కడ ఉంది?', 'ఈ ప్యానెల్ చేసే సమీక్షకు చట్టబద్ధత ఎలా లభిస్తుంది?', 'అకస్మిక నిర్ణయానికి కారణం ఏమిటి?' అంటూ సుప్రీం కోర్టు గురువారం నిలదీయాల్సిన పరిస్థితి రావడం అటు ఎన్నికల కమిషన్‌కు, ఇటు మోదీ సర్కారుకు చెంపపెట్టు. బిహార్ అసెంబ్లీ గత ఎన్నికల ఫలితాల అనంతరం నితీష్ కుమార్‌ను అడ్డుపెట్టుకొని బిజెపి ఆడిన 'సైంధవ నాటకం' దాని పైశాచికత్వానికి పరాకాష్ఠ. కొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలుండగా ఓటర్ల జాబితాల సమగ్ర రివిజన్‌కు ఎన్నికల సంఘం ఉత్తర్వులు చేయటం అధికార కాంక్షతో, మరోసారి ప్రజల ప్రజాస్వామిక హక్కులను అణచివేసే కుట్రకు తెరతీసింది. దళితులు, మైనారిటీలు, ఇతర పేదలకు ఓటు హక్కును సాధ్యమైనంతవరకు రద్దు చేయడం లక్ష్యంగా చేసుకొని సాగుతున్న దాడుల నేపథ్యంలో, సుప్రీం కోర్టు స్పందించిన తీరు ప్రశంసనీయం. ఓటర్ల జాబితా సమగ్ర రివిజన్‌కు ఎన్నికల సంఘం ప్రతి ఓటరుకు ఒక ఫారం ఇచ్చింది. పుట్టినతేదీ, నివాస ధ్రువీకరణకు 11 ఆధార పత్రాల్లో ఏదో ఒకటి జత చేయాలంది. కానీ, వాటిలో సర్వవ్యాప్త గుర్తింపుగా ఉన్న ఆధార్ లేదు. కాగా, ఓటర్లు అధికారులకు ధ్రువీకరణ పత్రాల కోసం పెట్టుకుంటున్న దరఖాస్తులకు ఆధారాలు రుజువులు సమర్పిస్తున్నారు. అధికారులు అంగీకరిస్తున్నారు. కానీ, ఎన్నికల సంఘం ఆధార్‌ను అంగీకరించకపోవడమే పెద్ద కుట్ర. పేదరికం తాండవించే బీహార్‌లో కోట్లాది మందికి ఎన్నికల సంఘం పేర్కొన్న డాక్యుమెంట్లు లేవు. ఆధార్ ఉంది. రేషన్ కార్డు ఉంది. గ్రామీణ ఉపాధి కార్డులున్నాయి. వాటిని ఎన్నికల సంఘం గుర్తించకపోవడంతో, పెద్ద సంఖ్యలో ఓటర్లను తొలగించి పాలక పార్టీకి సహాయం చేయటమే. రెండోప్యాకేజి, ప్రజల పౌరసత్వాన్ని నిర్ధారించే బాధ్యతను నెత్తికెత్తుకోవటంగా ఆరోపణలు గురైంది. ఓట్ల రివిజన్‌ స్టే చేయాలన్న పిటిషనర్ల అభ్యర్థనను సుప్రీం కోర్టు నిరాకరించినప్పటికీ, పౌరసత్వ నిర్ణయ బాధ్యత ఎన్నికల సంఘానికి కాదని, ఆధార్‌ను ధ్రువీకరణ పత్రంగా ఆమోదించాలని సూచించింది. ఓటర్ల జాబితాలో దాదాపు కోటి మంది కొత్త ఓటర్లను చేర్చడం ద్వారా బిజెపి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల తీర్పును దొంగిలించిన పద్ధతిలోనే, పేదలు, మైనారిటీలు, వలసలకు వలసపోయిన ప్రజల ఓట్లు తొలగించడం ద్వారా బిహార్ అసెంబ్లీ ఎన్నికలను సానుకూలం చేసుకోవాలన్న ఆ పార్టీ నీచమైన రాజకీయ కుట్రకు ఎన్నికల సంఘం సాధనంగా ఉపయోగపడడం రాజ్యాంగానికి వెన్నుపోటు పొడవటమే. ఆ కుట్రకు సుప్రీం కోర్టు చాలా వరకు అడ్డుకట్ట వేసిందనే భావించాలి. అయితే, ఓటర్ల నమోదుకు వ్యవధి ఈ నెలాఖరు వరకే ఉన్నందున, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు అర్హులైన వారందరినీ ఓటర్లుగా చేర్చేందుకు ఉద్యమించాలి. మతపరమైన విభజనతో రాజకీయ సమీకరణలు చేయడం, మైనారిటీలకు ఓటు హక్కు హరించడానికి ప్రయత్నించడం బిజెపి విధానాలన్న విమర్శలు కొత్తవేమీ కావు. బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రయత్నాలు మైనారిటీ ఓటర్లపై స్పష్టమైన దాడి, జాతీయ పౌర పట్టిక (ఎన్‌ఆర్‌సి)ని దొడ్డి దారిన అమలు చేసే దుష్ట ప్రయత్నం. 2003 ఓటర్ల జాబితాను సమీక్షించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించడం విడ్డూరం. రెండు దశాబ్దాలకుపైగా కొత్తగా జాబితాలో చేరిన ఓటర్లపై అనుమానాలు ఉంటే, ఇప్పటి వరకూ జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ఫలితాలను అర్థం ఏమిటో ఎన్నికల కమిషన్ చెప్పాలి. ఈ జాబితాను అనుమానాస్పదంగా ముద్ర వేయడం, ఎన్నికల కమిషన్ ఆగమేఘాలపై చేసే పరిశీలనకు విలువెక్కడ? ఎన్నికల కమిషన్‌ను కీలుబొమ్మను చేసి, ప్రభుత్వమే ఈ తతంగం నడిపిస్తున్నదన్న ఆరోపణలు తప్పుపట్టగలమా? ఈ పరిస్థితుల్లో, రాజ్యాంగ వ్యవస్థలపై మోదీ ప్రభుత్వ నిరంకుశ దాడులపై ప్రతిఘటన వేదికలు రూపొందించడం అత్యవసరం. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్యం, సమాఖ్యతత్వం కాపాడుకోవడం వంటి విషయాల్లో 'ఇండియా' కూటమి విధాయక నిర్ణయాలు తీసుకోవాలి. కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. సుప్రీం కోర్టు జోక్యం చేసుకోకపోతే, బిజెపి ఎంతటికైనా తెగిస్తుందని, బిహార్‌లో మళ్లీ పాగా వేయడానికి రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తుందని మరోసారి రుజువైంది. ఈ ధోరణికి తెరదించకపోతే, దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ కష్టం.

## జులై 31న 'స్వదేశీ' ఉగ్రవాదం గుట్టు రట్టు?



ఎస్‌కె. జకీర్
సీనియర్ జర్నలిస్ట్

మరో 20 రోజుల్లో కాషాయ సన్యాసిని తదితరుల ఉగ్రవాదం గుట్టు రట్టు కానుందా? అనే అంశం ఆసక్తికరంగా మారింది. మాలెగావ్ తదితర పేలుళ్లతో సంబంధం ఉన్నట్టు ఆరోపణలున్న మాజీ ఎంపి ప్రజ్ఞా ఠాకూర్, మరో ఆరుగురిపై కేసును జులై 31న తుది తీర్పు వెల్లడించనున్నట్టు మే 8న ఎన్‌ఐఎ ప్రత్యేక కోర్టు తెలిపింది. మే 8న తీర్పు వెలువరించవల్సి ఉన్నప్పటికీ 'మాలేగావ్ పేలుళ్ల కేసులో రికార్డులు, ఆధారాలు భారీగా ఉన్నా యి. నాకు మరింత సమయం అవసరం' అని ప్ర త్యేక న్యాయమూర్తి ఎకె లాహోటి అన్నారు. 2008 మాలేగావ్ పేలుళ్ల కేసులో ముంబైలోని ప్రత్యేక జాతీయ దర్యాప్తు సంస్థ కోర్టు తన తీర్పును వాయి దా వేసింది. ఈ కేసులో వాదనలు గత ఏప్రిల్‌లోనే ముగిశాయి. డాక్యుమెంటేషన్ దాదాపు లక్ష పేజీలు ఉన్నాయి. 'జూలై 31, నిందితులందరూ హాజరు కావాలని నేను కోరుకుంటున్నాను. ఎవరైనా నిందితులు గైర్హాజరైతే, వారిపై చట్టపరమైన చర్య లు తీసుకుంటాము' అని న్యాయమూర్తి లాహోటి అన్నారు. ఈ కేసుకు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా ప్ర త్యేక న్యాయమూర్తి ఎకె లాహోటి పదవీకాలాన్ని ఈ ఏడాది ఆగస్టు 31 వరకు పొడిగించారు. న్యా యమూర్తుల సాధారణ బదిలీలలో భాగంగా వచ్చే జూన్‌లో బదిలీ చేయాలని నిర్ణయించారు. కానీ మాలేగావ్ పేలుడు తీర్పుకు మరింత సమయం కోరుతూ ఆయన బాంబే హైకోర్టును ఆశ్రయించా రు.హైకోర్టు ఆయనకు పొడిగింపు ఇచ్చింది.

పదిహేడు సంవత్సరాల కిందట 2008 సెప్టెంబర్ 29న, నాసిక్ సమీపంలోని మాలేగావ్‌లోని ఒక మసీదు సమీపంలో మోటార్ సైకిల్‌కు కట్టిన పేలుడు పదార్థాలు పేలి ఆరుగురు మృతి చెందగా, 100 మందికి పైగా గాయపడ్డారు.మాలేగావ్ పేలుళ్ల కేసును మొదట మహారాష్ట్ర ఉగ్రవాద నిరోధక దళం దర్యాప్తు చేసింది, తరువాత ఎన్‌ఐఎ దర్యాప్తు కొనసాగించింది.ఈ కేసులో మొదట 14 మందిపై అభియోగాలు మోపినప్పటికీ,వాదనలు ముగిసే సమయానికి ఏడుగురు నిందితులుగా మిగిలారు. బిజెపి మాజీ ఎంపి ప్రజ్ఞాసింగ్ ఠాకూర్, లెఫ్టినెంట్ కల్నల్ ప్రసాద్ పురోహిత్, మేజర్ (రిటైర్డ్) రమేష్ ఉపాధ్యాయ్,అజయ్ రాహిర్‌కర్,సమీర్ కులకర్ణి, సుధాకర్ చతుర్వేది, సుధాకర్ ధర్ ద్వివేది అనే ఏడుగురు నిందితులు ఉన్నారు. వారు నేరపూరిత కుట్ర,హత్య,ఇతర అభియోగాలు, ఐపిసి చట్టాలతో పాటు, చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం 'ఉపా' కింద ఉగ్రవాద చర్యకు కుట్ర పన్నడం, పాల్పడటం లేదా నిర్వహించడం వంటి అభియోగాలు,పేలుడు పదార్థాల చట్టం 1908 కింద అభియోగాలు ఎదుర్కుంటున్నారు.మాలేగావ్ పేలుళ్ల కేసులో మహారాష్ట్ర యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్ 2010 నాటికి రెండు చార్జిషీట్లు దాఖలు చేసింది. కానీ కొత్తగా ఏర్పడిన ఎన్‌ఐఎ 2011లో దర్యాప్తు చేపట్టింది. 2016లో ఎన్‌ఐఎ అనుబంధ చార్జిషీట్ దాఖలు చేసింది. కాగా మాలేగావ్ పేలుళ్ల కేసులో ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ సహా ఏడుగురు నిందితులకు ఉరి శిక్ష విధించాలని కోర్టును ఎన్‌ఐఎ కోరింది. గతంలో ఇదే ఎన్‌ఐఎ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్‌కు క్లీన్ చిట్ ఇచ్చింది. అందుకు విరుద్ధంగా పూర్తిగా యూటర్న్ తీసుకుంది. 'ఉపా' సెక్షన్ 16 కింద మరణ శిక్ష విధించాలని కోర్టుకు ఎన్‌ఐఎ విజ్ఞప్తి చేసింది.

1389 పేజీలతో తన తుది వాదనలను సమర్పించిన ప్రాసిక్యూషన్.. నిందితులందరికీ మరణశిక్ష విధించాలని కోరింది. మహారాష్ట్ర యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ప్రజ్ఞా ఠాకూర్, శివనారాయణ్ గోపాల్ సింగ్ కల్సంగ్రా,శ్యామ్ భవర్లాల్ సాహును అరెస్టు చేసింది. ఆ ముగ్గురితో సహా మొత్తం 16 మందిని నిందితులుగా పేర్కొంటూ మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ 'మోకా' కింద అభియోగాలు నమోదు చేయడంతో వారికి బెయిల్ దొరకలేదు.

2014లో బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక 2015లో ఎన్‌ఐఎ ఈ కేసులో సాక్షులను తిరిగి విచారించి,ప్రజ్ఞా ఠాకూర్ సహా మరికొందరికి క్లీన్‌చిట్ ఇస్తూ 2016లో చార్జిషీట్ దాఖలు చేసింది. ఇదే కేసులో లెఫ్టినెంట్ కర్నల్ పురోహిత్ సహా మరో 10 మందిపై 'మోకా' చట్టం కింద దాఖలు చేసిన అభియోగాలన్నింటినీ తొలగించింది.కానీ ప్రజ్ఞా ఠాకూర్ విచారణను ఎదుర్కోవాల్సిందేనని కోర్టు స్పష్టం చేసి విచారణను కొనసాగిస్తోంది. . దాదాపు 17 సంవత్సరాలపాటు సుదీర్ఘంగా కొనసాగిన ఈ కేసు విచారణ ఎట్టకేలకు 2025 ఏప్రిల్ 19న ముగిసింది. అయితే.. ఈ కేసులో నిందితులకు 2016లో క్లీన్‌చిట్ ఇచ్చిన అదే ఎన్‌ఐఎ ఆ తర్వాత యూటర్న్ తీసుకుని సాక్షులు 2015లో మాట మార్చారని, వారి వాంగ్మూలాలను విశ్వాసంలోకి తీసుకోలేమని ప్రజ్ఞాఠాకూర్, లెఫ్టినెంట్ కర్నల్ ప్రసాద్ పురోహిత్, సుధాకర్ ద్వివేది, రిటైర్డ్ మేజర్ రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్కర్,సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణికి మరణశిక్ష విధించాలని కోరింది. 2016 ఏప్రిల్ లో 'ఔట్ లుక్' వారపత్రిక కథనం ప్రకారం 'దాడులు చేయాల్సిన అవసరం గురించి ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ నాకు చెప్పారు. మక్కా మసీదు పేలుడుకు ప్రణాళిక వేసినట్లు స్వామి అసీమానంద హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలులో ఉన్నప్పుడు షేక్ అబ్దుల్ కలీం అనే వ్యక్తికి చెప్పారు.2013లో ఎల్‌ఎల్‌బి పూర్తి చేసిన కలీంకు న్యాయ సంస్థల్లో ఉద్యోగం నిరాకరించబడింది. అతను మలక్‌పేట ఎంఐఎం ఎమ్మెల్యే అహ్మద్ భలాలా కార్యాలయంలో పనిచేస్తున్నాడు. అజ్మీర్ పేలుళ్ల కేసులో అసీమానంద్ నిర్దోషిగా విడుదలయ్యాడని విన్నప్పుడు కలీం నమ్మలేకపోయాడు. మక్కా మసీదు పేలుళ్ల కేసులో కూడా అతనికి బెయిల్ మంజూరు అయినప్పుడు కలీం నమ్మలేదు. హిందూ దేవాలయాలపై ఇస్లామిక్ ఉగ్రవాద దాడులకు ప్రతీకారం తీర్చుకోవడానికి పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులు జరిపినట్టు అసీమానంద్ చెప్పారని' కలీం అన్నాడు.

ఇస్లామిస్ట్, సిక్కు ఉగ్రవాదంపై మాత్రమే కేంద్రం తరచూ మాట్లాడుతోంది. అయితే ఆర్‌ఎస్‌ఎస్ లేదా,దాని మూలాలతో అనుబంధం ఉన్న వ్యక్తులు, ప్రజ్ఞా ఠాకూర్,అసీమానంద్‌లను వివిధ కేసుల లో అరెస్టు చేసి విచారించిన సందర్భంలో బిజెపిలో కొంత కలకలం రేగింది. ఉగ్రవాద చర్యలకు, హిందూ సంస్థలకు మధ్య ఉన్న సంబంధాలను ఆ పార్టీ తోసిపుచ్చడం గమనిస్తున్నాం. మాలేగావ్ పేలుళ్లలో చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టంలోని సెక్షన్ల కింద విచారణ ఎదుర్కొంటున్న ప్రజ్ఞా ఠాకూర్‌ను భోపాల్ నుంచి లోక్‌సభ అభ్యర్థిగా నిలబెట్టాలనే నిర్ణయంపై పార్టీ విమర్శలకు గురయింది. భోపాల్ నుంచి ఆమె 2019 లో ఎంపి అయ్యారు.2024 లో టికెట్టు తిరస్కరించక తప్పలేదు. 'హిందూ ఉగ్రవాదం' అనే పదబంధం కాంగ్రెస్ పార్టీ సృష్టిగా బిజెపి ఆరోపిస్తోంది.'మన గొప్ప మత వారసత్వాన్ని కించపరచడానికి కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది' అని ఒక సందర్భంలో ప్రధాని మోడీ అన్నారు. 2007 ఫిబ్రవరి 18 రాత్రి, సంఝౌతా ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ జంక్షన్ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫామ్ 18 నుండి తన సాధారణ మార్గంలో బయలుదేరింది.సంఝౌతా భారత దేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న రెండు రైలు మార్గాలలో ఇది ఒకటి. ఒకటి.ఆ రాత్రి, దానిలోని దాదాపు 750 మంది ప్రయాణికులలో దాదాపు మూడు వంతుల మంది పాకిస్తానీలు ఇంటికి తిరిగి వెళ్తున్నారు. అర్ధరాత్రికి కొన్ని నిమిషాల ముందు 16 బోగీల రైలులోని రెండు రిజర్వ్ చేయని కంపార్ట్‌మెంట్లలో అధునాతన పేలుడు పరికరాలు పేలాయి.రైలు మంటల్లో చిక్కుకుంది. పేలుళ్ల ధాటికి కంపార్ట్‌మెంట్ల తలుపులు మూసుకుపోయాయి, ప్రయాణికులు లోపలే మూసుకుపోయారు. ఇది చాలా భయంకర ఘటన. అని రైల్వే ఇన్‌స్పెక్టర్ హిందూస్తాన్ టైమ్స్‌తో అన్నారు. పూర్తిగా కాలిన,లేదా సగం కాలిన ప్రయాణీకుల మృతదేహాలు కోచ్‌లలో లభించాయి. సూట్‌కేసుల్లో ప్యాక్ చేసిన రెండు పేలని ఐఇడిలను తరువాత సంఘటనా స్థలంలో కనుగొన్నారు; ఆ పరికరాల్లో పిఇటిఎన్, టిఎన్‌టి, ఆర్డి ఎక్స్, పెట్రోల్, డీజిల్, కిరోసిన్ వంటి రసాయనాల మిశ్రమం ఉంది. ఈ దాడిలో అరవై ఎనిమిది మంది మరణించారు. 2006–2008 మధ్య దేశవ్యాప్తంగా పౌరులపై అనేక ఉగ్రవాద దాడులకు కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అసీమానంద్ నిందితుడిగా ఉన్న ఐదు దాడుల్లో ఇది రెండవది. సంఝౌతా రైలు పేలుళ్లలో మొదటి నిందితుడిగా ఆసీమానంద్ ఉన్నాడు. 2007 మేలో 11 మంది మృతి చెందిన హైదరాబాద్ మక్కా మసీదు బాంబు దాడిలో మూడవ నిందితుడిగా; 2007 అక్టోబర్‌లో రాజస్థాన్‌లోని అజ్మీర్‌లోని దర్గాలో ముగ్గురు మృతి చెందిన పేలుడులో ఆరవ నిందితుడిగా ఉన్నాడు. మహారాష్ట్రలోని మాలేగావ్‌లో జరిగిన రెండు దాడుల్లో కూడా అతని పేరు మార్మోగింది.వీటిలో చాలా కేసులను ముంబై యాంటీటెర్రరిస్ట్ స్క్వాడ్ , రాజస్థాన్ యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీతో సహా వివిధ సమయాల్లో బహుళ సంస్థలు సంయుక్తంగానూ దర్యాప్తు చేశాయి.ఐదు కేసుల్లో కనీసం ఒక డజను చార్జిషీట్లు దాఖలు చేయబడ్డాయి. ముప్పై ఒక్క మందిపై అధికారికంగా ఆరోపణలు ఉన్నాయి. అసీమానందకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జాతీయ కార్యనిర్వాహక సభ్యురాలు ప్రజ్ఞా సింగ్ ఠాకూర్; ఇండోర్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా మాజీ నాయకుడు సునీల్ జోషి సహచరులని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి.దాడులకు కుట్ర పన్నడంలో అసీమానంద్ కీలక పాత్ర పోషించాడని అన్ని దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయి. అసీమానంద్ తన సొంత ఖాతా ద్వారా ప్రణాళికా సమావేశాలను నిర్వహించాడు,లక్ష్యాలను ఎంచుకున్నాడు, ఐఇడి పేలుడు పదార్థాల సేకరణకు నిధులు అందించాడు. బాంబులు పెట్టిన వారికి ఆశ్రయం కల్పించాడు.ఇంకా ఇతరత్రా సహాయం చేశాడని ఆసీమానంద్‌పై ఆరోపణలున్నవి.

2011 మార్చి 28న అసీమానంద తన ఒప్పుకోలును ఉపసంహరించుకున్నాడు. వాటిని హింస ద్వారా బలవంతంగా చేయించారని పేర్కొన్నాడు. ట్రయల్ కోర్టుకు అతను సమర్పించిన దరఖాస్తులో 'నా ఒప్పుకోలును మీడియాకు లీక్ చేయడం, ఇది దిగ్భ్రాంతికరమైనది, ఉద్దేశపూర్వకంగా ఉంది,ఇది కేసును రాజకీయం చేయడానికి మాత్రమే.పాలక పార్టీ (యుపిఎ) రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ ఉగ్రవాద భావనను సృష్టించడానికి కుట్రలో భాగం' అని అసీమానంద్ అన్నాడు.కాగా మాజీ ఎంపి ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ అనుచరునిగా గుర్తింపు పొందిన సునీల్ జోషిని 2007 డిసెంబర్‌లో 'గుర్తు తెలియని వ్యక్తులు' కాల్చి చంపారు. ఆ కేసు ఇప్పటికీ మిస్టరీగానే ఉన్నది. సంఘ్ సభ్యులు ప్రారంభించిన ఉగ్రవాద దాడులను ఖండిస్తూ,ప్రముఖ హిందూ సంస్కరణవాది స్వామి అగ్నివేష్, ఆర్‌ఎస్‌ఎస్ మిలిటెంట్ హిందూత్వం ' హిందూ సమాజంలోని ఇతరులకు హాని కలిగిస్తుంది' అని అన్నారు. 'ఇది దురదృష్టకరం' అని ఆయన అన్నారు.

'ఒక హిందువు ఉగ్రవాది కాలేడు... ఒక హిందువు ఎప్పుడూ ఉగ్రవాది కాలేడు మరియు హిందూ ఉగ్రవాదం అనే పదం ఉండకూడదు' 2021 లో హర్యానాకు చెందిన నాటి మంత్రి అనిల్ విజ్ అన్నారు. 'భారతదేశంలో హిందూ ఉగ్రవాదం ఉందనడం రాజకీయ కుట్ర' అని కూడా అన్నారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాల (నివారణ) చట్టం 1967 ప్రకారం దేశంలో 42 సంస్థలను 'టెర్రరిస్ట్ ఆర్గనైజేషన్'గా ప్రకటించినట్లు కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.భారతదేశంలో పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థల వివరాలపై ప్రఫుల్ల పి సర్దా అనే ఆర్టీఐ కార్యకర్త దరఖాస్తుపై కేంద్ర ప్రభుత్వం పై సమాధానం ఇస్తూ దేశంలో హిందూ లేదా కాషాయ ఉగ్రవాద సంస్థలు లేవని స్పష్టం చేసింది. దేశంలో ఇస్లామిక్ ఉగ్రవాదం ఉనికిలో ఉందని కేంద్రం స్పష్టం చేసింది.భారతదేశంలో ఎన్ని ఉగ్రవాద సంస్థలు చురుకుగా ఉన్నాయి? హోం మంత్రిత్వ శాఖ రికార్డుల ప్రకారం 2006 మాలేగావ్ బాంబు పేలుళ్లలో లేదా, ఏదైనా మరే ఇతర బాంబు పేలుళ్లలో 'హిందూ లేదా కాషాయ' పేరుతో గానీ ఉగ్రవాద సంస్థల ప్రమేయం ఉందా అనే వివరాలు కోరాడు.దీనిపై స్పందించిన కేంద్ర హోం మంత్రిత్వశాఖ దేశంలోని బాంబు పేలుళ్లలో హిందూ లేదా కాషాయ ఉగ్రవాదానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. అలాంటి పదాలతో ఉగ్రవాద సంస్థలు లేవని సమాధానం ఇచ్చిందని పి సర్దా వెల్లడించారు. ఓ వర్గం ఓట్ల కోసం కొంత మంది రాజకీయ నాయకులు హిందూ లేదా కాషాయ ఉగ్రవాదం అనే తప్పుడు ప్రచారాన్ని ప్రస్తావిస్తున్నారని ఒక భారతీయుడిగా,హిందువుగా ఈ విషయం తనను బాధించిందని అందుకే ఈ విషయంలో కేంద్రం నుంచి వివరాలు తీసుకున్నారన్నారు.



## అధిక జనాభా మన దేశానికి వరమా? శాపమా?

నేడు ప్రపంచ జనాభా దినోత్సవం

చైనాను అధిగమించి, ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశంగా భారత్ అవతరించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం భారత్ జనాభా 144.17 కోట్లు. 2054 నాటికి ఇది 170 కోట్ల గరిష్ఠ స్థాయికి చేరుకుంటుందని,ఆ తర్వాత పన్నెండు శాతం సుమారు ఇరవై కోట్లు తగ్గుముఖం పడుతుందని అంచనాలున్నాయి. ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ప్రపంచ జనా భా 800 కోట్లను దాటింది. 2050 నాటికి 970 కోట్లకు చేరుకోవచ్చు. 2080 నాటికి 1040 కో ట్లకు పెరిగి, అక్కడ స్థిరంగా ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. భారతదేశ జనాభాలో సగం మంది 30 ఏండ్లలోపు వారు. అంటే, దాదా పు 72 కోట్ల మందితో కూడిన యువశక్తి ఉన్న దేశం మనది. ప్రపంచంలో ఏ దేశం వద్దా ఇంతటి యువశక్తి లేదు. సరైన విద్యను అందించటం ద్వారా, ఉద్యోగ నైపుణ్యాలకు సంబంధించి నిరంతర శిక్షణ ఇవ్వటం ద్వారా యువశక్తి ప్ర తిభ సామర్థ్యాలను దేశం ఉపయోగించుకోవచ్చు. ప్రస్తుతం వృద్ధి రేటు దాదాపు ఆరు శాతంగా నమోదవుతున్నది. ద్రవ్యోల్బణం, ప్రపంచవ్యాప్తంగా మాంద్యం, అంతర్జాతీయంగా భౌగోళికంగా, రాజకీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు వంటి సమస్యలున్నా భారత్ తన జనాభాను ముఖ్యంగా యువతను సరైన విధంగా వినియోగించుకుంటే అద్భుతమైన ప్రగతిని నమోదు చేయవచ్చని అంతర్జాతీయ సంస్థలు, నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే, ఇది నాణేనికి ఒక వైపు మాత్రమే. అధిక జనాభా ఉండటం సానుకూలతే కానీ దానితో ఉండే సమస్యలు దానికున్నాయి. జనాభాను దేశానికి పరిమితమైన అంశంగా కాక, అంతర్జాతీయంగా ప్రభావం చూపే అంశంగా గుర్తించాలి. ముఖ్యంగా వాతావరణ మార్పులు కీలకమైనవి. భూమ్మీద జీవ వైవిధ్యానికి ఎదురవుతున్న సవాళ్లపై ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యుఎన్‌ఎఫ్‌సిసిసి ఎప్పటికప్పుడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ప్రతికూల వాతావరణ మార్పుల వల్ల ప్రజల వలసలు రానున్న రోజుల్లో విపరీతంగా పెరిగిపోయే అవకాశం ఉన్నదని ఈ సంస్థ చెప్తున్నది. అధిక జనాభా వల్ల నివాసయోగ్యమైన ప్రాంతాలు కుదించుకుపోతున్నాయి. దీవులు, తీరప్రాంతాలు మునిగిపోతున్నాయి. మనుగడ కోసం వన్యప్రాణులకు, మనుషులకు మధ్య ఘర్షణ పెరిగే ప్రమాదం ఉన్నది. నాణ్యమైన నీళ్లు, గాలి తగ్గుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా తరచూ వెలువడుతున్న పరిశోధనల నివేదికలు, అధ్యయనాలు చేస్తున్న హెచ్చరికలు అత్యధిక జనాభా ఉన్న దేశంగా భారత్ వీటిని విస్మరించకూడదు. కచ్చితంగా వీటిపై అధ్యయనం జరిపి, తక్షణ చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. జీవన పరిస్థితులు దుర్భరంగా ఉన్న ఆసియా, ఆఫ్రికాల్లోని పేద దేశాల్లో జనాభా పెరుగుదల ఎక్కువగా ఉంటున్నది. ఈ దేశాల్లో ప్రజలు ప్రకృతి కారణంగానే గాక ప్రభుత్వపరంగా ఎదురవుతున్న వివక్ష, నిర్లక్ష్యం వల్ల కూడా పెద్ద సంఖ్యలో ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారు. దీనికి పూర్తి భిన్నంగా, అత్యాధునిక దేశాల్లో జనాభా క్రమంగా తగ్గుతూ వస్తున్నది. వృద్ధుల సంఖ్య పెరిగిపోయి శ్రామికుల సంఖ్య తగ్గటం ఈ దేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య. పెరిగిపోతున్న వృద్ధ జనాభాకు అవసరమైన వైద్య చికిత్సలను అందించటం చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పలు ధనిక దేశాల్లో ఇప్పుడు ఈ సమస్య ఉన్నది. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకైతే ఈ వ్యయాన్ని భరించటం దాదాపుగా అసాధ్యం. గత శతాబ్ద కాలంలో ఔషధ రంగంలో చోటుచేసుకుంటున్న అత్యాధునిక మార్పుల వల్ల మానవ జీవితకాలం దాదాపు రెట్టింపయ్యింది. ఆయుః ప్రమాణం మరింత పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయి. తరచూ ఏదో ఒక చికిత్స తీసుకునే వృద్ధ జనాభాతోనే తమకు ఎక్కువ లాభం కాబట్టి, మానవ ఆయుః ప్రమాణం పెరుగుదలలో ఔషధరంగం (ఫార్మా ఇండస్ట్రీ) పాత్ర కూడా లేకపోలేదన్న వాదనలున్నాయి. అభివృద్ధి మార్గాన ఉన్న భారతదేశం, 100వ స్వాతంత్ర్య దినోత్సవాల నాటికి, అంటే 2047 నాటికి 'అభివృద్ధి చెందిన దేశం' హోదాను సంతరించుకోవచ్చు. ఈ లోపు జరిగే మార్పులను ఎలా ఎదుర్కొంటామన్నదే అసలు సమస్య. పెరుగుతున్న జనాభా వల్ల భూమి, అడవులు, జల వనరులు, గాలి వంటి సహజ వనరులపై తీవ్రమైన ఒత్తిడి పడుతుంది. 2019లో దేశ జనాభాలో అరవై ఏండ్లు లేదా అంతకన్నా ఎక్కువ వయసున్న వారు పది శాతమే. కానీ, 2050 నాటికి వారి సంఖ్య 19.6 శాతానికి పెరుగుతుంది. అంటే, మరో 25 ఏండ్లపాటు మన వద్ద తిరుగులేని యువశక్తి ఉన్నప్పటికీ, వృద్ధుల సంఖ్య కూడా తక్కువేమీ ఉండదు. వీరి సంఖ్య దాదాపు 30 కోట్లకు చేరుకుంటుంది. సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉన్న కేరళలో గత 30ఏండ్ల వ్యవధిలో 65 ఏండ్ల వయస్సు వారి సంఖ్య రెట్టింపయ్యింది. ఆ రాష్ట్ర జనాభాలో వారి వాటా 12 శాతానికి చేరుకున్నది. జనాభాని యంత్రణలో కేరళతో పోటీ పడుతున్న పలు రాష్ట్రాల్లోనూ ఈ ధోరణే కనిపించనున్నది. కాబట్టి, చైనాను అధిగమించి భూగోళం మీద అత్యధిక జనాభా రికార్డు సృష్టించామని చెప్పుకునేముందు దానితోపాటు వచ్చే సమస్యలపైనా దృష్టిపెట్టాలి. ఆ సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరమవుతాయి. జనాభాలో చైనాను అధిగమించినప్పటికీ, భారత జనాభా వృద్ధి రేటు నెమ్మదిస్తున్నది. 1971–81 మధ్య ఏటా సగటున 2.2 శాతం చొప్పున జనాభా పెరుగగా, 2001–11 నాటికి 1.5 శాతానికి తగ్గింది. ప్రస్తుతం దీనికంటే తక్కువగా ఉంది. భారతీయ మహిళల సగటు సంతానోత్పత్తి 1960లలో ఆరు ఉండగా, ప్రస్తుతం రెండుకు తగ్గింది.

సుధాకర్, ఎస్‌టియు
9000674747

## స్నేహం పేరుతో ట్రంప్‌కు మోదీ లొంగుబాటు



కల్లూరు ధర్మేంద్ర
ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి
9705309583

నరేంద్ర మోదీని డోనాల్డ్ ట్రంప్ మరోసారి ఆలింగనాలతో ముంచి తేల్చవచ్చు తప్ప అతగాడి అంతరంగం బయటపడకుండా ఉంటుందా ! మన దేశమన్నా, మన పౌరులన్నా విద్వేషం వెళ్లగక్కేవారు మార్కో ఎలెజ్ (25) అనే సాఫ్ట్వేర్ ఇంజనీరు అమెరికా మీడియాను ఆకర్షించాడు. సామాజిక మాధ్యమంలో అతగాడు పెట్టిన పోస్టుల్లో 'భారతీయుల మీద విద్వేషాన్ని సాధారణీకరించండి' అన్నది ఒకటి. శ్వేతజాతి దురహంకారులు ఇలాంటి పోస్టులు పెట్టటం సర్వసాధారణం, ప్రతిదాన్నీ పట్టించుకోనవసరం లేదు. మరి మార్కో ప్రత్యేకత ఏమిటి? అమెరికా అసలైన అధ్యక్షుడిగా మొన్నటి వరకు అధికారం చేలాయించిన ఎలన్ మస్క్, ఆంధ్రా అల్లుడు అంటూ మన జనాలు పొంగిపోయిన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, చివరిగా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అందరూ వాడిని సమర్థించారు, ఉద్యోగానికి రాజీనామా చేసి ఇంటికి పోతే పిలిచి తిరిగి ఇవ్వాలని చెప్పారు. కొద్ది రోజుల్లో భారత ప్రధాని నరేంద్రమోదీ అమెరికా పర్యటనకు వస్తున్నాడని వారికి తెలుసు, అయినా భారత్ మీద విద్వేషం వెళ్లగక్కిన వ్యక్తిని సమర్థించటమేమిటి ? ఈ పరిణామం మీద ఆత్మగౌరవం గురించి కబుర్లు చెప్పే కాషాయ దళాలుగానీ, కేంద్ర ప్రభుత్వం గానీ నోరు మెదపలేదు. దీన్ని లొంగుబాటు అనాలా? బానిస మనస్తత్వం అనాలా.


నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరంగా మారాయి, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్‌పాక్ యుద్ధాన్ని తానే ఆపానని చెప్పడం చూస్తే, మన దేశ ప్రతిష్టను మోడీ తాకట్టు పెట్టాడనడానికి ప్రత్యక్ష నిదర్శనంగా భావించివచ్చు. మోడీ, ట్రంప్ ఇటీవల మాట్లాడిన మాటలను సైతం ఖండించలేదు. భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో విఫలమవడం మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసినా మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ప్రయోజనాలను కాపాడతామని గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వాస్తవానికి, ఇటువంటి కఠినమైన బహిష్కరణ చర్యల నేపథ్యంలో తన సొంత ప్రజలకు కనీస గౌరవాన్ని అందించడంలో మోదీ ప్రభుత్వం విఫలమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ముందు లొంగిపోయారు. 'మోదీ అమెరికా సందర్శించినప్పుడల్లా కోట్లాది రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తున్నారు. 'హౌడీ మోడీ', 'నమస్తే ట్రంప్' వంటి ప్రజా దుర్వినియోగ కార్యక్రమాలు చేపడుతున్నారే తప్ప, భారత దేశంలో యువతకు అవసరమైన నిర్దిష్ట ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం లేదు.



దివాళా కోరు ఉగ్రవాద ప్రేరేపిత దేశం పాకిస్తా న్‌కు అమెరికా రెడ్ కార్పెట్ వేస్తూ తన సామ్రాజ్యవాద విష పోకడలను అనుసరిస్తుంది. ఔర్ ఏక్ బార్ ట్రంప్ సర్కార్ అంటూ అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో మోదీ ట్రంప్ గెలుపు కోసం భారతీయులతో మీటింగ్ ఏర్పాటు చేసి ట్రంప్‌ను గెలిపించాలని మోదీ కోరారు. అనంతరం గెలిచిన ట్రంప్ భారతీయులపై తన కర్కషాన్ని ప్రదర్శించా డు. ఇటీవల భారత్, పాక్ యుద్ధాన్ని తానే ఆపాన ని ట్రంప్ మీడియాకు చెప్పినా, మోదీ ఖండించలే దు. వాస్తవానికి అమెరికాలోని వైట్ హౌస్‌లో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్‌ను ఆహ్వానించిన నేపథ్యంలోనే, మన దేశ ప్రధానమంత్రిని అమెరికాకు ఆహ్వానించడం, ట్రంప్ 140కోట్ల ప్రజలను అవమానించడమే. ఐలవ్ పాకిస్తాన్ అంటూ ట్రంప్ పలుమార్లు అన్న సందర్భాలను మనం చూస్తే, వ్యా పార దృక్పథంతో మాత్రమే ట్రంప్ ఆలోచిస్తునాడు తప్ప, భారత్‌తో స్నేహ సంబంధం పచ్చి మోసం. ఇ టీవల కాలంలో పాకిస్తాన్‌కు ప్రపంచ బ్యాంకు నుండి15వేల కోట్లు రుణాలు ఇప్పించింది ట్రంప్ కాదా ? అమెరికా నీచ పోకడలను మోదీ వ్యతిరేకించాలి. మొన్నటి వరకు భారత్‌కు తిరిగొచ్చిన వారందరూ మెరుగైన ఉపాధికోసం అమెరికా బాటపట్టినవాళ్లే. ఆస్తులు తాకట్టుపెట్టి, అందిన చోటల్లా అప్పులు చేసి ఏజెంట్లకు డబ్బులు ధారపోసి మరీ అక్కడికి వెళ్లారు. అలాంటి వారిని తిప్పి పంపడంలో కర్కశత్వం ప్రదర్శించడమూ సమంజసం కాదు. యుద్ధఖైదీల పట్ల కూడా అమానుషంగా వ్యవహరించరాదన్నది నాగరిక ప్రపంచ కట్టుబాటు. ఈ కట్టుబాట్ల సంగతి అటుంచితే కనీస మానవత్వం కూడా చూపించని ట్రంప్ సర్కారు పోకడలు గర్హనీయమైనవి. కరడుగట్టిన నేరస్తుల్లా చేతులు, కాళ్లకు సంకెళ్లు., సరుకుల రవాణా చేసే సైనిక విమానాల్లో కుక్కేసిన మూటల్లా సుమారు ముప్పై గంటలకు పైగా ప్రయాణం.. ఇది మన దేశ వలసదారుల తరలింపుపై అమెరికా అమానుష వైఖరి. ఒక వైపు భారత్‌తో తమకు స్నేహ సంబంధాలున్నాయని చెబుతూనే మనవారి ని అవమానకరంగా, అమానవీయంగా మన దేశానికి పంపింది. అయినా 'మేరా భారత్ మహాన్' అని ఉపన్యాసాలు దంచే మోదీ గొంతు మాత్రం కనీసం గా కూడా పెగల్లేదు. పైగా, అక్రమ వలసలు కాబట్టి ఈ గెంటివేతను సగౌరవంగా స్వాగతిస్తున్నట్లు విదేశాంగ మంత్రి జైశంకర్ ఘనంగా పార్లమెంట్‌లోనే ప్రకటించారు. అమెరికా అమానవీయ వైఖరికి నిరసనగా ప్రతిపక్షాలు పార్లమెంటును స్తంభింపచేయడం భారత ప్రజల మనోభావాల వ్యక్తీకరణే. ట్రంప్ తన తలతిక్క నిర్ణయాలతో మన దేశ ప్రయోజనాలకు చిల్లు పెడుతున్నా సరే, చిన్నపాటి స్పందన కూడా చూపనిది మన ప్రధాని మోదీనే. అనేక దేశాలు వలసదారులైన తమ ప్రజల పట్ల అమెరికా అమానుష చర్యల్ని వ్యతిరేకించాయి. కానీ మన 'విశ్వగురు' మాత్రం ఆ సాహసం చేయలేకపోయారు. కొలంబియా లాంటి దేశాలకు ఉన్న తెగువ, ధైర్యం కూడా మన ప్రధానికి లేవా? ప్రశ్నించడం చేతకాదా? అన్న సందేహాలు కలుగుతున్నాయి.

అమెరికా అధ్యక్షుడి ఆలోచనలు, నిర్ణయాలు, చర్యలు అనాగరికం అనడానికి ఇదొక ఉదాహరణ మాత్రమే. ట్రంప్ నిర్ణయాలు ఆ దేశాన్ని గొప్పగా మారుస్తాయో లేదో గానీ ఇతర దేశాల రాజకీయ, ఆర్థిక, భౌగోళిక స్థితుల్ని తలకిందులు చేస్తున్నాయి. ఆ దేశం ఎదుర్కొంటున్న సమస్యపై అధ్యక్షుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపడం. ఒకప్పుడు వలసల్ని ప్రోత్సహించడం ద్వారా ప్రపంచ ఆర్థిక శక్తిగా మారిన దేశం అది. నేడు అదే వలసల్ని అరికట్టాలని అనుకోవడం కేవలం వారి స్వార్థమే. అక్రమంగా వచ్చిన వాళ్ళని ఆపడం, వెనక్కి పంపించడంలో ఎవరికీ ఆక్షేపణ, అభ్యంతరం ఉండనక్కరలేదు. కానీ వారిని పంపిన తీరే అమానవీయం. తాము కఠినంగా ఉన్నామని చెప్పుకోడానికి ఇంత తీవ్రంగా వ్యవహరించనక్కరలేదు. మన దేశం ఈ విషయమై అభ్యంతరం వెలిబుచ్చి, వారిని ఉన్నంతలో మర్యాదగా తీసుకురావడానికి కృషి చెయ్యాల్సింది. ఆ దిశగా మన ప్రభుత్వం ఆలోచన కూడా చేయకపోవడం శోచనీయం. స్వదేశీ దోపిడీ ప్రభుత్వ విధానాలపై ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం పోరాడడానికి బదులు విదేశీ వ్యామోహంతో లక్షలాది మంది భారతీయ విద్యాధిక యువతీ యువకులు అమెరికా, యూరోప్, కెనడా, ఆస్ట్రేలియా వంటి సుదూర దేశాలకు వెళ్లడం తెలిసిందే. దేశం విడిచి వెళ్ళడానికి ప్రధాన కారణం స్వదేశీ పాలక వర్గాల విధానాలే. అలా వెళ్లిన మన యువతకు పరాయి నేలపై ఎన్ని అవమానాలో, ఎన్నెన్ని పరాభవాలో. ట్రంప్ అధికారానికి రావడంతో అవి పరాకాష్టకు చేరాయి. అక్రమ వలసదార్ల వల్ల అమెరికన్ కార్పొరేట్లు ఇన్నాళ్లు భారీ లాభాలు గడించారు. వారి రంగు నలుపైనా, చట్టం అక్రమ వలసదార్లని చెప్పినా, వారి సాంకేతిక నైపుణ్యం అమెరికన్ కార్పొరేట్లకి అంటరానిది కాదు. ట్రంప్ సర్కార్ వచ్చాక మన వాళ్ళను క్రిమినల్స్ లా వేటాడి నిర్బంధించింది. సంకెళ్ళతో అమెరికా సైనిక విమానాల్లో కుక్కి భారత్ లో పడదోసి వెళ్ళింది. అది ఆ 504 మందిని కాదు, 140 కోట్ల భారత ప్రజల్ని అవమానించడమే.

మోడీ, బిజెపి వల్లె వేస్తున్న 'వికసిత భారత్'లో నిరుద్యోగం భయంకర స్థాయికి చేరుకుంది. ప్రధాని అభ్యర్థిగా 2014 ఎన్నికల్లో యువతకు మోడీ ఇచ్చిన ప్రధాన హామీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఉంటే నిరుద్యోగిత ఎందుకు కట్టలు తెంచుకుంటుంది? స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా నినాదాలు గాలిలో కలిశాయి. చివరికి ఎక్కడిదాకా వచ్చిందంటే, విధిలేక వీధుల వెంట పకోడీలు అమ్ముకునే పని కూడా ఉపాధి, ఉద్యోగం కిందికే వస్తుందనే స్థాయికి ప్రధాని, హోంమంత్రి భాష్యాలు చెప్తున్నారు. దేశాన్ని ముందుకు నడిపించాల్సిన యువత ఉపాధి లేక నిరాశ నిస్పృహలతో బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలనేకం. బిజెపి ప్రచారం చేసుకునే 'అచ్చేదిన్' వచ్చి ఉంటే ఇంత మంది యువత విదేశాలకు సక్రమంగానో, దొడ్డి దారినో వెళ్లాల్సిన పరిస్థితి వచ్చేది కాదు కదా? ఈ తర్కాన్ని యువత గ్రహించాలి.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## 89 పక్షి జాతులకు నిలయం అరుణాచల్ ప్రదేశ్ నామ్సాయ్

**ఇటానగర్ :** అరుణాచల్ ప్రదేశ్ నామ్సాయ్ జిల్లాలో రెండు రోజులపాటు చేసిన సర్వేలో 89పక్షి జాతులు ఉన్నట్లు తేలింది. ఈ ప్రాంతంలోని నామ్సాయ్ చెరువు భవిష్యత్తులో ప్రపంచ పర్యాటక కేంద్రంగా మారే అవకాశాలు కూడా ఉన్నాయని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. పక్షి జాతులను కాపాడటంలో ఈ చెరువు కీలకపాత్ర వహించనున్నది. జోనాలోని నాగ్ సాయా చెరువులో ఈ సర్వే చేశారు. నామ్సాయ్ పట్టణానికి తొమ్మిది కిలో మీటర్ల దూరంలో ఈ చెరువు ఉంది. అరుణాచల్ ప్రదేశ్ బర్డ్ క్లబ్ (ఎపిబిసి) సంయుక్త ఆధ్వర్యంలో ప్రజాపనుల శాఖ ఈ సర్వే నిర్వహించిందని పర్యావరణ సంరక్షకుడు కోజ్ మామ గురువారంనాడు చెప్పారు. చెరువు ప్రాంతాలు పర్యావరణ పరిరక్షణకు, ప్రకృతి సమతుల్యతను రక్షించడానికి ప్రధాన వనరులుగా ఉన్నాయన్న విషయాన్ని గుర్తించేందుకు ఈ సర్వే చేపట్టారు. కీలకమైన పక్షి జాతులను ఈ సర్వే సందర్భంగా కనుగొన్నారు. దాసరి పిట్ట, పెద్ద పెద్ద కేకలు పెట్టే పక్షులు, కోకిలస్వరంతో పాడే పక్షులు, విప్పారిన తలలతో అనేక రకాల జాతుల పక్షులు విహరిస్తున్నాయి.

మరో విడత వాణిజ్య చర్చల కోసం

# వచ్చేవారమే వాషింగ్టన్‌కు భారత్ బృందం

**న్యూఢిల్లీ:** అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చల నిమిత్తం భారత బృందం త్వరలో మరోసారి అమెరికా పర్యటనకు వెళుతుంది. కేంద్ర ప్రభుత్వ అధికారులు గురువారంనాడు ఈ విషయం వెల్లడించారు. మళ్ళీ ఎప్పుడు పర్యటనకు వెళతారన్న తేదీని ఇంకా ఖరారు చేయలేదు. కానీ సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం బహుశా వచ్చేవారమే మళ్ళీ వాషింగ్టన్‌లో చర్చలకు భారత బృందం వెళుతుంది. వ్యవసాయం, ఆటోమొబైల్స్ వంటిరంగాలలోచర్చల సందర్భంగా ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై ఏర్పడిన వైరుధ్యాలను పరిష్కరించుకునేందుకు మరో విడత చర్చలు జరుగుతాయి. వాణిజ్యశాఖలో ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ నాయకత్వంలో భారత ప్రభుత్వ బృందం జూన్ 26 నుండి జులై 2వ తేదీ వరకూ వాషింగ్టన్‌లో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చేసుకునే విషయంపై చర్చలు జరిపి న్యూఢిల్లీకి తిరిగి వచ్చింది.వ్యవసాయం,పాల ఉత్పత్తులకు సంబంధించిన సుంకాలపై రాయితీలు ఇవ్వాలని అమెరికా ప్రభుత్వం డిమాండ్ చేస్తూ ఉండటంతో భారత ప్రభుత్వానికి సంకట పరిస్థితి ఎదురైంది. పశుసంవర్థక, క్షీర ఉత్పత్తులకు సంబంధించిన రంగంలో భారత ప్రభుత్వం వాణిజ్య ఒప్పందాలలో ఇప్పటివరకూ తన భాగస్వామ్యదేశాలకు ఎలాంటి ఉచిత వాణిజ్య ఒప్పందాలకు, రాయితీలకు అవకాశం ఇవ్వలేదు. "మేం ఏదో తాత్కాలిక ఒప్పందం, మొదటిదశ



ఒప్పందానికి మధ్య తేడా చూపించాలనుకోవడంలేదు. పూర్తిస్థాయి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చేసుకోవడం కోసం భారత ప్రభుత్వం సంప్రదింపులు చేస్తోంది. ప్యాకేజీ పూర్తయితే అది తాత్కాలిక ఒప్పందం అవుతుంది, తదుపరి చర్చలు మళ్ళీ ముందుకు కొనసాగుతాయి'' అని పేరు చెప్పడానికి ఇష్టపడని సంబంధిత అధికారి చెప్పారు. ముఖాముఖీ చర్చలతోపాటు డిజిటల్ మార్గాలలో కూడా సంభాషణలు జరుగుతున్నాయని చెప్పారు. భారత్‌పై అమెరికా విధించిన 26 శాతం అదనపు సుంకాల అమలు గడువు తేదీని ఆగస్టు ఒకటో తేదీ వరకూ పొడిగించిన నేపథ్యంలో చర్చల ద్వారా ఈ సుంకాలను తప్పించుకోవాలని భారత ప్రభుత్వం భావిస్తున్నది. స్టీల్, అల్యూమినియంలపై అమెరికా విధించిన 50 శాతం సుంకాలు, ఆటో రంగంపై విధించిన 25 శాతం సుంకాల నుండి కూడా ఉపశమనం పొందాలని భారత్ కోరుతున్నది. అదేవిధంగా ఒకవేళ ఈ ఉపశమనం లభించకపోతే ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనల ప్రకారం అమెరికాపై ఎదురు సుంకాలు విధించేందుకు సంబంధించిన ఒక ప్రత్యామ్నాయం గురించి కూడా కేంద్రం ఆలోచిస్తున్నది. గడువు తేదీన ప్రాతిపదికపై భారతదేశం హడావుడిగా ఒప్పందాలు చేసుకోబోదని గతవారం కేంద్ర వాణిజ్య,పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ చెప్పారు. పూర్తిగా కుదిరిన ఒప్పందంపైనే భారత్ సంతకాలు చేస్తుందన్నారు. జాతీయ ప్రయోజనాలే కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమని ఆయన చెప్పారు. రెండు దేశాలు ప్రయోజనం పొందినప్పుడు మాత్రమే విదేశీ వాణిజ్య ఒప్పందం సాధ్యపడుతుంది. ఇది రెండు దేశాలకూ సమానంగా వర్తిస్తుంది. భారత్‌తో సహా అమెరికాతో వాణిజ్యం చేసే దేశాలపై భారీ ఎత్తున సుంకాలు విధిస్తున్నట్లు గడచిన ఏప్రిల్ రెండో తేదీన ట్రంప్ ప్రకటించారు.ఐతే తర్వాత ఈ సుంకాల అమలును 90 రోజులు అంటే జులై 1వ తేదీ వరకూ వాయిదా వేశారు. ఇప్పుడు మళ్ళీ మరో నెలరోజులు ఆగస్టు 1వ తేదీ వరకూ వాయిదా వేశారు. ఈనెల ఏడో తేదీన ట్రంప్ యంత్రాంగం అనేక దేశాలకు టారిఫ్ లేఖలు పంపింది. అదృష్టవశాత్తూ ఈ లేఖలు అందుకున్న దేశాలలో భారత ప్రభుత్వం లేకపోవడం పెద్ద ఊరట. మొత్తం 21 దేశాలు పైగా ఈ టారిఫ్ లేఖలు అందుకున్నాయి.

## యెమెన్‌లో భారతీయ నర్స్ నిమిషాప్రియ ఉరిశిక్షను నిలిపివేయించండి

విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్‌కు సిపిఐ రాజ్యసభ ఎంపి సందోష్‌కుమార్ లేఖ

ఉరిశిక్ష నిలిపివేతకు ప్రతీ దౌత్య, మానవతా మార్గాలను ఉపయోగించాలని విజ్ఞప్తి



**న్యూఢిల్లీ :** యెమెన్‌లో భారతీయురాలు నిమిషాప్రియ ఉరిశిక్షను నిలిపివేయడానికి ప్రతీ దౌత్య, మానవతా మార్గాలను ఉపయోగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ విషయమై గురువారం సిపిఐ రాజ్యసభ ఎంపి పి.సందోష్‌కుమార్ విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్‌కు రాసిన ఒక లేఖలో ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన రాసిన లేఖలో, కొన్ని రోజుల్లో ఉరిశిక్ష అమలు చేయబడే అవకాశం ఉందన్న నివేదికలు అందాయని సందోష్‌కుమార్ గుర్తుచేశారు. 'నిమిషా కేసు ప్రజల మనస్సాక్షిని కదిలించడమే కాకుండా, చట్టపరమైన రక్షణలు లేకపోవడం, ఆమె ఎదురైన కఠిన పరీక్షలోని మానవతా కోణాల గురించి తీవ్రమైన ఆందోళనలను కూడా లేవనెత్తింది' అని సందోష్‌కుమార్ అన్నారు. నిమిషా ప్రియ నర్సుగా పనిచేయడానికి యెమెన్‌కు వెళ్లిందని, చాలామంది ఇతరులు కూడా తమ మాతృభూమిని విడిచిపెట్టి విదేశాలలో జీవనోపాధి కోసం వెళ్లారని చెప్పారు. ఆమె అక్కడ గడిపిన సంవత్సరాలు చాలా బాధలతో నిండిఉన్నాయని, ఆమె తన వ్యాపార భాగస్వామి చేతిలో పదేపదే వేధింపులు, దుర్భాషలు, బలవంతంగా భరించిందని సూచిస్తున్నదన్నారు. 'ఆమె పాస్‌పోర్ట్ నిరాకరించబడి, తరచూ భయాలకు గురయ్యింది. నిరంతర దోపిడీ కారణంగా ఆమె మానసికంగా తీవ్ర ఒత్తిడికి లోకి నెట్టివేయబడిందనే విషయం అర్థమవుతోంది' అని ఆయన చెప్పారు. ఆ తర్వాత జరిగిన సంఘటనలు విషాదకరమైన మలుపు అని, ఇప్పుడు ఆమెకు మరణశిక్ష విధించబడిందని కుమార్ తెలిపారు. 'ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వ పాత్ర ముఖ్యంగా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పాత్ర చాలా కీలకం అవుతుందన్నారు. న్యాయం, కరుణ కోసం నిమిషా కుటుంబం చేసిన విజ్ఞప్తిలో భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం వారికి అండగా నిలుస్తోంది' అని సందోష్‌కుమార్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వం చర్యలు సులభతరం చేస్తే యెమెన్ న్యాయవ్యవస్థ దియత్ (రక్త ధనం) పరిష్కారాన్ని అనుమతిస్తుందని వామపక్ష నేత, రాజ్యసభ ఎంపి సందోష్‌కుమార్ చెప్పారు. ఇది చర్చలకు ఒక అవకాశం అన్నారు. ఈ సందర్భంలో సాధ్యమైనంత దౌత్య, మానవతా మార్గాల ద్వారా ఉరిశిక్షను నిలిపివేయాలని, ఈ అన్యాయమైన శిక్షను నివారించడానికి అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను అనుసరించాలని నేను మిమ్మల్ని గట్టిగా కోరుతున్నానని, ఇది ఒకరి ప్రాణాలను నిలబెట్టడానికి ఉపకరించేదే కాకుండా ఒక దేశం విదేశాలలో ఉన్న తన పౌరులను రక్షించుకోవాల్సిన బాధ్యత అన్నారు. నిమిషా ప్రియ కేరళ రాష్ట్రంలోని పాలక్కాడ్ జిల్లా కొల్లెన్‌గోడ్‌కు చెందినవారు.

# సిఎం పదవి ఖాళీగా లేదు

నాయకత్వమార్పుపై ఎలాంటి చర్చ జరగలేదు

ఊహాగానాలను తోసిపుచ్చిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

**న్యూఢిల్లీ :** తనను పదవి నుంచి తొలగించే అవకాశం ఉందనే ఊహాగానాలను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తోసిపుచ్చారు. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కర్ణాటక ఇన్‌చార్జ్ రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా అలాంటి చర్యను తోసిపుచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. 'నాయకత్వంలో ఎటువంటి మార్పు లేదని సుర్జేవాలా స్పష్టంగా చెప్పారు. నాయకత్వ అంశం చర్చలో లేదు. ఆయన ఇలా చెప్పినప్పుడు, ఊహాగానాలు ఎందుకు వస్తున్నాయి? సుర్జేవాలా కర్ణాటకకు ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. ఎటువంటి ఊహాగానాలు ఉండకూడదని చెప్పినా మీడియా ఇప్పటికీ ఊహాగానాలు చేస్తోంది. పార్టీలో దీని గురించి ఎటువంటి చర్చ లేదు' అని సిద్ధరామయ్య గురువారం ఢిల్లీలో విలేకరులతో అన్నారు. పార్టీ హైకమాండ్‌దే నిర్ణయమని,



దానికి కట్టుబడి ఉంటామని ముఖ్యమంత్రి అన్నారు. అధికార భాగస్వామ్య ఏర్పాటుకు సంబంధించిన ప్రశ్నలపై సిద్ధరామయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు పూర్తి చేస్తున్నపుడు అలాంటి అంశాలను లేవనెత్తడం సహజం, కానీ అలాంటి ఒప్పందం ఉందని కాదని అర్థం కాదన్నారు. అలాంటి ఒప్పందం ఉంటే తాను దు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటానని ఇటీవల చెప్పనే చెప్పనన్నారు. తాను పదవిలో ఉండగానే పుకార్లు ఎందుకు వచ్చా యో ఆశ్చర్యం వేస్తుందన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి పదవి ఖాళీగా ఉందా? మరి అలాంటి ఊహాగానాలు ఎందుకు వస్తున్నాయి? ఎవరైనా వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకుంటే, అది పార్టీ నిర్ణయం అవుతుందా? ఖర్గే, రాహుల్ గాంధీ దీని గురించి మాట్లాడుకోవాలి అని అన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తనను ఎటువంటి చర్చకు ఆహ్వానించలేదని, కానీ తానుసుర్జేవాలానుకలవాల్సి ఉందని సిద్ధరామయ్య అన్నారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఆయన మాట్లాడుతూ 'నాయకత్వ మార్పు, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఎటువంటి చర్చ జరగలేదు. ముఖ్యమంత్రి పదవి ఖాళీ లేదని డికె శివకుమార్ (ఉప ముఖ్యమంత్రి) స్వయంగా చెప్పారు' అని అన్నారు. సిద్ధరామయ్య తన ప్రభుత్వ విధానాలను సమర్థించుకుంటూ, 'అణగారిన వర్గాలనుఉద్ధరించే కార్యక్రమాలపై చాలా చర్చల తర్వాత ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంది' అని అన్నారు.

## బ్రిడ్జి కూలిన ఘటనలో 16కు చేరిన మృతులు

**వడోదర :** గుజరాత్‌లోని వడోదర జిల్లాలో మహిసాగర్ నదిపై వంతెన కూలిపోయిన ఘటనలో మృతుల సంఖ్య 16కి చేరింది. ప్రస్తుతం గల్లంతైన ముగ్గురు నలుగురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఆనంద్, వడోదర జిల్లాలను కలిపే నాలుగు దశాబ్దాల నాటి మహిసాగర్ వంతెనలో ఒక భాగం బుధవారం ఉదయం వడోదరలోని పద్రా పట్టణానికి సమీపంలోని గంభీర గ్రామం సమీపంలో మునిగిపోవడంతో అనేక వాహనాలు నదిలో పడిపోయాయి. 'ఇప్పటివరకు 16 మృతదేహాలను వెలికితీశారు. ఇంకా ముగ్గురు నుండి నలుగురు వ్యక్తులు కనిపించకుండా పోయారు' అని వడోదర జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహన్ ఆనంద్ తెలిపారు. గాలింపు, రక్షణ చర్యలు కొనసాగుతున్నాయన్నారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్ఎఫ్), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డిఆర్ఎఫ్) బృందాలు నదిలో ప్రాణాలతో బయటపడిన వారిని లేదా బాధితుల మృతదేహాలను కనుగొనడానికి గాలింపు చర్యలు చేపడుతున్నాయని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా గతంలో చెప్పారు. ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు నది దిగువన నాలుగు కిలోమీటర్ల వరకు గాలింపు చర్యలు చేపడుతున్నాయి... తప్పిపోయిన వ్యక్తుల గురించి ప్రజలు తమ కంట్రోల్ రూమ్‌కు కాల్ చేసి తెలియజేయవచ్చని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఒకవైపు వర్షం, మరోవైపు నదిలో మందపాటి బురద పొర ఉండటం వల్ల రెస్క్యూ ఆపరేషన్ ఒక సవాలుతో కూడుకున్న పనిగా మారిందని, ఈ పరిస్థితిలో ఏ యంత్రం పనిచేయడం లేదని కలెక్టర్ తెలిపారు. నది మధ్యలో మునిగిపోయిన వాహనాల వద్దకు తీసుకెళ్లడానికి ఒడ్డున ప్రత్యేక వంతెన నిర్మిస్తున్నారన్నారు. మధ్య గుజరాత్‌ను రాష్ట్రంలోని సౌరాష్ట్ర ప్రాంతానికి కలిపే గంభీరముజ్‌పూర్ వంతెన స్లాబ్ బుధవారం ఉదయం 7గంటల ప్రాంతంలో కూలిపోయింది. వాహనాలు నదిలో పడిపోయాయని అధికారులు తెలిపారు. రక్షించబడిన తొమ్మిది మందిలో ఐదుగురు గాయపడి వడోదరలోని ఎస్ఎస్‌జి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, గాయపడిన వారి పరిస్థితి సాధారణంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# హర్యానాలో భూకంపం

రిక్టర్ స్కేలుపై తీవ్రత 4.4గా నమోదు

ఢిల్లీ-ఎన్‌సిఆర్ ప్రాంతం అంతటా ప్రకంపనలు

**న్యూఢిల్లీ :** హర్యానాలో భూమి కంపించింది. గురువారం ఉదయం ఝజ్జర్ సమీపంలో 4.4 తీవ్రతతో భూ ప్రకంపనలు వచ్చాయి. దీంతో ఢిల్లీ-ఎన్‌సిఆర్ ప్రాంతం అంతటా ప్రకంపనలు సంభవించాయి. ఝజ్జర్‌కు ఈశాన్యంగా 3 కి.మీ.ష ఢిల్లీకి పశ్చిమాన 51 కి.మీ. దూరంలో భూకంప కేంద్రం నెలకొని ఉందని, ఉదయం 9.04 గంటలకు 10 కి.మీ. లోతులో భూకంపం సంభవించిందని జాతీయ భూకంపాల కేంద్రం తెలిపింది. ఝజ్జర్‌తో పాటు, పొరుగున ఉన్న రోహ్‌తక్, గురుగ్రామ్ జిల్లాలు, పానిపట్, హిసార్, మీరట్‌లో కూడా భూకంపం సంభవించింది. ఇది శక్తివంతమైన భూకంపమని, తన జీవితంలో ఇంత బలంగా రావడం ఇదే మొదటిసారి అని అనుకుంటున్నాను అని ఝజ్జర్‌లోని ఒక వృద్ధుడు చెప్పారు. ఝజ్జర్‌లో ప్రకంపనలు సంభవించినప్పుడు చాలా మంది తమ ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారని ఆయన అన్నారు. ఢిల్లీలో, ప్రకంపనలు వచ్చిన వెంటనే పొరుగు ప్రాంతాలు భయాందోళనకు గురయ్యాయి. ప్రజలు తమ ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారు. వారిలో చాలామంది చెప్పులు లేకుండా ఉండడం కనిపించింది. ఇప్పటికీ వారి నైట్‌వేర్‌లోనే ఉన్నారు. వికాస్‌పురి నివాసి సుల్తాన్ ఖాన్ ఈ అనుభవం భయానకంగా ఉందని అన్నారు. 'మేము అకస్మాత్తుగా భూమి కంపించినట్లు భావించి మా ఇంటి నుండి బయటకు పరిగెత్తాము. తరువాత అది భూకంపం అని గ్రహించాము. మొదట వేడి, తరువాత రాత్రిపూట వర్షం,, ఇప్పుడు ఈ మూడు కూడా మాకు చాలా అసౌకర్యాన్ని కలిగించాయి' అతను పిటిఐతో చెప్పాడు. మరో నివాసి అహ్మద్ అలీ మాట్లాడుతూ 'ఇది భయానక క్షణం. ప్రకంపనలు ఎక్కువసేపు ఉండలేదు కానీ మమ్మల్ని మేల్కొలిపేంత బలంగా ఉన్నాయి. నా పిల్లలు ఇప్పటికీ భయపడుతున్నారు. ప్రకంపనలు వచ్చిన తర్వాత చాలా మంది కొద్దిసేపు బయటే ఉండిపోయారు. మరో బలమైన భూకంపం వస్తుందేమోనని భయపడి



గత 45 నిమిషాలుగా మేము బయట నిలబడి ఉన్నామని మరొక వికాస్పురి నివాసి చెప్పారు. రాత్రి భారీ వర్షం కురవడంతో తాము గాఢ నిద్రలో ఉన్నామని, ప్రకంపనలువచ్చిన వెంటనే భయంతో ఇంటి నుండి బయటకు పరుగెత్తామని చెప్పారు. నోయిడా, గ్రేటర్ నోయిడాలో ఇలాంటి దృశ్యాలు కనిపించాయి. గ్రేటర్ నో యిడాలోని కేంద్రీయ విహార్ నివాసి నీలం శర్మ, తన కుటుంబానికి అల్పాహారం వండేటప్పుడు తాను వంటగదిలో ఉన్నానని చెప్పింది. నేల కంపించిందని, కిటికీ నుండి బయటకు చూసేసరికి, పొరుగువారు అప్పటికే బయట నిలబడి భూకంపం గురించి మాట్లాడుకుంటున్నారని ఆమె చెప్పింది. యోగా చేస్తున్నప్పుడు అకస్మాత్తుగా గదిలోని సీలింగ్ ఫ్యాన్ కదులుతున్నట్లు చూశాను. గాలి కారణంగా అని అనుకున్నాను, కానీ ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో భూకం పం వచ్చిందని నా కొడుకు నాకు చెప్పాడని మరొక నివాసి ఇందు శర్మ అన్నారు. చాలామంది భూకంపం గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఫోటోలు, వీడియోలను పంచుకున్నారు.

## స్థానిక ఎన్నికల కోసం కూటమి ఏర్పాటు అవసరం లేదు : రౌత్

**ముంబయి :** మహారాష్ట్రలో జరగనున్న స్థానిక, పురపాలక ఎన్నికలకు ఇండియా కూటమి లేదా మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) వంటి ఏర్పాట్లు అవసరం లేదని శివసేన (యుబిటి) నాయకుడు సంజయ్ రౌత్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం ఆయన ముంబయిలో విలేకరులతో మాట్లాడారు. ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని శివసేన (యుబిటి), రాజ్ థాక్రే మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సంయుక్తంగా పోటీ చేయాలని ప్రజల నుంచి ఒత్తిడి పెరుగుతోందని రౌత్ అన్నారు. అయితే, ఎన్నికల షెడ్యూల్ ఇంకా ప్రకటించనందున తాము తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటామన్నారు.మహారాష్ట్రఅసెంబ్లీఎన్నికలకోసంఎంవిఎ,లోక్‌సభఎన్నికలకోసం ఇండియా కూటమి ఏర్పడ్డాయి. పురపాలక సంఘాల ఎన్నికల విషయానికి వస్తే అలాంటి పొత్తుల అవసరం లేదు అన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు రెండు డజన్ల పార్టీలు ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్(ఇండియా)లో భాగంగా ఉన్నాయి. అయితే ఎంవిఎలో కాంగ్రెస్,సేన (యుబిటి), ఎన్‌సిపి (ఎస్‌పి) ఉన్నాయి. ఈ ఏడాది చివర్లో మహారాష్ట్రలో పురపాలికలకు ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ధనిక సంస్థ అయిన బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి)కూడా ఉంటుంది. 2022లో విడిపోయిన బాల్ థాక్రే స్థాపించిన శివసేన దాదాపు రెండు దశాబ్దాలుగాబిఎంసిని నియంత్రించింది. దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలోని ప్రభు త్వం మహారాష్ట్ర పాఠశాలల్లో 1వ తరగతి నుండి హిందీని మూడవ భాషగా ప్రవేశపెడుతూ జారీ చేసిన రెండు ప్రభుత్వ తీర్మానాలను రద్దు చేసినందుకు ఇటీవల ముంబయిలో జరిగిన అవాజ్ మరాఠీచా' అనే సమావేశంలో రాజ్ ఉద్ధవ్‌తో వేదికను పంచుకున్నారు. శివసేన, ఎంఎన్ఎస్ (స్థానిక సంస్థ) ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తున్నాయని నేను చెప్పలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని శివసేన, ఎంఎన్ఎస్‌పై ప్రజల నుండి ఒత్తిడి, డిమాండ్ ఉందని చెప్పానన్నారు. 75 సంవత్సరాల వయస్సు తర్వాత పార్టీని వీడటం గురించి సంఘ్ సిద్ధాంతకర్త దివంగత మోరోపంత్ పింగ్లే చేసిన ప్రకటన గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రస్తావించడాన్ని రౌత్ ప్రస్తావించారు. భగవత్ ప్రకటన ప్రధాని మోదీకి సెప్టెంబర్‌లో 75 ఏళ్లు నిండినపుడు ఆయన అత్యున్నత పదవి నుంచి వైదొలగాలని సూచిస్తుందన్నారు.

## జమ్ము బేస్ క్యాంపు నుంచి అమర్‌నాథ్‌కు 7 వేల మంది యాత్రీకులు



**జమ్ము:** దక్షిణ కశ్మీర్ హిమాలయాలలోని వార్షిక అమర్‌నాథ్ యాత్రకు గురువారం ఉదయం 7,300 మందికి పైగా యాత్రికుల బృందం భగవతి నగర్ బేస్ క్యాంప్ నుండి బయలుదేరిందని అధికారులు తెలిపారు. ఈనెల 3న అనంతనాగ్ జిల్లాలోని పహల్గామ్, గండేర్‌బాల్ జిల్లాలోని బాల్తాల్ జంట ట్రాక్‌ల నుండి 38 రోజుల వార్షిక యాత్ర ప్రారంభం కాగా, నాటి నుండి సుమారు 1.28 లక్షల మంది యాత్రికులు 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న పవిత్ర శివలింగాన్ని సందర్శించారని అధికారులు తెలిపారు. అధికారుల తెలిపిన వివరాల ప్రకారం, 7,307 మంది యాత్రికుల్లో 5,534 మంది పురుషులు, 1,586 మంది మహిళలు, 25 మంది చిన్నారులు, 162 మంది సాధువులు,సాధ్వులు 284 వాహనాల్లో ఉదయం 3:15 నుండి 3:58 గంటల మధ్య గట్టి భద్రత మధ్య బయలుదేరారు. గండేర్‌బాల్ జిల్లాలోని 14 కిలోమీటర్ల బాల్తాల్ మార్గం కోసం 137 వాహనాల్లో 3,081 మంది యాత్రికులు బయలుదేరగా, అనంత్‌నాగ్ జిల్లాలోని 48 కిలోమీటర్ల సాంప్రదాయ పహల్గామ్ మార్గం ద్వారా 147 వాహనాల్లో 4,226 మంది యాత్రికులు బయలుదేరారు.దీంతో 2వ తేదీన లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మొదటి బ్యాచ్‌ను జెండా ఊపి ప్రారంభించినప్పటి నుండి మొత్తం 62,788 మంది యాత్రికులు జమ్ము బేస్ క్యాంప్ నుండి లోయకు బయలుదేరారు. ఏప్రిల్ 22న పహల్గామ్ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన తరువాత భగవతి నగర్ బేస్ క్యాంప్‌ను బహుళ అంచెల భద్రతా కవర్‌లో ఉంచారు. తీర్థయాత్ర కోసం ఇప్పటివరకు 4 లక్షలకు పైగా ప్రజలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. యాత్ర ఆగస్టు 9న ముగుస్తుంది. గత సంవత్సరం, సహజంగా ఏర్పడిన మంచు లింగం ఉన్న గుహ మందిరంలో 5.10 లక్షలకు పైగా యాత్రికులు పూజలు చేశారు.

PUBLIC NOTICE

It is hereby informed to general public and to all the persons who are relating to the below "Schedule Property" that my Client ROMPIKKUNTLA TIRUPATHI RAMESH KUMAR S/O LATE R.VASUDEVA RAO, Age: 69 Years, Occ: Retd. Employee, R/o H.No. 8-56/22/S-1, Dwarakapuri Colony, Dammaiguda, Keesara Mandal, M.M.Dist., T.S-500083, (Cell No.9246540971) is the absolute owner of all that the piece and parcel of the
1.) Plot Bearing No. 04, in Sy.No.389/2, admeasuring 300 yards, and is bounded by:- NORTH : Plot No.31, SOUTH : Owner's Land, EAST : 25'-0" WIDE ROAD, WEST : Plot No.3, (Here in after called as "Scheduled property-I"), VIDE SALE DEED DOCUMENT NO. 656/1983, DT.09-02-1983, registered at SRO-Medchal and
2.) Plot Bearing No. 02, admeasuring 285 yards, Situated at Rampally Village, Kapra (M), Medchal-Malkajgiri dist., Telangana, and is bounded by:- NORTH : Plot No.33, SOUTH : Plot No.01, EAST : 25'-0" WIDE ROAD, WEST : 30'-0" WIDE ROAD, (Here in after called as "Scheduled property-II"), VIDE SALE DEED DOCUMENT NO. 7553/1984, DT.18-07-1984, registered at SRO-Medchal., above both are in Sy.No.389/2, Situated at Rampally Village, keesara Mandal, M.M.Dist., and all above purchased from KANDAKATLA ACHIREDDY S/O RAJI REDDY
That my client lost and misplaced the above Said related Schedule Property-I and II Documents i.e SALE DEED DOCUMENT NO. 656/1983, DT.09-02-1983 and SALE DEED DOCUMENT NO. 7553/1984, DT.18-07-1984, both registered at SRO-Medchal, at about 11 A.M, while travelling from Mallapur to ECIL, Rampally by auto Taxi, along with other Plot Owners.
Hence it is requested to general public that whoever found the above said Sale Deed Documents may contact to the undersigned Address and it is cautioned to all that not to deal any kind of transactions with false unknown persons, who are illegally possessing the above said lost original sale Deed Documents and whoever dealing except with my client are at their own risk and loss and also prosecuted legally. Also who ever found or in possession above said Sale deed document it is advised to the undersigned who ever found or in possession and suitably rewarded.
Hence who ever having any legal right, interest or claim and having any objections over the above said "Scheduled Property" may raise their objections and contact along with their Legal Title Deeds, if any, to the undersigned address, within 07 days from this date.

DEPA GAYATHRI REDDY
ADVOCATE
CELL No: 7386612288
OFF: H.NO. 5-13-51, Indiranagar, Meerpet, Kapra circle, Uppal (M), M.M Dist., HYD., T.S.
Enroll. No. T.S/622/2022

PUBLIC NOTICE

It is hereby informed to general public and to all the persons who are relating to the below "Schedule Property" that my Client BALIJAPALLY CHANDRA MOULI S/O LATE RAMA RAO, Age: 69 Years, Occ: Retd. Employee, R/o 3-11-45/6/204, Gokhale Nagar, Ramanthapur, Amberpet, Hyd, T.S-500013, (Cell No.7286904456) is the absolute owner of all that the piece and parcel of the Plot Bearing No. 33, in Sy.No.389/2, admeasuring 228 yards, Situated at Rampally Village, Kapra (M), Medchal-Malkajgiri dist., Telangana, and is bounded by:- NORTH : 30'-0" WIDE ROAD, SOUTH : Plot No.2, EAST : 25'-0" WIDE ROAD, WEST : 30'-0" WIDE ROAD, (Here in after called as "Scheduled property") purchased from KANDAKATLA ACHIREDDY S/O RAJI REDDY, VIDE SALE DEED DOCUMENT NO. 651/1983, DT.09-02-1983, registered at SRO-Medchal.
That my client lost and misplaced the above Said related Schedule Property Documents i.e SALE DEED DOCUMENT NO. 651/1983, DT.09-02-1983, registered at SRO-Medchal, on 05-07-2025 at about 11 A.M, while travelling from Mallapur to ECIL, Rampally by auto Taxi, along with other Plot Owners.
Hence it is requested to general public that whoever found the above said Sale Deed Documents may contact to the undersigned Address and it is cautioned to all that not to deal any kind of transactions with false unknown persons, who are illegally possessing the above said lost original sale Deed Documents and whoever dealing except with my client are at their own risk and loss and also prosecuted legally. Alsowho ever found or in possession above said Sale deed document it is advised to the undersigned who ever found or in possession and suitably rewarded.
Hence who ever having any legal right, interest or claim and having any objections over the above said "Scheduled Property" may raise their objections and contact along with their Legal Title Deeds, if any, to the undersigned address, within 07 days from this date.

DEPA GAYATHRI REDDY
ADVOCATE
CELL No: 7386612288
OFF: H.NO. 5-13-51, Indiranagar, Meerpet, Kapra circle, Uppal (M), M.M Dist., HYD., T.S.
Enroll. No. T.S/622/2022

PUBLIC NOTICE

It is hereby informed to general public and to all the persons who are relating to the below "Schedule Property" that my Client SMT. ERROLLA PRAMEELA W/O LATE ERROLLA DEVADAS, Age: 65 Years, Occ: House Wife, R/o B-225, HCL Township, Mallapur, Medchal Malkajgiri, Hyd, T.S-500062, (Cell No.9705254555) and 4 others are the absolute owners of all that the piece and parcel of the Plot Bearing No. 07, in Sy.No.389/2, admeasuring 300 yards, Situated at Rampally Village, Kapra (M), Medchal-Malkajgiri dist., Telangana, and is bounded by:- NORTH : Plot No. 28, SOUTH : Owner's Land, EAST : Plot No.8, WEST : 25'-0" WIDE ROAD, (Here in after called as "Scheduled property") purchased by LATE E. DEVADAS S/O LATE BUCHAIAH, during his life time from KANDAKATLA ACHIREDDY S/O RAJI REDDY, VIDE SALE DEED DOCUMENT NO. 7551/1984, DT.16-10-1984, registered at SRO-Medchal. Whereas E. DEVADAS S/O LATE BUCHAIAH, was retired HCL Employee, died on 20-08-2011, leaving behind his wife SMT. ERROLLA PRAMEELA and 4 others as his Legal Heirs.
That my client lost and misplaced the above Said related Schedule Property Documents i.e SALE DEED DOCUMENT NO. 7551/1984, DT.16-10-1984, registered at SRO-Medchal, on 05-07-2025 at about 11 A.M, while travelling from Mallapur to ECIL, Rampally by auto Taxi, along with other Plot Owners.
Hence it is requested to general public that whoever found the above said Sale Deed Documents may contact to the undersigned Address and it is cautioned to all that not to deal any kind of transactions with false unknown persons, who are illegally possessing the above said lost original sale Deed Documents and whoever dealing except with my client are at their own risk and loss and also prosecuted legally. Alsowho ever found or in possession above said Sale deed document it is advised to the undersigned who ever found or in possession and suitably rewarded.
Hence who ever having any legal right, interest or claim and having any objections over the above said "Scheduled Property" may raise their objections and contact along with their Legal Title Deeds, if any, to the undersigned address, within 07 days from this date.

DEPA GAYATHRI REDDY
ADVOCATE
CELL No: 7386612288
OFF: H.NO. 5-13-51, Indiranagar, Meerpet, Kapra circle, Uppal (M), M.M Dist., HYD., T.S.
Enroll. No. T.S/622/2022

PUBLIC NOTICE

It is hereby informed to general public and to all the persons who are relating to the below "Schedule Property" that my Client BALIJAPALLI RAMA PRASAD S/O LATE RAMA RAO, Age: 70 Years, Occ: Retd. Employee, R/o Flat No.310, 3rd Floor, Block No.4, Daffodil, Near ZPH School, Krishnakunj Gardens, Quthbullahpur, R.R.Dist., Hyd, T.S-500055, (Cell No.7286904456) is the absolute owner of all that the piece and parcel of the Plot Bearing No. 29, in Sy.No.389/2, admeasuring 300 yards, Situated at Rampally Village, Kapra (M), Medchal-Malkajgiri dist., Telangana, and is bounded by:- NORTH : 30'-0" WIDE ROAD, SOUTH : Plot No.6, EAST : 25'-0" WIDE ROAD, WEST : Plot No.30, (Here in after called as "Scheduled property") purchased from KANDAKATLA ACHIREDDY S/O RAJI REDDY, VIDE SALE DEED DOCUMENT NO. 2121/1983, DT.02-04-1983, registered at SRO-Medchal.
That my client lost and misplaced the above Said related Schedule Property Documents i.e SALE DEED DOCUMENT NO. 2121/1983, DT.02-04-1983, registered at SRO-Medchal at about 11 A.M, while travelling from Mallapur to ECIL, Rampally by auto Taxi, along with other Plot Owners.
Hence it is requested to general public that whoever found the above said Sale Deed Documents may contact to the undersigned Address and it is cautioned to all that not to deal any kind of transactions with false unknown persons, who are illegally possessing the above said lost original sale Deed Documents and whoever dealing except with my client are at their own risk and loss and also prosecuted legally. Alsowho ever found or in possession above said Sale deed document it is advised to the undersigned who ever found or in possession and suitably rewarded.
Hence who ever having any legal right, interest or claim and having any objections over the above said "Scheduled Property" may raise their objections and contact along with their Legal Title Deeds, if any, to the undersigned address, within 07 days from this date.

DEPA GAYATHRI REDDY
ADVOCATE
CELL No: 7386612288
OFF: H.NO. 5-13-51, Indiranagar, Meerpet, Kapra circle, Uppal (M), M.M Dist., HYD., T.S.
Enroll. No. T.S/622/2022

PUBLIC NOTICE

It is hereby informed to general public and to all the persons who are relating to the below "Schedule Property" that my Client SRI. DAMERLA VENKATA RAMANA VIJITH S/O LATE DAMERLA VENKAT RATNAM, Age: 29 Years, Occ: Employee, R/o 30-276/13/25, P.B.Nagar, Old Safilguda, Ramakrishnapuram, Hyd, T.S-500056, (Cell No.8686898914) and 2 others are the absolute owners of all that the piece and parcel of the Plot Bearing No. 32, in Sy.No.389/2, admeasuring 300 yards, Situated at Rampally Village, Kapra (M), Medchal-Malkajgiri dist., Telangana, and is bounded by:- NORTH : 30'-0" WIDE ROAD, SOUTH : Plot No.3, EAST : Plot No.31, WEST : 25'-0" WIDE ROAD, (Here in after called as "Scheduled property") purchased by LATE DAMERLA VENKAT RATNAM S/O LATE SEETHA RAMAIAH, during his life time from KANDAKATLA ACHIREDDY S/O RAJI REDDY, VIDE SALE DEED DOCUMENT NO. 652/1984, DT. 09-02-1983, registered at SRO-Medchal. Whereas DAMERLA VENKAT RATNAM S/O LATE SEETHA RAMAIAH, was retired Employee, died on 02-02-1999, leaving behind his wife, Son and Daughter as his Legal Heirs.
That my client lost and misplaced the above Said related Schedule Property Documents i.e SALE DEED DOCUMENT NO. 652/1984, DT. 09-02-1983, registered at SRO-Medchal, on 05-07-2025 at about 11 A.M, while travelling from Mallapur to ECIL, Rampally by auto Taxi, along with other Plot Owners.
Hence it is requested to general public that whoever found the above said Sale Deed Documents may contact to the undersigned Address and it is cautioned to all that not to deal any kind of transactions with false unknown persons, who are illegally possessing the above said lost original sale Deed Documents and whoever dealing except with my client are at their own risk and loss and also prosecuted legally. Alsowho ever found or in possession above said Sale deed document it is advised to the undersigned who ever found or in possession and suitably rewarded.
Hence who ever having any legal right, interest or claim and having any objections over the above said "Scheduled Property" may raise their objections and contact along with their Legal Title Deeds, if any, to the undersigned address, within 07 days from this date.

DEPA GAYATHRI REDDY
ADVOCATE
CELL No: 7386612288
OFF: H.NO. 5-13-51, Indiranagar, Meerpet, Kapra circle, Uppal (M), M.M Dist., HYD., T.S.
Enroll. No. T.S/622/2022



# జనరల్
STATE & REGIONAL NEWS

## శాసనసభ, శాసనమండలి బడ్జెట్ సమావేశాలు ప్రోరోగ్

### నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర శాసనమండలి, శాసనసభ బడ్జెట్ సమావేశాలను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రోరోగ్ చేశారు. మార్చి 12వ తేదీ నుంచి జరిగిన ఉభయ సభల సమావేశాలను జులై 10వ తేదీ నుంచి అమలు లోకి వచ్చే విధంగా ప్రోరోగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు గవర్నర్ ఉభయ సభల కార్యకలాపాలకు సంబంధించిన నోటిఫికేషన్లను వేర్వేరుగా గురువారం జారీ చేశారు.

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్‌కు మంత్రి జూపల్లి ఆదేశం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. ప్రాణ, ఆస్తి నష్టాలు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ మేరకు మంత్రి జూపల్లి.. కలెక్టర్ వెంకటేష్ దోత్రే తో ఫోన్ లో మాట్లాడారు. జిల్లాలో వర్షాలు భారీగా కురుస్తున్నాయి. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తుంది. కుమ్రం భీం ప్రాజెక్ట్ గేట్లు ఎత్తేశారు ఇదే సమయంలో వర్ష ప్రభావం వల్ల ప్రభావిత ప్రాంతాలు, ప్రత్యేకించి బెజ్జూరు, పెంచికల్ పేట్, దహేగాం మండలాల ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. జనజీవనానికి ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ.. సహాయక చర్యలు చేపట్టామని కలెక్టర్.. మంత్రికి వివరించారు.



## రాజ్యాంగ పద్ధతిలోనే బిసిలకు రిజర్వేషన్‌లు కల్పించాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిసి రిజర్వేషన్లు పెంచకుండా ఎట్టి పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవద్దని బిసి సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌ను బిసి సంక్షేమ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను గురువారం బిసి ప్రతినిధులతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ భేటీ అయ్యారు. రాష్ట్ర కేబినెట్ సమావేశంలో బిసి రిజర్వేషన్ల పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన విధానం ప్రకటించాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఢిల్లీకి అఖిలపక్ష బృందాన్ని తీసుకువెళ్లాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక పద్ధతిన బిసి రిజర్వేషన్ల పెంపు కోసం జిఓ తీసుకురావాలని ఆలోచిస్తున్నదని, కానీ భవిష్యత్తులో న్యాయపరంగా ఈ జిఓకు చిక్కులు ఏర్పడి అమలుకు నోచుకొని పరిస్థితులు వస్తాయన్నారు. బిసి రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి రావాలంటే కచ్చితంగా తమిళనాడు రాష్ట్ర తరహాలోనే తొమ్మిదవ షెడ్యూల్‌లో బిసి రిజర్వేషన్లు అంశాన్ని చేర్చి, బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం పెంచాలని మంత్రికి వివరించారు. మంత్రిని కలిసిన వారిలో బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్ చారి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ కుర్మా, బిసి నాయకులు జాజుల లింగం గౌడ్, బూడిద మల్లి కార్జున్ యాదవ్, పానుగంటి విజయ్ ఉన్నారు.



## నాణ్యత, నమ్మకానికి గుర్తింపుగా ఐఎస్‌ఓ సర్టిఫికేషన్

### ఇస్కీ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఐఎస్‌ఓ అనేది 'ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్' అనే అంతర్జాతీయ ప్రమాణ సంస్థ అని, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థలు, శిక్షణా సంస్థలు, పరిశ్రమలు, ప్రజలకు అందించే సేవలు, ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో ఒక తృతీయ పక్షం ద్వారా ఆడిట్ చేసి నిర్ధారించినపుడే ఐఎస్‌ఓ సర్టిఫికేట్ మంజూరు అవుతుందని హైమ్ ఇంటర్నేషనల్ ఆడిట్ సంస్థ ఆడిటర్ ఎ. శివయ్య తెలిపారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఇస్కీ)లో గురువారం జరిగిన సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక సంస్థకు ఐఎస్‌ఓ సర్టిఫికెట్ ఇవ్వాలంటే, అందులో నాణ్యత, భద్రత, పర్యావరణ పరిరక్షణ, శుభ్రత, సిబ్బంది క్రమశిక్షణ, పరిపాలన వ్యవస్థ, ఆరోగ్య సంరక్షణ మొదలైన అంశాలన్నీ పరిశీలించాల్సి ఉంటుందన్నారు. వాటి ఆధారంగా మాత్రమే సర్టిఫికేట్ మంజూరు జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతానికి క్వాలిటీ మేనేజ్‌మెంట్ కోసం ఐఎస్‌ఓ 9001, పర్యావరణ నిర్వహణ కోసం ఐఎస్‌ఓ 14001, సురక్షిత పనితీరు కోసం ఐఎస్‌ఓ 45001, శక్తి నిర్వహణ కోసం ఐఎస్‌ఓ 50001 వంటి ప్రమాణాల ఆధారంగా సంస్థలను అంచనా వేస్తామని చెప్పారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా గత మూడేళ్లుగా ఈ అన్ని ప్రమాణాల్లో అగ్రస్థానంలో నిలుస్తూ, ఐఎస్‌ఓ గుర్తింపును నిరంతరం పొందుతోందన్నందుకు ఆడిటర్ శివయ్య, రేవతి, కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు బృందాన్ని ఆయన అభినందించారు. రామేశ్వర్ రావు మాట్లాడుతూ ఐఎస్‌ఓ సర్టిఫికేషన్ అనేది నాణ్యతకు అధికారిక గుర్తింపు లాంటిదన్నారు. ఇది వినియోగదారుల నమ్మకాన్ని పెంచడమే కాకుండా, సంస్థ మార్కెట్ పరంపరను కూడా విస్తరించేందుకు దోహదపడుతుందన్నారు. ఇస్కీలో గత నాలుగు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా అభ్యర్థులు శిక్షణ పొందుతూ, అద్భుతమైన ఫ్యాకల్టీ బృందంతో నాణ్యతా సేవలను అందించగలుగుతున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న ఆధునిక సదుపాయాలు, ప్రాంగణంలోని శుభ్రత, ఉద్యోగుల నిబద్ధతతో ఈ గుర్తింపు సాధ్యమైందన్నారు. ఈ సమావేశంలో ఇస్కీ చీఫ్ ఎస్. లక్ష్మి కాంత రావు, డాక్టర్ పి. రాజారావు, మేనేజ్‌మెంట్, టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ జ్యోతి, డాక్టర్ భరత్ పాల్గొన్నారు.

## మానవ ప్రాణానికి నష్టం వాటిల్లినప్పుడు డ్యూటీలో నిర్లక్ష్యం సహించరానిది

### హత్యకేసులో అధికారుల నిర్లక్ష్యంపై 'ఢిల్లీ కోర్టు సీరియస్'

### డిసిపి ర్యాంక్ అధికారికి నోటీస్ జారీ

**న్యూఢిల్లీ :** 2007 హత్య కేసు దర్యాప్తులో 'తీవ్ర ఆందోళనకరమైన పరిస్థితి నెలకొందని' పేర్కొంటూ ఢిల్లీ కోర్టు ఒక డిసిపి ర్యాంక్ పోలీస్ అధికారికి నోటీస్ జారీచేసింది. జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ భర్తి బెనివాల్ మాట్లాడుతూ మానవ ప్రాణనష్టానికి సంబంధించిన కేసులో విధినిర్వహణలో నిర్లక్ష్యాన్ని వహించడాన్ని ఏమాత్రం సహించలేనిదన్నారు. 2007 జులై 30న అనుమానాస్పదంగా, స్పష్టంగా నేరారోపణ చేయబడిన పరిస్థితులలో ఓ యువకుడు (30నుంచి 35ఏళ్ల మధ్య వయసు) మరణించడం నిజంగాదురదృష్టకరం అని, అయినప్పటికీ సంబంధిత పోలీస్ అధికారులచే ఎటువంటి ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయబడలేదు అని కోర్టు తెలిపింది. పోస్ట్‌మార్టమ్ నివేదికలో బాధితుడికి లిగేచర్ మార్క్ ఉందని తేలింది. అతడి మెడచుట్టూ ఉన్నగాయం, తలవెనక భాగంలో ఉన్న బలమైన గాయం నరహత్య మరణమని స్పష్టంగా తెలుస్తోందని, కానీ స్థానిక పోలీసులు కేసును రిజిస్టర్ చేసేందుకు, దర్యాప్తు చేసేందుకు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆ ఉత్తర్వులో పేర్కొంది. జడ్జి మాట్లాడుతూ 'ప్రస్తుత కేసు తీవ్ర ఆందోళకరమైన పరిస్థితిని' వెల్లడిస్తుంది అని అన్నారు. ఈ అత్యంత భయానకమైన హత్య కేసును పరిష్కరించే విషయంలో పోలీస్ యంత్రాంగం పూర్తి ఉదాసీనత, తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రస్ఫుటం చేసిందన్నారు. నమోదైన నలుగురు సాక్షుల వాంగ్మూలం ప్రకారం...మృతుడు అజ్మీర్ గేట్‌లోని మోహన్ హోటల్‌లో ఉద్యోగిగా ఉన్నాడని, ఆయన హోటల్ లోపలి ఆవరణలోనే హత్యకు గురయ్యాడని రికార్డులు వెల్లడిస్తున్నాయన్నారు. నేరాన్ని దాచిపెట్టే ప్రయత్నంలో మృతదేహాన్ని సమీపంలోని డ్రెయిన్(నాలా)కు తరలించినట్లు కూడా రికార్డులో ఉందని, అయితే సాక్షుల వాంగ్మూలాలు సహా తగినంత ఆధారాలు, పోస్ట్‌మార్టమ్ కనుగొన్న ఆధారాలు, సీన్ ఆఫ్ క్రైమ్ ఇన్‌ఫర్మేషన్ ఉన్నా అప్పటి అప్పటి స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) లేదా ప్రస్తుత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని కోర్టు చెప్పింది. కమ్లా మార్కెట్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా అప్పుడు ఉన్నటువంటి రిటైర్డ్ ఏసిపి దినేశ్‌కుమార్ మాట్లాడుతూ తనకు విచారణ రిపోర్ట్ అందిందని, అదే సమయంలో పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించిన అనంతరం ఎఫ్ఐఆర్ నమోదుకు సెంట్రల్ (జిల్లా) డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) అనుమతి కోరానని చెప్పారు.

ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసిన తర్వాత కూడా పోలీసులు పూర్తి రికార్డును సమర్పించకపోవడం ఆందోళన కలిగించే పరిణామేనని, నిందితుడిని కలిసి చర్యలు తీసుకోవడానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని కోర్టు తన అనుమానాలను లేవనెత్తింది. పోలీస్ అధికారుల దర్యాప్తు, ఏసిపి వ్యవహరించిన తీరు, వారి ప్రవర్తన 'చాలా అనుమానాస్పదం'గా ఉంది. ఇది 'ఉద్దేశపూర్వక' నిష్క్రియాత్మకత లేదా దోషులను రక్షించడానికి ఉద్దేశపూర్వకంగా చేసే ప్రయత్నంగాకనిపిస్తుందని తేలిందని కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. కేసు తదుపరి విచారణను ఆగస్టు 2కు వాయిదా వేస్తున్నట్లు కోర్టు తెలిపింది.

## ఉభయ సభలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** శాసనసభ, శాసనమండలి ఉభయ సభలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని, ఇందుకు మీడియా ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు. తెలంగాణ లెజిస్లేటివ్ మీడియా అడ్వయిజరీ నూతన కమిటీ మొదటి సమావేశం హైదరాబాద్‌లోని శాసనసభ భవనంలోని కమిటీహాల్‌లో గురువారం జరిగింది. ఈ సమావేశంలో గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు , లెజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్ వి. నరసింహా చార్యులు,కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి,సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ అందరూ కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్థవంతమైన చర్చల ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలన్నదే అందరి ఉద్దేశమన్నారు. గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని ఎన్నికైన కమిటీని సూచించారు. రానున్న రోజుల్లో శాసన సభ , శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంచి వాతావరణంలో ఉభయ సమావేశాలు జరిగే విధంగా అందరూ కలిసి పని చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

## ఎంపిటిసి స్థానాల పునర్విభజనపై అధికారుల కసరత్తు

### మున్సిపాలిటీల్లో విలీనమైన స్థానాల పెంపుపై దృష్టి

### రాజకీయ పార్టీల నుండి అభ్యంతరాల స్వీకరణలు

### పంచాయతీ ఎన్నికలపై దృష్టి కేంద్రీకరిస్తున్న యంత్రాంగం

### పల్లెల్లో మొదలైన స్థానిక సంస్థల ఎన్నికల చర్చలు

**ప్రజాపక్షం/కొత్తూరు :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణపై అధికార యంత్రాంగం దృష్టి కేంద్రీకరించింది. గ్రామ పంచాయతీ ఎన్నికలతోపాటు ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే కసరత్తులు మొదలు పెట్టారు. మండలాల వారిగా ఇప్పటికే ఓటర్ల జాబితాపై పంచాయతీ కార్యదర్శులతో పాటు రెవిన్యూ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి పకడ్బందీగా ఓటర్ల జాబితారు తయారు చేయాలని ఆదేశాలు సైతం ఇచ్చారు. మున్సిపాలిటీల్లో విలీనం అయిన ఎంపిటిసిల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయడం, గ్రామ పంచాయతీలకు నూతన పాలకవర్గాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా అధికారులు పనులు ముమ్మరం చేశారు. గ్రామ పంచాయతీల్లో కొత్త ఓటర్లను నమోదు చేసుకోవడం, మరణించిన వారి ఓట్లను తొలగించడం, పోలింగ్ బూత్‌ల స్థితి గతులను అధికారులు ఇప్పటికే పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేయడంతో ఆ దిశగా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు పనులు మొదటు పెట్టారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం 62ఎంపిటిసి స్థానాలు ఉండగా అందులో మూడు ఎంపిటిసి స్థానాలు కొత్తూరు మున్సిపాలిటిలో విలీనం అయ్యాయి. మిగిలిన 59ఎంపిటిసి స్థానాలతోపాటు మరికొన్ని ఎంపిటిసి స్థానాలను పునర్విభజన చేసేందుకు మండల పరిషత్ అధికారులు పనులు మొదలు పెట్టారు. రాజకీయ పార్టీ నుండి వచ్చిన అభ్యంతరాలను జూలై12వ తేది నాటికి పూర్తి చేసే తుది జాబితాను ప్రకటించేందుకు అధికార యంత్రాంగం పనులు ముమ్మరం చేసింది. మున్సిపాలిటిలో ఎంపిటిసి స్థానాలు విలీనం కావడంతో వాటి నిజస్వరూపం సైతం కొంత మేరకు మారిందని చెప్పవచ్చు. గ్రామ పంచాయతీల పరిస్థితి సైతం అదే విధంగా ఉందని చెప్పవచ్చును. తగ్గుతున్న ఎంపిటిసి స్థానాలను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఆ దిశగా అధికారులు పనులను చేపట్టారు. మెజార్టీ స్థానాలను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి అధికారులు ప్రణాళిక బద్దంగా పనులు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు రాజకీయ పార్టీల నాయకులు సైతం సానుకూలంగా స్పంధిస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది.

స్థానిక సంస్థల ఎన్నికలపై పల్లెల్లో జోరుగా చర్చలు మొదలయ్యాయి.

షాద్‌నగర్ డివిజన్‌లో ఎంపిటిసి స్థానాలు 62

షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం 62ఎంపిటిని స్థానాలు ఉన్నాయి. కొత్తూరు ఉమ్మడి మండలంలో మొత్తం 18ఎంపిటిసి స్థానాలు మండగా మండలాల విభజన నేపథ్యంలో కొత్తూరు మండలానికి 9ఎంపిటిసి స్థానాలు, నందిగామ మండలానికి 9ఎంపిటిసి స్థానాలను కేటాయించారు. కొత్తూరు మండల కేంద్రాన్ని మున్సిపాలిటిగా ఏర్పాటు చేయడంతో మూడు గ్రామ పంచాయతీలతోపాటు మూడు ఎంపిటిసి స్థానాలను విలీనం చేశారు. దాంతో తొమ్మిది ఎంపిటిసి స్థానాలకు గాను ఆరు ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. నూతనంగా మరికొన్ని ఎంపిటిసి స్థానాలను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో అధికారులు పనులు మొదలు పెట్టారు. ఫరూఖ్‌నగర్ మండలంలో 16ఎంపిటిసి స్థానాలు, కేశంపేటలో 11ఎంపిటిసి స్థానాలు, కొందుర్గులో 8ఎంపిటిసి స్థానాలు, జిల్లేడు చౌదరిగూడలో 9 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. జిల్లేడు చౌదరిగూడతోపాటు కొందుర్గు, కేశంపేట మండలాల్లో సైతం ఎంపిటిసి స్థానాలను పెంచే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. షాద్‌నగర్ మున్సిపాలిటిలో రెండు గ్రామ పంచాయతీలతోపాటు రెండు ఎంపిటిసి స్థానాలను విలీనం చేశారు. దాంతో ఫరూఖ్‌నగర్ మండలంలో పెద్ద గ్రామ పంచయతీలు ఉన్న వాటిలో రెండు ఎంపిటిసి స్థానాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికి స్థానిక సంస్థల ఎన్నికలు, ఎంపిటిసిల పునర్విభజనపై ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. చిన్న ఎంపిటిసి స్థానాలు, చిన్న గ్రామ పంచాయతీలు ఉంటే అభివృద్ధి ఎక్కువగా చేసుకునే అవకాశం ఉంటుందని రాజకీయ పార్టీల నేతలు భావిస్తున్నారు.

**ఎంపిటిసి స్థానాల పెంపుపై దృష్టి కేంద్రీకరిస్తున్నాం**

**– ఎంపిడివో అరుంధతి**

కొత్తూరు మండలంలో ఎంపిటిసి స్థానాలు తక్కువగా ఉన్నాయని, వాటి పెంపు ఆలోచనలు ప్రభుత్వ నిర్ణయం మేరకు కృషి చేస్తున్నామని కొత్తూరు ఎంపిడివో అరుంధతి వివరించారు. స్థానికంగా ఎన్ని ఎంపిటిసి స్థానాలు, ఎన్ని పంచాయతీలు ఉన్నాయనే విషయాలపై నివేధిక జిల్లా ఉన్నతాధికారులకు అంధించామని, త్వరలోనే నిర్ణయం వెలువుతుందని తెలిపారు. మండలంలో ఎన్ని ఎంపిటిసి స్థానాలు ఉండాలనే విషయాలపై జూలై12వ తేదిన వెలువడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం

**ప్రజాపక్షం/కొత్తూరు :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం పాలైన సంఘటన కొత్తూరు మున్సిపాలిటిలోని పాత జాతీయ రహదారిపై బుధవారం అర్థరాత్రి చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ గోపాల కృష్ణ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మహేశ్వరం మండల పరిధిలోని జాండగూడెం గ్రామ మాజీ సర్పంచ్ పరిగి చంద్రశేఖర్‌రెడ్డి (50), నందిగామ మండలం దేవుని మామిడిపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి (45) అనే ఇద్దరు వ్యక్తులు బుధవారం అర్థరాత్రి కారులో జాండగూడెం గ్రామానికి వెళ్తున్న సమయంలో మార్గమద్యం కొత్తూరు మండల కేంద్రంలోని రైల్వే వంతెనపై ఎదురుగా వస్తున్న లారీకారు ఢీకొనడంతో పరిగి చంద్రశేఖర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా దేవుని మామిడిపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యంలో మృతి చెందినట్లు ఎస్ఐ గోపాల కృష్ణ తెలిపారు. మృతుడి సోదరుడు పరిగి మహేందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మంత్రి వివేక్ వెంకట స్వామిని కలిసిన మురళీ గౌడ్

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అవకాశం కల్పించాలని అభ్యర్ధన



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కార్మిక శాఖమంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామిని ఆయన నివాసం గురువారం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుర్రం మురళీ గౌడ్ కలిశారు. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని మంత్రి వివేక్ వెంకటస్వామిని మురళీ గౌడ్ కోరారు. తన బయోడేటాను మంత్రికి అందచేశారు. యూసుఫ్‌గూడ డివిజన్ నుంచి తాను ఒక పర్యాయం కార్పొరేటర్‌గా, తన కుమారుడు సంజయ్ మరో సారి కార్పొరేటర్లుగా ప్రతినిధ్యం వహించామని తెలిపారు. మైనారిటీ, బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల మద్ధతు తనకు ఉందన్నారు. అంతేకాకుండా తన సామాజిక వర్గమైన గౌడ్‌ల ఓట్లు కూడా ఘనసీయంగా ఉన్నాయన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తాను 40 ఏళ్లకు పైగా నివాసం ఉంటున్నానని, స్థానిక ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయని మంత్రి వివేక్‌కు ఆయన వివరించారు. స్థానిక ప్రజలతో ఉన్న ప్రేమ పూర్వకమైన సత్సంబంధాలతో తాను, తన కుమారుడు రెండు పర్యాయాలు కార్పొరేటర్లుగా విజయం సాధించామని చెప్పారు. స్థానికుడినైనా తనకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే విజయం సాధించి, కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానని మంత్రి వివేక్ వెంకట స్వామికి చెప్పానన్నారు. తన విజ్ఞప్తి పట్ల మంత్రి వివేక్ సానుకూలంగా స్పందించారని మురళీ గౌడ్ తెలిపారు.

## కల్తీ కల్లు ఘటనలో..39కి చేరిన బాధితులు

### నీమ్, గాంధీ, ఉస్మానియాలో చికిత్స

### మూడు కల్లు దుకాణాల లైసెన్స్ రద్దు

### నలుగురి అరెస్టు

### మృతులు ఐదుగురు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కూకట్‌పల్లిలో వెలుగు చూసిన కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 39కు చేరింది. వీరిలో నిమ్స్ 31 మంది, గాంధీలో ఆరుగురు, ఉస్మానియాలో ఒకరు, ప్రైయివేట్ ఆసుపత్రిలో మరోకరు చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు.మృతులకు సంబంధించి కెపిహెచ్‌బి పోలీసు స్టేషన్ పరిధిలో మూడు కేసులు నమోదు కాగా కూకట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యింది.ఈ నలుగు మృతదేహాలకు గాంధీ మార్చురిలో పోస్టుమార్టం నిర్వహించారు. మృతులు చాకలి నర్సమ్మ(54), మౌనిక(25), స్వరూప (56), నారాయణ (65), తులసిరామ్ (47)లు ఉన్నారు. బొజ్జయ్య (55), నారాయణమ్మ (60)ల పరిస్థితి విషమంగా ఉంది. కల్తీ కల్లు ఘటనపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు ఆదేశాల మేరకు ఎక్సైజ్ పోలీసులు, శాంతి భద్రతల పోలీసులు పూర్తి నివేధిక తయారు చేసే పనిలో పడ్డారు. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనను రాష్ట్ర ఎక్సైజ్ అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. ఎక్సైజ్ అధికారులు గురువారం ఐదు బృందాలుగా ఏర్పడి కల్తీ కల్లు ఘటనలో బాధితుల వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే కల్లు నమూనాలను రసాయన పరిశీలన కేంద్రాలకు పంపించారు. హెచ్ఎంటి హిల్స్, సర్దార్ పటేల్ నగర్, హైదర్ నగర్ కల్లు దుకాణాల లైసెన్సులు సీజ్ చేశారు. నిర్వాహకులు కల్లులో అల్ఫాజోలమ్ కలుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. నలుగురు నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరిచారు.



## కొల్లూరు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించిన.. ప్రధాన మంత్రి కార్యాలయ డైరెక్టర్ మన్మీత్ కౌర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రధాన మంత్రి కార్యాలయంలో డైరెక్టర్‌గా పని చేస్తున్న మన్మీత్ కౌర్ రెండు రోజుల పాటు హైదరాబాద్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గురువారం జిహెచ్ఎంసి పరిధిలోని పలు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను పరిశీలించారు. డైరెక్టర్ మన్మీత్ కౌర్ కొల్లూరు ఫేస్2లో నిర్మించిన 15,660 గృహాలు, అలాగే దూలనాగపల్లిలో నిర్మించిన 1,544 గృహాలను స్వయంగా సందర్శించారు. ఆమె వెంట జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్, హౌసింగ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. పరిశీలన సందర్భంగా లబ్ధిదారులతో ప్రత్యక్షంగా ముఖాముఖీ చర్చించారు. వారికి అందుతున్న వసతులు, విద్య, వైద్య సేవలు, ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలను తెలుసుకున్నారు. కొల్లూరులో అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలలు, హెల్త్ సెంటర్లు గురించి లబ్ధిదారుల అభిప్రాయాలు స్వీకరించారు. న్యూఢిల్లీ నుండి హైదరాబాద్‌కు వచ్చిన డైరెక్టర్‌కు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె. ఇలాంబర్తి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హౌసింగ్ ఎండి.గౌతమ్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

## బిసి గురుకులాల్లో 10 శాతం సీట్లు పెంచాలి

### ప్రతి పాఠశాలలో అదనపు సెక్షన్‌లు ఏర్పాటు చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసిన..ఎంపి, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిసి గురుకుల పాఠశాలల పిల్లలకు సీట్లు కావాలని వందల సంఖ్యలో ప్రతిరోజు తల్లిదండ్రులు పిల్లలను వెంట పెట్టుకొని తెలుగు సంక్షేమ భవన్‌కు తిరుగుతున్నారని రాజ్యసభ సభ్యులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు బిసి గురుకుల పాఠశాల సీట్లను పెంచాలని కోరుతూ ఆర్. కృష్ణయ్య గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖరాశారు. ఆదిలాబాద్, మంచిర్యాల, 100 గద్వాల, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, ఖమ్మం, గద్వాల్ అనేక ప్రాంతాల నుండి వందల కిలోమీటర్ల దూరం నుంచి, తమ పిల్లల భవిష్యత్తు కోసం, అష్ట కష్టాలు పడుతూ, కార్యాలయాల చుట్టూ అధికారులకు వేడుకుంటున్నారని ఆర్.కృష్ణయ్య లేఖలో పేర్కొన్నారు. సీట్లు లభించకపోవడంతో నిరాశతో వెనుతిరిగి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి గురుకుల సీట్లకు పెద్ద ఎత్తున డిమాండ్ ఉన్నందున ప్రస్తుతం ఉన్న బిసి గురుకులాల్లో 10 శాతం సీట్లు పెంచాలని, ప్రతి పాఠశాలలో అదనపు సెక్షన్‌లు ప్రారంభించాలని, మరో 100 బిసి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో కోరారు. పెద్ద ఎత్తున డిమాండ్ ఉన్నందున ప్రతి పాఠశాలలో అదనపు సెక్షన్‌లు ప్రారంభించాలన్నారు. చాలా వరకు గురుకులాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, వాటికి సొంత భవనాలు నిర్మించాలన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందజేయడమే లక్ష్యం

**ప్రజాపక్షం/షాబాద్ :** షాబాద్ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ మధుసుదన్ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందరికి అందేవిధంగా చూస్తామని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే మండల పరిషత్ కార్యలయంలో ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల అభివృద్ధి అధికారిణి అపర్ణకు చెప్పారు. అధికారులందరూ సమయ పాలన పాటించి ప్రజలకు సేవలందించాలన్నారు. అనంతరం ఎంపిడిఓ అపర్ణ, ఎంపిఒ శ్రీనివాస్, మలేష్‌లు మండల ప్రత్యేక అధికారికి సన్మానించారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఎంఇఒ ఆఫీస్‌కు తాళం



**ఇబ్రహీంపట్నం :** పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎంఇఒ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి కార్యాలయానికి తాళం వేసిన సంఘటన గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజన కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో భోజనం బిల్లులు విడుదల కాక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే బిల్లులు చెల్లించి కార్మికులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కారించకుంటే కార్మికుల సమక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## నాణ్యతతో అభివృద్ధి పనులు పూర్తి

కార్పోరేటర్ ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి



**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గడ్డిఅన్నారం డివిజన్ కార్పోరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం డివిజన్ పరిధిలోని శ్రీనగర్‌కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసిరోడ్డు పనులను కార్పొరేటర్ బద్దం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ఈ సిసి రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వర్షాకాలంలో రోడ్ల పై నీరు నిల్వ ఉండకుండా తగిన డ్రైనేజీ వ్యవస్థను కూడా మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎఇ రూప, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, కాలనీ ప్రతినిధులు ఆనంద్, శ్రీనివాస్, జితేందర్, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

## తప్పుల్లేకుండా ఓటర్ల జాబితా సిద్ధం

షాద్‌నగర్ ఆర్‌డిఓ ఎన్ఆర్.సరిత



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా సిద్ధం చేసేందుకు బిఎల్‌ఓలు కృషి చేయాలని షాద్‌నగర్ ఆర్‌డిఓ ఎన్ఆర్.సరిత సూచించారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బిఎల్‌ఓలకు ఎన్నికలకు సంబంధించిన అంశాలను, ఓటర్ల జాబితాపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ సరిత మాట్లాడుతూ ఓటరు నమోదుకు సంబంధించిన అంశాలు, ఓటరు జాబితాలో తప్పుల సవరణపై బిఎల్‌ఓలు పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఓటరు ఒక ప్రాంతం నుండి మరోప్రాంతానికి ఓటును మార్చుకునేందుకు, ఓటర్ జాబితాలో పేర్లు లేనివారిని గుర్తించి తొలగించడం వంటి విషయాలపై బిఎల్‌ఓలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ బిఎల్‌ఓలు ప్రణాళిక బద్ధంగా పనులు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి, డిస్టిక్ పారెస్ట్ ఆఫీసర్, డిఎల్‌ఎంటి ఇమాన్యుల్, ఎన్నికల డిటి బాలవర్ధన్, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్‌సింగ్, ఆర్ఐ రోజా, డిల్లీ ట్రైనర్ పోలే నరేందర్, సూపర్ వైజర్లు, బిఎల్‌ఓలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారంలో విఫలం




**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** రైతుల సమస్యలు పరిష్కరించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి విమర్శించారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఎడిఎ కార్యాలయంలో రైతులకు వ్యవసాయ గుర్తింపు కార్డుల నమోదు జాభితాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ గుర్తుంపు కార్డుల కోసం రైతులు పడిగాపులు పడుతున్న ప్రభుత్వం పటించుకోవటం లేదని మండిపడ్డారు. రైతులకు వ్యవసాయ గుర్తింపు కార్డుల కోసం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిలుక బుగ్గరాములు, నిట్టు జగదిష్, ఏనగు సుధాకర్‌రెడ్డి, బూడిద నర్సింహ్మరెడ్డి,మైసయ్య,గోపాల్ పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి



**ప్రజాపక్షం/శంషాబాద్:** గ్రామీణ ప్రాంత ప్రజలకు సరసమైన ధరలకు క్వాలిటీ వస్త్రాలు అందించాలన్న సదుద్దేశంతో మధురానగర్‌లో మమ్మీ డాడీ షోరూమ్ ప్రారంభం చేయడం అభినందనీయమని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ గుప్త అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సైఫుద్దీన్ మమ్మీ డాడీ మెన్స్ అండ్ కిడ్స్ వేర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ గుప్త మాట్లాడుతూ నాణ్యమైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో శైఫుద్దీన్, రఫీ, ఖాసీం,ఫారుక్, ఇర్ఫాన్, ఖాదర్, రాజ్ కుమార్, మహేశ్, అజ్మీర్, సమీర్, బిలాల్, ముజీబ్, అరిఫ్, గౌస్, ముస్తఫా, జాకీర్, నజీర్, సాదిక్, అమీర్, రోహిత్, ముకేష్, సుబ్బయ్య, బాబ్జి, బలరాం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యను కలిసిన సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** హయత్ నగర్ సర్కిల్ జిహెచ్ఎంసి సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య జన్మదినం సందర్భంగా గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో తిప్పర్తి యాదయ్య మున్సిపల్ ఉద్యోగుల జెఏసి చైర్మన్‌గా పనిచేసి ఉద్యమంలో కీలకంగా పనిచేశారని రవీంద్ర చారి గుర్తు చేశారు. ఆయన వెంట మున్సిపల్ కార్మిక నాయకులు ఆంజనేయులు, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# బల్దియా కార్యాలయాల్లో మీడియాపై ఆంక్షలు..?

స్థాయిసంఘం సమావేశంలో తీర్మానం
సర్కిల్, జోనల్ కార్యాలయాల్లో మీడియా ప్రవేశం పూర్తిగా నిషేధం
ప్రధాన కార్యాలయంలో సిపిఆర్ఓ కార్యాలయానికే పరిమితం
మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయం
రెండు మూడు రోజుల్లో సర్క్యులర్ విడుదలకు అధికారులకు ఆదేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇళ్లను తగలబెట్టినట్లు ఉంది ఘనత వహించిన బల్దియా తీరు. కొంతమంది స్థానిక పాత్రికేయును బూచిగా చూపించి మొత్తం మీడియా వ్యవస్థపైనే ఆంక్షలు విధించేందుకు స్థాయిసంఘం సభ్యులు ఘనమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ప్రతి వ్యవస్థలో మంచి చేడులు ఉంటాయి. వాటిని ఎదుర్కునేందుకు రాజ్యాంగం ద్వారా వచ్చిన చట్టాలు ఉన్నాయి. చట్టపరంగా ఏవరిపైనైనా చర్యలు తీసుకునేందుకు అస్కారం ఉంది. అంతేకానీ ఏకంగా మొత్తం మీడియా వ్యవస్థనే తప్పు పట్టే విధంగా స్థాయిసంఘంలో నిర్ణయం తీసుకోవడం ఘనత వహించిన బల్దియాకే చెందుతుంది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం జరిగిన స్థాయిసంఘం సమావేశంలో మీడియాపై ఆంక్షలు విధించాలని మహానగర పాలక సంస్థ(జిహెచ్ఎంసి) నిర్ణయించినట్లు విశ్వసనీయంగా సమాచారం. అందుకు సంబంధించి కొంతమంది సభ్యులు తీర్మానం ప్రవేశపెట్టగా సమావేశంలో ఇతర సభ్యులు పాల్గొని చర్చించారు. జిహెచ్ఎంసి సర్కిల్, జోనల్ కార్యాలయాలతో పాటు ప్రధాన కార్యాలయంలో సైతం మీడియా ఆంక్షలపై చర్చించారు. కొంతమంది స్థానిక రిపోర్టర్లు టౌన్ ప్లానింగ్ అధికారులను బెదిరింపులతో పాటు వేధింపులకు గురిచేస్తున్నట్లు స్థాయిసంఘంలో పేర్కొన్నారు. ఇదే అంశంపై గత 15 రోజుల క్రితం సెంట్రల్ జోన్ డిసిపికి ఖైరతాబాద్ టౌన్ ప్లానింగ్‌కి చెందిన అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఫిర్యాదు చేసినట్లు సభ్యులు సమావేశంలో తెలిపారు. ఈ నేపథ్యంలో సర్కిల్, జోనల్ కార్యాలయాల్లో మీడియాకి పూర్తిగా అనుమతించవద్దు అని నిర్ణయించారు. సర్కిల్, జోనల్ కార్యాలయాల నుంచి వారానికో సారి ప్రెస్ రిలీజ్ మాత్రమే ఇచ్చేందుకు నిర్ణయించినట్లు సమాచారం. అలాగే ప్రధాన కార్యాలయంలో మాత్రం చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (సిపిఆర్ఓ) కార్యాలయం వరకు మాత్రమే మీడియాని అనుమతించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి రెండు మూడు రోజుల్లో సర్క్యులర్ విడుదల చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. కాగా ఎక్కడో జరిగిన ఒకటి, రెండు సంఘటలపై మొత్తం మీడియాపై ఆంక్షలు విధించే నిర్ణయం తీసుకోవడం సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అంతేకాని ఇలా ఆంక్షలు విధించడం రాజ్యాంగ విరుద్ధమని పలువురు సీనియర్ రాజకీయ, ప్రజాసంఘాల నేతలు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

## 3వ బెటాలియన్ సమస్యలు పరిష్కరిస్తా

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ఆక్టోపస్ విభాగంలో 3వ బెటాలియన్ పోలీసులకు రోడ్డు సౌకర్యం ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పోలీసులుకు హామీ ఇచ్చారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని వినోభా నగర్‌లో ఆక్టోఫస్ పోలీస్ విభాగంలో ఉన్నా 3వ బెటాలీయన్ ఆఫిసర్ కమాండేంట్‌ను ఎమ్మెల్యే సందర్శించారు. పోలీసుల గౌరవందనం పొంది అనంతరం నాగన్‌పల్లి మేయిన్ రోడ్డు నుండి ఆఫిసర్ కార్యాలయం వరకు నూతన రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసులే కీలక పాత్ర పోసిస్తారని అన్నారు. విధులు నిర్వహించే పోలీసులకు కనీస సౌకర్యాలు కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ఆక్టోఫస్ 3వ బెటాలియన్ పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తానన్నారు. నాగన్‌పల్లి రోడ్డు నుండి 3వ బెటాలియన్ కార్యాలయం వరకు ఎచ్ఎండిఎ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు, రోడ్డుకు ఇరువైపుల బ్యూటిఫికేషన్ పనులను పూర్తి చేయిస్తానని హామీఇచ్చారు. త్వరలో రోడ్డు పనులు ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఆక్టోఫస్ 3వ బెటాలియన్ ఆఫిసర్ కమాండేంట్ ఎస్‌డి జమీల్ పాష, మున్సిఫల్ కమిషనర్ సత్యనారయాణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, పాండురంగారెడ్డి, బిమహీపాల్ పాల్గొన్నారు.

## ఇవిఎం గోదాము పరిశీలన

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** రాజేంద్రనగర్‌లోని ఇవిఎం గోడౌన్‌ను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి సందర్శించారు. గురువారం రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ ఈవీఎం గోడౌన్స్ నందు భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని గదులను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భాంగా సిఇఒ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇవిఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పునర్విభజనలో భాగంగా భవిష్యత్తులో జిల్లాలో నియోజకవర్గాల సంఖ్య పెరగనున్నందున ఇవిఎంలు భద్ర పరిచేందుకు అదనపు భవనం నిర్మించాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులు సీఈవో, కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో రాజేందర్‌నగర్ ఆర్డీఓ వెంకట్‌రెడ్డి, తహసీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జ్ బొమ్మ రాములు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మీడియాపై దాడులు ఉపేక్షించేది లేదు

తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థల చైర్మెన్ వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** మీడియాపై దాడులు చేస్తే ప్రభుత్వం ఉపేక్షించదని ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని సాయిరాజా పంక్షన్ హాల్‌లో ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ అనే అంశంపై రౌండ్ టేండ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పదేళ్ళు అధికారంలో ఉన్న నేతలు మీడియాను పూర్తిగా అణచివేశారని, వారికి వ్యతిరేకంగా వార్తలు రాస్తే వారిపై దాడులు చేసేందుకు యత్నిస్తున్నారని వివరించారు. నిరంతరం వార్తల ద్వారా ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్న జర్నలిస్టులకు, మీడియా సంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేష్ గుప్తా, రాజావరప్రసాద్, పినపాక ప్రభాకర్, రఘునాయక్, ఎన్.రాజు, సామాజిక వేత్త గంగిరెడ్డి, చెంది మహేందర్‌రెడ్డి, దొడ్డి శ్రీనివాస్, శ్రీనునాయక్, ఈశ్వర్‌లతోపాటు పలువురు జర్నలిస్టులు, ప్రజా సంఘాల నేతలు, బిసి సేన నేతలు పాల్గొన్నారు.

## భద్రతా నియమాలు తప్పనిసరి

హైదరాబాద్ డిటిసి కుమారి ఆఫ్రిన్ సిద్దికి

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగ పాటించాలని డిటిసి కుమారి ఆఫ్రిన్ సిద్దికి తెలిపారు. గురువారం రవాణా శాఖ ఆద్వర్యంలో మల్లేపల్లి గవర్నమెంట్ ఐటిఐ లో రహదారి భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డిటిసి కుమారి ఆఫ్రిన్ సిద్దికి,ఆర్‌టిఓ ఎం పురుషోత్తమ్ రెడ్డి, మల్లేపల్లి గవర్నమెంట్ ఐటిసి ప్రిన్సిపల్ శైలజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిటిసి కుమారి ఆఫ్రిన్ సిద్దికి మాట్లుడుతూ రోడ్ సేఫ్టీ క్లబ్ ను ఏర్పాటు చేయాలని యజమాన్యాన్ని కోరారు. మోటార్ సైకిల్ నడిపేటప్పుడు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, మైనర్లకు వాహనం ఇవ్వరాదని, లేని యెడల చట్ట ప్రకారం వారి తల్లి తండ్రులు కూడా శిక్షార్హులని వివరించారు. తెలంగాణ ను ప్రమాద రహిత తెలంగాణ చేయాలని ఆయన ఆకాంక్షించారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు తీసుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో టిఒలు శ్రీనివాస్, కృష్ణ యాదవ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## చేపల ఉత్పత్తి పెంచడమే లక్ష్యం




రంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికారి పూర్ణిమ

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** జిల్లాలో చేపల ఉత్పత్తి పెంచడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని రంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికారి బి.పూర్ణిమ అన్నారు. గురువారం జాతీయ మత్స్య రైతు దినోత్సవం సందర్భంగా కొంగర కలాన్ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమీకృత కలెక్టరేట్ సముదాయంలోని మత్స్యశాఖ అధికారి కార్యాలయము జిల్లా మత్స్యశాఖ రైతులు, కుల పెద్దలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో సభ్యులు తమ యొక్క సంఘాలలో జరుపుకొను విధివిధానాల గురించి, చేపలు పెంపకం పట్టుబడి మార్కెటింగ్ మొదలైన విషయాల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఫిషరీస్ అధికారి పూర్ణిమ మాట్లాడుతూ ప్రభుత్వపరంగా వచ్చే ఫలాలను మత్స్యకారులకు అందిస్తున్నామన్నారు. చేపల పెంపకం చేపట్టేందుకు రైతులు ముందుకురావాలని, మత్స్య సంపద యోజన పథకం కింద రైతులు తమ కమతాల్లో చేపల చెరువులు ఏర్పాటు చేసుకోవచ్చునని వివరించారు. సమావేశంలో జిల్లా సంబంధించిన గోరింకల నరసింహా, దూస వెంకటేశం, సతీష్, నీరటి అశోక్ పాల్గొన్నారు.

# ఆధ్మాత్మిక చింతనతో మనస్సుకు ప్రశాంతత

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు





**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ఆధ్మాతిక చింతనతోనే మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ఆధ్యాత్మిక విషయాలను పూర్తిగా విస్మరిస్తున్నారని, దాంతో మనస్సుల మధ్య దూరాలు పెరగడంతోపాటు అనేకరకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయని వివరించారు. వాటన్నింటిని దూరం చేయాలంటే ప్రతి ఒక్కరు ఆధ్మాత్మిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌లనుఅభినంధించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లతా శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, మాజీ కౌన్సిలర్ విజయ్‌కుమార్‌రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్, శ్రీశైలం, సాయివంశీ,భగవాన్ దాసు, మాణిక్యంతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

**సరూర్‌నగర్ :** గురుపౌర్ణమి వేడుకలె పలు ఆలయా ల్లో కన్నుల పండువగా జరిగాయి. తెల్లవారు జాము నుంచే ఆలయాలు భక్తుల కిటకిటలాడిపోయాయి. మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్‌కెపురంలోని అల్కాపురి సాయి బాబా మందిరంలో మాజీ కార్పోరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, సురేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**దిల్‌షుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయంలో :** దిల్‌షుఖ్ నగర్ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఆయన కమిటీ చైర్మన్ శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం భక్తి శ్రద్దలతో వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యధర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్త దంపతులు, కార్పోరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ కార్పోరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొని సాయినాధున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు వనం యాదయ్య, మాజీ చైర్మన్ గుండా మల్లయ్య, డివిజన్ బిజేపి అధ్యక్షులు దాసరి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎల్‌బి నగర్ :** గురు పౌర్ణమి సందర్భంగా వనస్థలిపురం లోని గణేష్ టెంపుల్ వద్ద వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు ఉచితంగా చీరలను వనస్థలి పురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సుజీత్‌రెడ్డి, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

**హయత్ నగర్‌లో...** హయత్ నగర్ డివిజన్‌లోని కమలా నగర్ రామాలయంంలో గురుపౌర్ణమి వేడుకల్లో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీవాసులు టివి రావు, సుబ్బరావు, లక్ష్మణస్వామి, దివాకర్, గణేష్, జగదీష్ పాల్గొన్నారు.

**బిఎన్‌రెడ్డి నగర్‌లో...** బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని బాలాజీ నగర్‌లోని సాయిబాబ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ముడుపు సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు జరిపారు. కార్యక్రమంలో కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనిల్ చౌదరి, సుమన్‌గౌడ్, రాఘవేంద్ర రావు పాల్గొన్నారు.

**ఫరూఖ్‌నగర్:** భక్తిశ్రద్దలతో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సాయిబాబా ఆలయంలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ గురుపౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సాయిబాబా అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గురు పౌర్ణమి వేడుకలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందన్నారు. దేవాలయం ఆవరణలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీవైస్ చైర్మెన్ ఈట గణేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ ఎంఎస్ నటరాజన్, మాజీ కౌన్సిలర్లు అనంతయ్య, వెంకట్రాంరెడ్డి, నాయకులు పెంటనోళ్ల యాదగిరి, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, నంద కిశోర్, భీమయ్య, శేఖర్‌గౌడ్, ఎస్పీ శివ, వెంకటేష్ గుప్తా, నార్ల శ్రీనివాస్, శేషసాయి సేవా సమితి ట్రస్ అధ్యక్షుడు డాక్టర్ విజయకుమార్‌తో పాటు సభ్యులు పాల్గొన్నారు.









## సిసి రోడ్డు పనులు ప్రారంభం



ప్రజాపక్షం/మల్కాజిగిరి : జాప్యం లేకుండా సిసి రోడ్డు పనులు నిర్ణీత సమయానికి ముగించాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు.
డివిజన్‌లోని రాంబ్రహ్మం నగర్‌లో రూ.8 లక్షల వ్యయం తో చేపట్టిన సిసి రోడ్డు పనులను జిహెచ్ ఎంసి మల్కాజిగిరి సర్కిల్ ఎఇ నవీన్, బిజెపి శ్రేణులు నందు యాదవ్, బాబాన్ సింగ్, వేణు, కాలనీవాసు లు కృష్ణారెడ్డి, లుకేష్, నాగేందర్, యశ్వంత్ తదితరులతో కల్సి గురువారం ప్రారంభించారు.

## అనంతగిరి పద్మనాభ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన స్పీకర్



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి: వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతగిరి గుట్టలో శ్రీఅనంతపద్మనాభ స్వామి దేవాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా అనంత పద్మనాభ స్వామి చిన్న జాతర, పెరుగు బసంతంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట శాసన సభాపతి స్పీకర్ ప్రసాద్‌కుమార్.
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, కిషన్‌నాయక్, శ్రీను ముదిరాజు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సిపిఐ రాష్ట్ర మహాసభలకు విరాళాల సేకరణ

ప్రజాపక్షం/మల్కాజిగిరి: కుత్బుల్లాపూర్‌లో ఆగస్టులో జరుగనున్న సిపిఐ పార్టీ రాష్ట్ర 4వ మహాసభల కోసం పార్టీ మల్కాజిగిరి మండల కమిటి ఆధ్వర్యంలో గురువారం విరాళాల సేకరణ చేసారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు సిహెచ్ దశరథ్, మల్కాజిగిరి మండల కార్యదర్శి టి.యాదయ్య గౌడ్, సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు, బి.యాదగిరి, ఎస్.కె అజీజ్ తదితరులు ఇంటింటికి తిరుగుతూ స్థానిక కాంగ్రెస్ నేత భువనగిరి సురేష్ యాదవ్, బిఆర్ఎస్ నేత ఎకె మురుగేష్‌లను కలవగా తాము ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు.



## పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య భద్రతా కిట్ల పంపిణీ

ప్రజాపక్షం/మల్కాజిగిరి:నిత్యం తెల్లవారు జామునుండే పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న పారిశుద్ధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ఈస్ట్ ఆనంద్‌బాగ్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన కార్మికులకు ఆరోగ్య భద్రతా కిట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలకు తెగించి సేవలందించారని, వారి పట్ల సమాజం విశ్వసనీయతతో ఉండాలన్నారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్య సిబ్బందికి సహకరిస్తూ బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్‌ఎంసి మల్కాజిగిరి సర్కిల్ ఎఎంహెచ్ఒ డా.కె.మంజుల మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లల్లోంచి వచ్చే చెత్తను విధిగా స్వచ్ఛఆటోల వారికి మాత్రమే ఇవ్వాలి తప్ప బహిరంగ ప్రదేశాల్లో పడేయవద్దన్నారు. పారిశుద్ధ్య సూపర్‌వైజర్ చింత శ్రీనివాస్, జవాన్లు రాములు, ఎల్లయ్య, కాంగ్రెస్‌కు చెందిన బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, కిషోర్, రాహుల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విద్యార్థులకు బ్యాగులు అందజేత

ప్రజాపక్షం/నాగారం: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురుపూర్ణిమ, మాజీ వార్డు సభ్యులు గౌరక్క సత్యంసాగర్ పుట్టిన రోజు సందర్భంగా 350 బ్యాగులను మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఉపాధ్యాయులకు గురుపూర్ణిమ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు బ్యాగులను అందజేయడం అభినందనీయమని మాజీ కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

ప్రజాపక్షం/దోమ :పరిగి పోలీస్‌స్టేషన్లో 2015లో హత్యాయత్నం క్రింద కేసు నమోదు కేసులో ముగ్గురు నిందులుకుల వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శ్రీనివాస్‌రెడ్డి రోజు సెక్షన్ 302 హత్య లో నిందుతులకు ఒక్కొకరికి జీవిత ఖైదు , 3000 రూపాయల జరిమానా 307 హత్యాయత్నం 34 లో నిందితులకు ఒక్కరికి 7సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 2000రూపాయల జరిమానా ,చెల్లించని పక్షంలో మరో 6నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించవలసిన ఉంటుంది. తెలిపారు. పరిగి మండలంలోని బొంపల్లి గ్రామస్తుడైన మనసులు పెట్టుకొని 1 ముద్దం గోపాల కృష్ణయ్య, అంజిలయ్య, నరసమ్మలు , శ్రీనివాస్ భుమి విషయంలో గోడవ పడి ముద్దం శ్రీనివాస ను కర్రలో కొట్టడంతో అక్కడికక్కడే చనిపోపోయాడు అని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది . శిక్షపడిన వారు మద్దం కృష్ణయ్య, అంజిలయ్య, నరసమ్మ దోమ మండలం బొంపల్లి గ్రామం అని తెలిపారు. ఈ తీర్పు నేరస్తులకు ఒక హెచ్చరికగా నిలుస్తుందని ,నేరాలకు పాల్పడిన వారికి శిక్షతప్పదని ఈ తీర్పు చేస్తుందని పేర్కొన్నారు.



## జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు

ప్రజాపక్షం/దుండిగల్ : దుండిగల్ మున్సిపల్ అధికారుల అండవుంటే అక్రమ నిర్మాణాలకు కొదవలేదు అన్నట్లుగా ఉంది మున్సిపల్ అధికారుల తీరు. దుండిగల్ మున్సిపాలిటీలో అనుమతిలేని షెడ్లు జోరుగా నిర్మిస్తున్నా మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడడంలేదన ఆరోపణలు వస్తున్నాయి. మున్సిపల్ పరిధిలోని బోరంపేట్ సింహపురి కాలనీ, ఓ భారీ షడ్లు, శిఖర స్కూల్ వద్ద భారీ షెడ్ నిర్మాణం, బోరంపేట్ బంగారు మైసమ్మ గుడి వద్ద భారీ షెడ్లు నిర్మిస్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. కింది స్థాయి సిబ్బంది చేతివాటం, ఉన్నతాధికారుల ఉదాసీన వైఖరితోనే అక్రమనిర్మాణాలు, భారీ షెడ్లు నిర్మిస్తున్నా దుండిగల్ మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడడంలేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. దుండిగల్ మున్సిపాలిటీలో పూర్తిస్థాయి అధికారి ఉన్నా అక్రమ నిర్మాణాలు ఆగడం లేదు కింది స్థాయి సిబ్బంది చెప్పిందే వేదం అన్నట్లుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

## జాతీయ రహదారులపై
# పారిశుద్ధ్య పనులు చేయించొద్దు

### ఎఐటియుసి సీనియర్ నేత కె.ఏసురత్నం



ప్రజాపక్షం/హైదరాబాద్ : జిహెచ్‌ఎంసి పరిధిలో జాతీయ రహదారులలో సెంటర్ డివైడర్ లలో కార్మికులతో పని చేయించ వద్దని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసురత్నం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి అన్నారు. జిహెచ్‌ఎంసి అదనపు కమిషనర్ (ఆరోగ్యం పారిశుద్ధ్యం) సి.ఎన్. రఘుప్రసాద్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఏసురత్నం మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు జాతీయ రహదారులలో సెంటర్ డివైడర్లు ఉన్న ప్రాంతాల్లో కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నారని అన్నారు. కార్మికులకు ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వాహనాలు అతివేగంతో రావడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నారయన్నారు. ఎలాంటి భద్రత పాటించకుండా కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఏసురత్నం మండిపడ్డారు. కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులే వహించాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో పారిశుద్ధ్య కార్మికులకు 15 క్యాజువల్ లీవులు సర్క్యులర్ ఇవ్వడం జరిగిందన్నారు. కార్మికులకు క్యాజువల్ లీవులు వచ్చే విధంగా పేస్ స్కానింగ్ యాప్‌లో ఆప్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## జిహెచ్‌ఎంసిలో శృతిమించిన ఆపరేటర్ల తీరు

### శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ లాగిన్ తెరిచేందుకు ప్రయత్నం
### అప్రమత్తమైన జోనల్ కమిషనర్
### కంప్యూటర్ ఆపరేటర్ తొలగింపు

ప్రజాపక్షం/జిహెచ్‌ఎంసి: జిహెచ్‌ఎంసిలో కంప్యూటర్ ఆపరేటర్ల ఆగడాలు శృతిమించిపోతున్నాయి. అధికారుల లాగిన్‌లతో అక్రమాలకు పాల్పడుతున్నారు.
అధికారులు సైతం కంప్యూటర్ ఆపరేటర్లపై ఆధారపడటంతో వారికి ఇష్టారాజ్యంగా మారింది. శేరిలింగంపల్లి ఆపరేటర్ అభిలాష్ ఏకంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడ్ లాగిన్ తెరిచేందుకు ప్రయత్నించారు. జోనల్ కమిషనర్‌కు ఓటిపి వెళ్లడంతో ఆయన అప్రమత్తమయ్యారు. ఉదయం ఈ అంశంపై జోనల్ కమిషనర్ ఆరా తీసినట్లు తెలిసింది. విచారణ అనంతరం అభిలాష్‌గా గుర్తించారు. అభిలాష్‌ను సర్వీస్ నుండి తొలగించారు.
ఒక జోన్ పరిధిలో ఒక ఎసిపి, టిపిఎస్‌ల లాగిన్‌లు ఉపయోగిస్తూనట్లు గుర్తించారు. గతంలో ఇతర జోన్ నుండి బదిలీ పై వచ్చి పాత జోన్ పరిధి లాగిన్‌లను వాడుతున్న ఆపరేటర్లు జోన్‌లలో భారీగా బయటపడుతున్నాయి. ఇలా కంప్యూటర్ ఆపరేటర్ల తీరుపై జిహెచ్‌ఎంసిలో ఆరోపణలతో పాటు అనుమానాలు నెలకొన్నాయి.



## పెన్షన్లు మంజూరు చేయించాలి

ప్రజాపక్షం/మల్కాజిగిరి : వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్షన్లతో పాటు అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించాలని మల్కాజిగిరి వికలాంగుల హక్కుల సమితి అధ్యక్షులు వినయ్ కమార్ కోరారు. ఈ మేరకు ఆయన లక్ష్మణ్, రాంచందర్, సురేష్‌కుమార్, మధుసుధనర్‌రెడ్డి, సాయి కుమార్‌లతో కల్సి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డికి గురువారం వినతిపత్రం సమర్పించారు.



## ప్రమాదాల నివారణకు సమన్వయంతో పని చేయాలి : అదనపు కలెక్టర్

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు చిన్న చిన్న సమస్యలను సమయానికి పరిష్కరించటం ఎంతో ముఖ్యమని జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అన్నారు. గురువారం కలెక్టరేట్ మిని మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా కమిటి సమావేశానికి ఆమె జిల్లా రోడ్డు భద్రతా కమిటి చైర్మన్ హోదాలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాల్లో రోడ్ల మరమ్మత్తు పనులు, అవసరమైన రోడ్ల వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెల్సుకొన్నారు. ప్రమాదాలకు దారి తీసే విధంగా ఉండే విద్యుత్ స్థంభాలను మరో చోటకి మార్చాలన్నారు. ఫుట్‌పాత్‌ల కబ్జా, దురాక్రమణలను తొలగించాలని, ఎక్కడా వర్షం నీరు నిలువకుండా చూడాలని, రోడ్లపై ప్యాచ్ వర్క్ చేయకుండా కొత్త రోడ్లను వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోడ్లు భవనాల శాఖ, జిల్లా రవాణా శాఖ, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.




## ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

ప్రజాపక్షం/కాప్రా : గత పదేళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న రూ.8200 కోట్ల ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని యూఎస్‌ఎఫ్ఐ డిమాండ్ చేసింది. గురువారం ఈసిఐఎల్ చౌరాస్తాలో యూఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి తదితరులు, విద్యార్థులతో కల్సి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అదే విధంగా ప్రయివేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించేందుకు సరైన చట్టం తీసుకొని రావాలన్నారు.


## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి : గురుపూర్ణమి సందర్భంగా వంపుగూడలోని ప్రభుత్వ పాథమిక పాఠశాల విద్యార్థులకు వాసవి మిత్ర మండలి నోట్ పుస్తకాలను పంపిణీ చేసారు. వాసవి మండలి సభ్యులు నాగరాజు, శ్రీనివాస్, తిరుమలేష్, గంప కృష్ణ,నాగేశ్వరరావు, నవీన్, తారకేశ్వర్, శివ, హరినాథ్‌లతో పాటు కాంగ్రెస్‌కు చెందిన ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వరరెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణిలతో పాటు మాజీ కార్పొరేటర్ ధన్‌పాల్ రెడ్డి, నాగశేషు, రాజేందర్, నాగరాజు, మేడ్చల్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్ డివిజన్‌లోని దుర్గానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, బ్యాగులు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరిరావు, సొసైటి సభ్యులు సత్యపాల్, విశ్వనాథ్, భాస్కర్, లాజరస్, గ్రేసి, రవి. అమిత్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

### కలెక్టర్ ప్రతీక్‌జైన్



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:విద్యార్థులకు నాణ్యమైన విద్యాభోదన అందించాలని జిల్లా కలెక్టర్ గురువారం వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామంలోని అంగన్వాడి సెంటర్‌లో పిల్లలు ఎంత మంది ఉన్నారు. ప్రతి రోజు సెంటర్ కు వస్తున్నారా పిల్లలకు గుడ్లు, పాలు ఇస్తున్నారా, బాలమృతం తాజాది ఇస్తున్నారా, వికలాంగులు, తీవ్రమైన అతితీవ్రమైన పోషకలోపం ఉన్న పిల్లలు ఎంతమంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాజరు రిజిష్టర్‌ను పరిశీలించారు. పిల్లలకు యునిఫామ్స్ వేసి చార్ట్‌పై రాసి పిల్లలతో చదవించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి ఎనిమిదవ తరగతి క్లాసు రూమ్‌లను పరిశీలించి విద్యార్థినీ విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. ఇంగ్లీష్, హింది సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని,ఇంగిష్ చెప్పి పోయెమ్స్ చదవించారు. ఈ సందర్భంగా 8వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుడు బోధిస్తున్న విధానాన్ని వీక్షించారు. విద్యార్థులు మంచిగా చదవుకొని పోటీతత్వంతో ముందుకు వెళ్లాలని అన్నారు. మీరు మంచిగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.
విద్యార్థులతో కలిసి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉండే గదులను, మరుగు దొడ్లను కలెక్టర్ పరిశీలించారు. వంట గదిని, కొత్తగా నిర్మాణమైన డైనింగ్ హాలును పరిశీలించి వంట తయారుచేసే విధానాన్ని స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టాఫ్ రిజిస్టర్‌ను పరిశీలించి, స్టోర్ రూంలో ఉన్న బియ్యం, వంట సరుకులను స్వయంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ప్రతి విద్యార్థి ఈ సంవత్సరం మెరిట్ మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. పాఠశాలలో పెండింగ్ పనులు వుంటే త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ హర్ష్‌చౌదరి, ఎంఇఒ బాబుసింగ్, ప్రధాన ఉపాధ్యాయులు శివకుమార్ ,అంగన్‌వాడి టీచర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు,



## స్థాయీసంఘంలో 14 అంశాలకు గ్రీన్ సిగ్నల్

ప్రజాపక్షం/హైదరాబాద్ : నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం జిహెచ్‌ఎంసి స్థాయీసంఘం సమావేశం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జరిగింది. సమావేశంలో 14 అంశాలు, రెండు అంశాలకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్, స్థాయీసంఘం సభ్యులు, పలవురు అధికారులు పాల్గొన్నారు. నగరంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులు, పాలనపరమైన అంశాలపై సభ్యులు చర్చించారు.



## అన్ని డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తా
### మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి

ప్రజాపక్షం/మల్కాజిగిరి : అన్ని డివిజన్లలో ప్రజా సంబంధిత పనులను పూర్తి చేస్తానని, సమస్యలను తన దృష్టికి తీసుకొని రావాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి కోరారు. కోటి మూడు లక్షల రూపాయల వ్యయంతో గౌతంనగర్ డివిజన్‌లోని శ్రీనివాసనగర్ ప్రాంతంలో బాక్స్ డ్రైన్ పనులను స్థానిక కార్పొరేటర్ మేకల సునీతతో కల్సి గురువారం ప్రారంభించారు. దీని వల్ల గత దశాబ్దకాలంగా మిర్జాలగూడ, వెంకటాద్రినగర్, రాజానగర్, రాజా శ్రీనివాస్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఎదురవుతున్న ముంపు సమస్య తీరనున్నదన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా ముంపు సమస్య లేకుండా చర్యలు తీసుకొంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి మల్కాజిగిరి సర్కిల్ అధికారులు లౌక్య, దివ్య జ్యోతి, బిఆర్‌ఎస్ శ్రేణులు మేకల రాము యాదవ్,జగదీష్ గౌడ్, హేమంత్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం : టివివి రాష్ట్ర కార్యదర్శి

ప్రజాపక్షం/కొడంగల్ : ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి సంబందిత గ్రామాల ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కె.రవీందర్‌గౌడ్ అన్నారు. గురువారం బోంరాస్‌పేట మండల పరిధిలోని ఎన్కెపల్లిలో ఉపాధ్యాయ సంఘాల, టివివి ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతు పాఠశాలలు బలోపేతమై ప్రగతి భాట సాధించాలంటే ఉపాధ్యాయులతో పాటు గ్రామస్థులు, తల్లీదండ్రుల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. జిల్లాలో ఆదర్శంగా నిలుస్తున్న ఎన్కెపల్లి పాఠశాల అందుకు ఉదహరణగా నిలిచిందని ప్రశంసించారు. దాతాల సహకారంతో విద్యార్థులకు ఉచితంగా ఐడికార్డులు, టై, బెల్టులు, షూస్, బ్యాగులు, పలకలు అందజేయడం, పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు జ్యోతి పరమేశ్వరి దంపతులు సీసీ కెమెరాలు, పరేడ్ డ్రమ్ములు ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. పూర్వ ప్రదానోపాధ్యాయులు బాకారం చంద్రశేఖర్‌ను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు గౌరారం గోపాల్, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు అనిల్‌కుమార్, దుద్యాల జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ కమిటి మహిళ సంఘాల ప్రతినిధులున్నారు.

## కబ్జాల చెరనుండి ప్రభుత్వ భూమి స్వాధీనం



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :వికారాబాద్ మండల పరిధిలోని కొత్రేపల్లి రెవెనూ శివారు నందు సర్వే నెంబర్ 164 ప్రభుత్వ భూమి అక్రమణకు గురి అయినట్లు తహసీల్దార్ పిర్యాదు వచ్చిన సందర్భంగా తహసీల్దార్ అదేశాలమేరకు విచారణ చేపట్టి ఇట్టి ప్రభుత్వ భూమి యందు కొత్రెపల్లి గ్రామనికి చేందిన శంకర్ ,యాదగిరి ,తండ్రి రామచంద్రయ్య ,ఇతరులు ఇట్టి భూమి అన్యాక్రాంతం నుండి స్వాదీనంలోకితీసుకోని హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది అని ఆర్ఐ నరేష్ తెలిపారు.

## వివిధ ప్రాంతాలలో గురు పూర్ణిమ వేడుకలు



ప్రజాపక్షం/నాగారం: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ శ్రీ రమా సహి త సత్యనారాయణస్వామి, శ్రీ షిర్డీ సాయిబాబా, శ్రీ భవానీ శంకరస్వామి, పోచమ్మ దేవస్థానంలో శ్రీ సత్యనారాయణ సేవా సమాజం ఆధ్వర్యంలో గురువారం( వ్యాస పూర్ణిమ)గురు పూర్ణిమ సందర్భంగా విశేష అభిషేకం, ఆయుష్ హోమం, సాయి సత్య వ్రతం నిర్వహించారు. అనంతరం అన్నదాన చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు అన్నంరాజు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య, సభ్యులు ఉమాశంకర్ గౌడ్, నిమ్మల శ్రీనివాస్, నాయకులు, కమిటీ సభ్యులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**కుషాయిగూడలో...** గురుపూర్ణిమ దినోత్సవం సందర్భంగా కుషాయిగూడ శివ సాయి నగర్ కాలనీలో ఎన్‌ఎఫ్‌సి రిటైర్డ్ సిఇఓ సీనియర్ సైంటిస్ట్ కంభంపాటి బలరామమూర్తిని శాలువాతో పూలమాలతో కాలనీ వాసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ప్రతినిధులు ఎంపల్లి పద్మారెడ్డి,అశోక్,చక్రపాణి, శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో:** జ్ఞానం,ఆధ్యాత్మిక జ్ఞానోదయంవైపు నడిపించే ఉపాధ్యాయులు, మార్గదర్శకులను గౌరవించడానికి ప్రతీక గురు పూర్ణిమ అని శ్రీ సరస్వతి విద్యాపీఠం తెలంగాణ ప్రాంత అధ్యక్షులు రిటైర్డ్ వైస్ చాన్సలర్ తక్కలపల్లి తిరుపతిరావు అన్నారు. గురువారం గురుపూర్ణిమ దినోత్సవం సందర్భంగా కుషాయిగూడ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో గురుపూర్ణిమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తిరుపతిరావు,శ్రీ సరస్వతి విద్యాపీఠం తెలంగాణ సేవ ప్రముఖ్ జివిఎల్‌ఎన్ శాస్త్రి,స్థానిక రిటైర్డ్ ఉపాధ్యాయులు విజయ్‌కుమార్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున్ రెడ్డి, వినోద్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు రాధిక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ

## ఇంగ్లండ్‌పై భారత అమ్మాయిలు తొలి సిరీస్ విజయం..



భారత మహిళల క్రికెట్ జట్టు కొత్త చరిత్ర సృష్టించింది. నాలుగో టీ20లో చిరస్మరణీయ విజయంతో ఇంగ్లండ గడ్డపై తొలిసారి సిరీస్ విజేతగా అవతరించింది టీమిండియా. మ్యాచ్ ఆసాంతం ఆధిపత్యం చెలాయించిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఆతిథ్య జట్టును ఆరు వికెట్ల తేడాతో ఓడించి మరో మ్యాచ్ ఉండగానే 31తో సిరీస్ కైవసం చేసుకుంది. తెలుగమ్మాయి శ్రీచరణి (2/30), ఆల్‌రౌండర్ రాధా యాదవ్(2/15).. షఫాలీ వర్మ(32) భారత జట్టు అద్భుత విజయంలో కీలక పాత్ర పోషించారు.

ఇంగ్లండ్ గడ్డపై పురుషుల జట్టు సంచలన ప్రదర్శనతో ఔరా అనిపిస్తుంటే.. మహిళల టీమ్ సైతం అదరహో అనిపించింది. 2006లో చివరిసారిగా టీ20లో ఆతిథ్య జట్టును ఓడించిన భారత్.. 19 ఏళ్ల చరిత్రను తిరగరాసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో వరుసగా రెండు విక్టరీలతో ఇంగ్లండ్‌కు షాకిచ్చిన టీమిండియా నిర్ణయాత్మక నాలుగో టీ20లోనూ పంజా విసిరింది. తొలి వికెట్‌కు 56 మూడో టీ20లో గెలుపొందిన ఇంగ్లండ అదే జోరును కొనసాగించలేకపోయింది. స్పిన్నర్లు రాధా యాదవ్(2/15), శ్రీచరణి (2/30)లు తిప్పేయగా ప్రత్యర్థి 127కే పరిమితమైంది. స్వల్ప ఛేదనలో ఓపెనర్లు షఫాలీ వర్మ(32), స్మృతి మంధాన(31)లు ధనాధన్ ఆడారు. తొలి వికెట్‌కు 56 పరుగులు రాబట్టడంతో ఇంగ్లండ బౌలర్లు బిక్కమొహం వేశారు. వీళ్లిద్దరూ ఔటయ్యాక జెమీమా రోడ్రిగ్స్(24 నాటౌట్), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(26)లు జట్టును విజయతీరాలకు చేర్చారు. 'చరిత్రలో నిలిచిపోయే సిరీస్ విజయం పట్ల సంతోషంగా ఉన్నా. మా జట్టులోని ప్రతి ఒక్కరి ప్రదర్శన పట్ల నేనెంతో గర్వపడుతున్నా. ఇంగ్లండ పర్యటన కోసం బీసీసీఐ ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహించడం మాకు ఎంతో ఉపయోగపడింది. అత్యుత్తమంగా ఆడేందుకు ప్రతిఒక్కరం కష్టంపడ్డాం. అనుకున్నట్టే మా వ్యూహాలను అమలుచేసి.. సమిష్టిగా రాణించాం. వచ్చే ఏడాది ఇక్కడే టీ20 వరల్డ్ కప్ ఆడబోతున్నాం. కచ్చితంగా ఈ సిరీస్ విజయం మాలో స్ఫూర్తి నింపుతుంది' అని మ్యాచ్ అనంతరం హర్మన్‌ప్రీత్ వెల్లడించింది. నామమాత్రమైన ఐదో టీ20 జూలై 12న జరుగనుంది. అనంతరం మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఇరుజట్లు తలపడనున్నాయి.



## తొలి సెషన్‌లో భారత బౌలర్ల జోరు..

బర్మింగ్‌హమ్‌లో భారత బౌలర్ల ధాటికి చేతులెత్తేసిన ఇంగ్లండ్ బ్యాటర్లు లార్డ్స్‌లోనూ తడబడ్డారు. లారడ్స్‌లో జరుగుతున్న మూడో టెస్టులో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి విజృంభణతో ఆతిథ్య జట్టు ఆదిలోనే కష్టాల్లో పడింది.

### ఒకే ఓవర్లో ఓపెనర్లు పెవిలియన్ చేరిన వేళ..

లార్డ్స్ మైదానంలో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌కు ఊహించని విధంగా నితీశ్ రెడ్డి నుంచి ముప్పు ఎదురైంది. కొత్త బంతితో బుమ్రా, సిరాజ్, ఆకాశ్ దీప్‌లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఈ మ్యాచ్‌లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 83 ఓవర్లలో 4 వికెట్లకు 251 పరుగులు చేసింది. జోరూట్(191 బంతుల్లో 9 ఫోర్లతో 99 బ్యాటింగ్) సెంచరీకి చేరువవ్వగా.. బెన్ స్టోక్స్(102 బం తుల్లో 3 ఫోర్లతో 39 బ్యాటింగ్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. భారత బౌలర్లలో నితీష్ కుమార్ రెడ్డి(2/46) రెండు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా తలో వికెట్ తీసారు. భారత బౌలర్ల ధాటికి ఇంగ్లండ స్లోగా ఆడింది. తమ శైలికి భిన్నంగా బ్యాటింగ్ చేసింది.

## లార్డ్స్ మ్యూజియంలో సచిన్ చిత్రపటం



లండన్: లార్డ్స్ మైదానంలో ఉన్న ఎంసీసీ మ్యూజియంలో ఇవాళ లెజెండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఇంగ్లండ్, ఇండియా మధ్య మూడో టెస్టు జరుగుతున్న నేపథ్యంలో సచిన్ చిత్రపటాన్ని ప్రదర్శించారు. స్టువర్ట్ పియర్సన్ రైట్ ఈ చిత్రపటాన్ని వేశారు. 18 ఏళ్ల క్రితం తీసుకున్న ఓ ఫోటో ఆధారంగా ఆయిల్ పేయింట్స్‌తో దీన్ని వేశారు. ఈ ఏడాది చివరి వరకు మ్యూజియంలో సచిన్ చిత్రపటం ఉంటుంది. ఆ తర్వాత దీన్ని పెవలియన్‌కు మార్చనున్నారు. గతంలో భారత మేటి క్రికెటర్లు కపిల్‌దేవ్, బిషన్ సింగ్ బేడీ, దిలీప్ వెంగ్‌సర్కర్ల పోట్రేట్లను కూడా పియర్సన్ వేశాడు. లారడ్స్‌లో తన చిత్రపటాన్ని ఉంచడం గౌరవంగా భావిస్తున్నట్లు టెండూల్కర్ చెప్పాడు. 1983లో కపిల్‌దేవ్ వరల్డ్‌ప్ గెలిచిన సమయంలో.. తొలిసారి లారడ్స్ స్టేడియాన్ని చూశానని, ఆ సందర్భం తన కండ్లల్లో ఉండిపోయిందని, ఇప్పుడు తన చిత్రపటం లారడ్స్‌లో ప్రదర్శించడం .. తన క్రికెట్ కెరీర్‌ను గుర్తుకు తెస్తున్నట్లు సచిన్ తెలిపాడు. ఎంసీసీ క్లబ్‌లో ప్రస్తుతం మూడువేల ఫోటోలు ఉన్నాయి. దాంట్లో 300 వరకు పోట్రేట్లు ఉన్నాయి.

# ఫోకస్ వ్యవసాయం



## తగ్గుతున్న పత్తి ఉత్పత్తి

దేశంలో పత్తి ఉత్పత్తి క్రమంగా తగ్గడం ఆందోళన కలిగిస్తున్న అంశం. ఇదే విషయాన్ని చర్చించడానికి ఈనెల 11వ తేదీ, శుక్రవారం పత్తి రైతులతో కీలక సమావేశాన్ని నిర్వహించనున్నట్టు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించడం సమస్య తీవ్రతకు అద్దం పడుతున్నది. ప్రపంచంలోనే అతి పెద్ద పత్తి ఉత్పత్తిదారులలో భారత్ ఒకటి. అయినప్పటికీ, గత కొంతకాలంగా పత్తి ఉత్పత్తిలో గణనీయమైన తగ్గుదల కనిపిస్తోంది. ఈ పతనం కేవలం వ్యవసాయ రంగానికే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రభావం చూపే స్థాయిలో ఉంది. పత్తి పంట అనేది దేశంలోని అనేక రాష్ట్రాల్లోని కోట్లాది రైతుల జీవనాధారం. ఇది కేవలం బట్టల తయారీకి మాత్రమే కాకుండా, పత్తి గింజలు, నూనె, పశువుల మేతకు కూడా ఉపయోగపడుతుంది. టెక్స్టైల్ ఇండస్ట్రీ ఆధారంగా ఉన్న భారతదేశం వంటి దేశంలో పత్తి ప్రధాన ముడి పదార్థంగా నిలుస్తుంది. ఇంతటి ప్రాధాన్యతను సంతరించుకున్న పత్తి ఉత్పత్తి మన దేశంలో గత దశాబ్దకాలంగా స్థిరంగా పడిపోతున్నది. 2019–20లో 360 లక్షల బేల్స్ పత్తి ఉత్పత్తి కాగా, 2024–25 సీజన్ నాటికి ఇది 295 లక్షల బేల్స్‌కు పడిపోయింది. ఇది సుమారు 18 శాతం తగ్గుదల. దేశంలోని పత్తి సాగు విస్తీర్ణం తగ్గడం, దిగుబడిలో క్షీణత, వాతావరణ మార్పులు, రైతుల నిరుత్సాహం వంటి అంశాలే దీనికి కారణాలు.

### పత్తి సాగులో సమస్యలు

పత్తి సాగు ఎక్కువగా ఖరీఫ్ కాలానికే పరిమితమవుతుంది. కానీ వర్షపాతం అసమానంగా రావడం, ఎండదెబ్బలు, వర్షాల పొడవైన విరామాలు పత్తి మొక్కల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలలో గులాబ్‌బాల్వార్మ్ అనే కీటకం పత్తి పంటపై తీవ్రంగా ప్రభావం చూపింది. ఇది బిటి పత్తికి కూడా సోకడంతో, రైతులు నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఇదే సమయంలో జాతులు వ్యతిరేకించటానికి కొత్త కీటకాలతో పోరాడటం చాలా కష్టమవుతోంది. కొత్తగా అభివృద్ధి చేసిన విత్తనాల మీద ఆశలు పెట్టుకున్నా, అవి అన్నివేళలా ఆశించిన దిగుబడిని ఇవ్వడం లేదు. ఎరువులపై అధిక ఖర్చు పెట్టినా, తగిన ఫలితం రాకపోవడం వల్ల రైతులు నష్టాల్లో పడుతున్నారు. అంతే కాదు... మార్కెట్‌లో పత్తి ధరలు తక్కువగా ఉండటంతో, రైతులు సోయాబీన్, మొక్కజొన్న, జొన్న వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇవి తక్కువ కాలంలో దిగుబడి ఇవ్వడంతో పాటు తక్కువ పెట్టుబడితో సాగ వచ్చు. పెట్టుబడికి తగినంత లాభాలు రాకపోవడం మరో సమస్య. పత్తి సాగు చేయడానికి పెట్టుబడి ఎక్కువగా అవసరం అవుతోంది. కానీ పత్తికి ఇచ్చే కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) రైతు ఖర్చుకి సరిపడే విధంగా ఉండకపోవడం వల్ల రైతులు దీన్ని వదిలేసే పరిస్థితికి చేరుతున్నారు. పత్తి పంట సాగు కోసం అవసరమైన విత్తనాల సరఫరా, వ్యవసాయ సలహాల పరంగా సమర్థవంతమైన ప్రభుత్వ విధానాలు లేకపోవడం కూడా పెద్ద సమస్యగా మారింది. ఇలావుంటే, పత్తి ఉత్పత్తి తగ్గుదల నేరుగా వస్త్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దేశీయంగా ముడిపత్తి కొరత తలెత్తడం వల్ల టెక్స్‌టైల్ ఇండస్ట్రీ దిగుమతులపై ఆధారపడుతోంది. పత్తి పత్తి పరిశ్రమ అనుబంధ రంగాల్లో పనిచేసే కార్మికులకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఇది గ్రామీణ ఉపాధిపై దుష్ప్రభావం చూపుతుంది.

దీని వల్ల ధరలు పెరగడంతో పాటు ఎగుమతుల స్థాయి తగ్గుతోంది. పత్తి సాగు చేస్తూ నష్టపోతున్న రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ప్రమాదం ఉంది.

### ప్రభుత్వ చర్యలు కీలకం

పత్తి ఉత్పత్తి పెరగడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకోబోయే చర్యలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమస్యలు చర్చించడం మాత్రమేకాదు... పరిష్కార మార్గాలు చూపాలి. పత్తి రైతులకు కేంద్రం అండగా ఉంటుందని హామీ ఇవ్వాలి. ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. వివిధ వ్యాధులను తట్టుకునే విధంగా ఉత్తమ రకాల విత్తనాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కీటకాల తీవ్రతను తట్టుకునే నూతన విత్తనాలను అభివృద్ధి చేసి రైతులకు అందించాలి. వాతావరణ అనుకూల వ్యవసాయ సాంకేతికతలపై రైతులకు అవగాహన కల్పించాలి. డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్, ఖర్చు తక్కువ చేసే వ్యవస్థలపై శిక్షణ ఇప్పించాలి. కనీస మద్దతు ధర విధానాన్ని సరైన రీతిలో అమలు చేసి, రైతుల ఆదాయాన్ని భరోసా కల్పించాలి. రైతులు నష్టాల్లో పడకుండా పత్తిని ప్రభుత్వ రంగ సంస్థలు తక్షణంగా కొనుగోలు చేసే విధానం ఉండాలి. అదే విధంగా దేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, పరిశోధన కేంద్రాలు సంయుక్తంగా పని చేసి, రైతులకు అమలులో వుండే పరిష్కారాలను అందించాలి. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోకపోతే, పత్తి ఉత్పత్తి తగ్గుదల దేశ ఆర్థిక రంగంపైన కూడా తీవ్ర ప్రభావం చూపడం ఖాయం. ఇది రైతు జీవనోపాధిపై, పరిశ్రమపై, దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నది. దీన్ని ఎదుర్కోవాలంటే ప్రధానంగా ప్రభుత్వ విధానాలు, పరిశోధన సంస్థలు, మార్కెట్ వ్యవస్థలు సమష్టిగా పని చేయాల్సిన అవసరం ఉంది. పత్తి పంటను ప్రోత్సహించడానికి సాంకేతికత, పీడకనిరోధక విత్తనాలు, సరైన ధరల విధానం వంటి అంశాలు కీలకంగా నిలుస్తాయి. గ్రామీణ రైతు సముదాయం సంక్షేమం కోసం పత్తికి కొత్త జీవం పోసే విధానాల్ని సాధించాల్సిన సమయం ఇది.

## 13, 14న సిపిఐ జిల్లా మహాసభలు

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రవీణ్‌కుమార్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 5వ జిల్లా మహాసభలు ఈ నెల 13,14 న జరుగునున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సోతుకు ప్రవీణ్ కుమార్ తెలిపారు. జిల్లా మండలంలోని వెలిశాలలో సిపిఐ నాయకులతో మహాసభల కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ 99 వసంతాలను పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా మహాసభలను రేగొండ ఎస్ఎల్ఎన్ గార్డెన్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్‌రావు ముఖ్య అతిథిలుగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా మహాసభలను ప్రజలు, మేధావులు, కార్మికులు, యువకులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజ్ సతీష్, మండల సహాయ కార్యదర్శి రేణికుంట్ల ప్రవీణ్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, రత్న రమాకాంత్, బోయిని సంతోష్, అల్లకొండ పవన్, మధుకర్, సమ్మయ్య, హరికృష్ణ, కుమార్, రామన్, ప్రసాద్, విజయ్, మౌనిష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల రక్షణకు నిత్య పోరాటం

విజయవంతమైన కార్మిక సమ్మె

ఎఐటియుసి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** కార్మికుల రక్షణకు నిత్య పోరాటాలు చేయాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య అన్నారు, కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో గురువారం ఎఐటియుసి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో జమలయ్య మాట్లాడుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్రంలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన సార్వత్రిక సమ్మె జిల్లాలో విజయవంతమైందన్నారు. 44లేబర్ చట్టాలను 20కు కుదించి నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి కార్మికుల హక్కులను కాలవస్తున్న కేంద్రప్రభుత్వం కార్మికుల నిరసనతో ఇప్పటికైనా తన మొండివైఖరిని వదులుకోవాలన్నారు. కార్మికుల 8 గంటల పని దినాలను 10 గంటలకు పెంచే యోవచనలో ప్రభుత్వం ఉందని అది కార్మిక చట్టాలకు వ్యతిరేకమన్నారు. కార్పొరేట్ రంగానికి పెద్ద పీట వేస్తూ ప్రభుత్వరంగాలను ప్రైవేటుపరం చేసేయోచనలు కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. కార్మికుల సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. అన్ని రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొని నినాదాలతో కేంద్రానికి నిరసన వ్యక్తం చేశారన్నారు. రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దదించే వరకు పోరాటాలు చేస్తూనే ఉండాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసి వారి భవిష్యత్తుకు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బుధవారం కొత్తగూడెం జిల్లాలో బిజెపి మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో వేలాదిమంది కార్మికులు ఉద్యోగులు, సింగరేణి పారిశ్రామిక కార్మికులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, బ్యాంకు, ఎస్ఐసి, పోస్టల్,టెలికం తదితర రంగాల కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని సమ్మెను విజయవంతం చేసిన కార్మిక వర్గానికి, ట్రేడ్ యూనియన్ల నాయకులకు జమలయ్య అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం ప్రవేశపెడుతున్న లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఈ ఉద్యమంలో కార్మిక వర్గం మొక్కవోని దీక్షతో పాల్గొని మోదీ ప్రభుత్వ విధానాలను వెనక్కి తిప్పి కొట్టడానికి మరో పోరాటానికి సిద్ధం కావాలని జమలయ్య పిలుపునిచ్చారు. సమావేశంలో ఎఐటియుసి కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు గెద్దాడ నగేష్, వాసిరెడ్డి మురళి, గోనెమని,వీరాస్వామి, రమణ మూర్తి, తోట రాజు, క్రిస్టఫర్, కృష్ణయ్య ,రాజు, పాషా, తదితరులు పాల్గొన్నారు.

## నస్పూర్‌లో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు

ఎఐటియుసి నాయకుల వినతి

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** కార్మికుల చికిత్సకు నస్పూర్‌లో 50 పడకల ఆసుపత్రిని తక్షణమే ఏర్పాటు చేయాలని ఎఐటియుసి నాయకులు వినతి పత్రం అందజేశారు. గురువారం శ్రీరాంపూర్ డివిజన్ పర్యటనకు వచ్చిన సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్‌ను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకం గా కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నస్పూర్ డిస్పెన్సరీ కు ఆనుకొని సింగరేణికి చెందిన స్థలంలో ఆసుపత్రి నిర్మాణం చేస్తే కార్మికులకు ఆరోగ్య సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఏరియా కార్యదర్శి మూడ సుధాకర్, ఫిట్ కార్యదర్శి విజయలక్ష్మి , సత్తయ్య పాల్గొన్నారు.



## విద్యాసంస్థల సమీపంలో సిగరెట్, గుట్కా విక్రయాలు నిషేధించాలి

ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా వినతి



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** విద్యాసంస్థల సమీపంలో గుట్కా, సిగరెట్, పాన్ పరాగ్, కైని లాంటి వాటిని విక్రయించకుండా చూడాలని కొత్తగూడెం డిఎస్‌పికి అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో గురువారం .వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.ఫహీమ్ దాదా మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని యువజన, విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యాసంస్థల సమీపంలో సిగరెట్స్, గుట్కా పాన్ పరాక్ వంటి మత్తు ద్రవ్యాలు విక్రయించడం వల్ల విద్యార్థులు తెలిసి తెలియని వయసులో వాటికి ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యాసంస్థల సమీపంలో షాపుల నిర్వహణ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇష్టానుసారంగా బస్తీలలో బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోయాయని 24 గంటలు బెల్టు షాపుల్లో మద్యం విక్రయిస్తూ యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశ భవిష్యత్తు విద్యార్థులు, యువకులేనని వారిని చెడు మార్గంలో పోనియకుండా ఆపే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా సంఘాల వారిపై ఉందనిన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యూమ్, ఉపేందర్, సురేష్, రణధీర్, బానోత్ శ్రీను, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాల్సిందే

బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** స్థానిక సంస్థల్లో బిసిరిజర్వేషన్ల బిల్లును మోదీ ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. వరంగల్ తమ్మెర భవన్‌లో జరిగిన ఖిలా వరంగల్ మండల కమిటీ సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓర్సు రాజుతో కలిసి కుమారస్వామి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత శాసనసభలో చేసిన స్థానిక సంస్థలలో 42శాతం బిసి బిల్లును గవర్నర్ ఆమోదించి కేంద్రానికి పంపించినప్పటికీ మోదీ ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించకుండా తాత్సారం చేస్తున్నారని, ఇప్పటికైనా వెంటనే స్థానిక సంస్థల బిల్లును ఆమోదించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేటు పరిశ్రమలలో నూటికి 90 శాతం బిసిలే పనిచేస్తున్నారని, కార్మికులుగా, అసంఘటిత కార్మికులుగా, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగులుగా పనిచేస్తున్న బిసిలను అణగదొక్కడానికి వారి శ్రమను దోపిడీ చేయడానికి మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. అగ్రవర్ణాల పెట్టుబడిదారుల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్న మోదీ ప్రభుత్వం పని చేస్తూ కార్మికుల ఎస్సీ, ఎస్టీ, బిసిల శ్రమను దోచుకోవడానికి 8నుంచి 10 గంటల పనిదినాన్ని కొత్త చట్టంలో చేర్చారన్నారు. హక్కులు కాల రాస్తున్న మోదీ కుట్రలను కార్మికులు, బిసిలు గమనించాలన్నారు. బిసి కులగణన చేయకుండా విద్య, ఉద్యోగ స్థానిక చట్టసభలలో బిసిల వాటా ఇవ్వకుండా మభ్యపెడుతూ 2028 వరకు కులగణన పూర్తి చేస్తామని చెప్పుతున్నారంటే, రాబోయే ఎన్నికల్లో బిసిలకు వెన్నుపోటు పొడుస్తూనే తిరిగి 2029లో జరిగే జనరల్ ఎన్నికలలో లబ్ధి పొందడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిన చట్టాన్ని తక్షణమే ఆమోదించాలనీ జూలై 15న రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే బిసిల ధర్నాలో బిసిలు అధిక సంఖ్యలో పాల్గొనాలనిఆయన కోరారు. సమావేశంలో మౌటం కుమారస్వామి, మండల కార్యదర్శి నల్లతీగల కుమార్, పద్మ, రజని, దివ్య, రమేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం



ఎఐటియుసి మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి సురేష్

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్‌కోడ్‌లను వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సురేష్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి కార్యాలయంలో కార్మిక సంఘాల జాయింట్ సమావేశం జరిగింది. సమావేశంలో సురేష్ మాట్లాడుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన సభలు, ర్యాలీలలో పెద్ద ఎత్తున అన్నిరంగాల కార్మికులు పాల్గొని బిజెపి మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారన్నారు. దేవరకద్ర, జడ్చర్ల, మహబూబ్ నగర్ పట్టణం, నియోజకవర్గ కేంద్రా ల్లో వేలాదిమంది కార్మికులు, ఉద్యోగులు, పారిశ్రామిక కార్మికులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఉద్యోగులు, బ్యాంకు, ఎస్ఐసి, పోస్టల్ టెలికం తదితర రంగాల కార్మికులు సార్వత్రిక సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారన్నారు. సమ్మెలో పాల్గొన్న కార్మిక వర్గానికి ట్రేడ్ యూనియన్ల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని, ఈ ఉద్యమంలో కార్మిక వర్గం మొక్కవోని దీక్షతో పాల్గొని మోదీ ప్రభుత్వ విధానాలను వెనక్కి కొట్టడానికి మరో పోరాటానికి సిద్ధం కావాలని సురేష్ పిలుపునిచ్చారు. సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.వెంకటేష్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, టియన్‌టియుసి జిల్లా నాయకులు డి.రాములు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికం



REGIONAL NEWS

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రి, గద్వాల

## అల్లంపూరు నియోజకవర్గం అభివృద్ధి చేస్తా



ప్రజాపక్షం/ఉండవెల్లి/ఎర్రవల్లి : అల్లంపూరు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోని మహిళలకు లక్ష్మి షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ వాహానాన్ని వంటి అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. గురువారం అల్లంపూరు చౌరస్తా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉండవెల్లి , ఇటిక్యాల, రాజోలి, వడ్డేపల్లి, ఐజ మండలాల్లోని లబ్ది దారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందజేశారు. కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు వందల ఎనభై తొమ్మిది మంది లబ్దిదారులకు అందజేశారు. బిఆర్ ఎస్ కార్యకర్త నూతన వాహానాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అల్లంపూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వారు హామీ ఇచ్చారు.



## గత పాలకులు ఇల్లు , రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు

### దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ మండలంలోని తాటికోల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గురువారం దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని విధంగా రైతన్నల సంక్షేమం కోసం 9 రోజుల్లో 9వేల కోట్లు పెట్టుబడి సాయాన్ని అందించింది మన ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు. పేద ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఆశీర్వాదం మరింత ప్రోత్సాహాన్నిస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం కోసం కృషి చేస్తున్నామని అలాగే సంవత్సరంనర కాలంలోనే ఇచ్చిన హామీలను దశల వారిగా నెరవేరుస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మహిళా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి బాల్‌నారాయణగౌడ్, మాజీ జెడ్పిటిసి అరుణసురేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, రాంసింగ్, కాటంగౌడ్, అశోక్, సుందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్‌కు 25శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న యూత్ కాంగ్రెస్‌కు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో 25 శాతం రిజర్వేషన్ కల్పించేలా అధిష్టానం దృష్టికి కృషి చేస్తామని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. దేశ, రాష్ట్ర భవిష్యత్ యువతలోనే దాగి ఉందన్నారు. యువతకు యూత్ కాంగ్రెస్ బలమైన మద్దతుగా నిలుస్తోందని చెప్పారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలపై గత పది సంవత్సరాలుగా యూత్ కాంగ్రెస్ నిర్వహించిన పోరాటాల స్ఫూర్తితో నేడు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో 1500 మోటార్ సైకిళ్లతో వైట్ హౌజ్ నుండి కొత్త బస్టాండ్, శంకర్‌విలాస్, పాత బస్టాండ్ మీదుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జవహర్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ మాదవరెడ్డి, గుర్రం శ్యాంచరణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రావ్యరెడ్డి, అంబేద్కర్, నవీన్‌చారి, పట్టణ అధ్యక్షులు అంజద్‌అలీ, మాజీ కౌన్సిలర్లు శైలేందర్, బాలుగౌడ్, రవి, రెబల్ శ్రీను, విజయభాస్కర్, ఏజాజ్, జావిద్, నరేష్, అజీం, కుక్కడపు మహేష్, బొడ్డు సాయి పాల్గొన్నారు.

## బిఎల్‌ఒలు కీలకపాత్ర పోషించాలి



**ప్రజాపక్షం/తుంగతుర్తి(-అర్వపల్లి):** బిఎల్‌వోలు ఓటర్ జాబితా తయారిలో కీలకపాత్ర పోషించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. గురువారం తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన బూత్ లెవల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ జాబితాలో చేర్చాలని, ఇటీవల మరణించిన వారి వివరాలను సుమోటోగా తీసుకొని తొలగించాలని, అలాగే ఇప్పటికే ఓటర్ జాబితాలో పేరు ఉన్న వారి పేర్లు చిరునామ, ఫోటో జంబర్ మార్పుల లాంటివి ఏమైనా ఉంటే వెంటనే సరిచేయాలని సూచించారు. తదుపరి బిఎల్‌వోలకు ఓటర్ జాబితా పరిశీలన, దిద్దుబాట్లు నూతన ఓటర్ నమోదు లాంటి వాటికి సంబంధించిన విధి విధానాలను అధికారులు అవగాహన కల్పించారు. తహసీల్దార్ శ్రీకాంత్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలని రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్,రాష్ట్ర ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని గడియారం సెంటర్లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాబినేట్ సమావేశంలో ఎన్నికల ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో 42 బిసిలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బిసిలఓట్ల ద్వారా గద్దెనెక్కి నేడు కాలయాపన చేస్తున్నారని వారు ఆరోపించారు. అదేవిధంగా బిసి సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని 33 శాతం మహిళా రిజర్వేషన్లలో కూడా బిసి మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్‌లలో 42 బిసిలకుఅవకాశం ఇవ్వాలని కోరారు. ఈ నెల 15న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నకు పార్టీలకు అతీతంగా రాష్టం లోని బి.సి సామాజిక ప్రజాప్రతినిధుల బిసి సంఘాలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోవర్కింగ్ ప్రసిడెంట్ దేవి రవీందర్, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్,సుప్ప ప్రకాష్,వల్లూరి వీరేష్,నవీన్ సాగర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# టిబి రహిత జిల్లాగా నల్లగొండ

### సవాలుగా తీసుకోవాలి : నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సాంకేతికత అంతగా అభివృద్ధి చెందని రోజుల్లోనే మన దేశంలో కమ్యూనిటీ సహకారంతో అంటువ్యాధులను సమర్ధవంతంగా ఎదుర్కొని పారద్రోలిన ఘనత వైద్యారోగ్యశాఖకు ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకోని టీబీని సైతం జిల్లా నుంచి పూర్తిగా నిర్మూలించి టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు సవాలుగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో 'టీబీ రహిత ముక్త్ భారత్ అభియాన్'పై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. వైద్యారోగ్యశాఖలో పనిచేస్తున్న డాక్టర్లు, సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు విధులను సాధారణ పద్దతిలో నిర్వహించకుండా గుర్తింపు వచ్చేలా పనిచేయాలన్నారు. అక్టోబర్ 2 నాటికి టీబీ రహిత నల్లగొండ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా ఆశాలు, ఏఎన్ఎంలు గ్రామాలకు వెళ్లి ప్రజలకు టీబీ పట్ల అవగాహన కల్పించాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండే వారిని గుర్తించి చైతన్యం చేసి పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో రైస్ మిల్లులు ఎక్కువగా ఉండడం, దుమ్ము, ధూలి ఎక్కువగా ఉన్నందున ఈ ప్రాంతంలోని ప్రజలకు టీబీ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, దీన్ని దృష్టిలో పెట్టుకోని ఇక్కడి ప్రజలకు ప్రత్యేకించి రైస్ మిల్లుల్లో పనిచేసే వారు, డ్రైవర్లు, హమాలీలు, ఇతరులు అందరికి పరీక్షలు నిర్వహించేందుకు ఒక షెడ్యూల రూపొందించాలని సబ్ కలెక్టర్‌ను ఆమె ఆదేశించారు. వివరాలను ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేయాలన్నారు. అదే విధంగా ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామపంచాయతీని సందర్శించి టీబీపై అవగాహన కల్పించాలన్నారు. బాగా పనిచేసిన ఆశా, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను సన్మానించడం జరుగుతుందన్నారు. నల్లగొండ, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరుపున రూ.20లక్షల విలువ చేసే ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్స్ ఎక్స్‌రే మిషన్‌ను వైద్యారోగ్యశాఖకు ఇస్తున్నందున ఆమె సంఘం ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, టీబీ నియంత్రణ అధికారి కల్యాణ్‌చక్రవర్తి, డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మాతృనాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు వేణుగోపాల్‌రెడ్డి, రవి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డీఎస్‌వో వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, సంఘం కార్యదర్శి బాబి, ప్రతినిధులు భద్రం, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఫర్టిలైజర్స్ గోదాం పరిశీలించిన కలెక్టర్

పట్టణ శివారులోని అవంతివేర్ హౌసింగ్ ఫర్టిలైజర్స్ గోదామ్‌ను గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీంచి గోదాంలో ఎరువుల స్టాక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె గోదాం నుంచి ఎరువులు ఎక్కడెక్కడి సరఫరా అవుతాయో అడిగి తెలుసుకున్నారు. ఎరువుల కొరత లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎమ్మార్పీ ధరలకే యూరియాను అమ్మకాలు జరపాలని అధిక రేట్లకు విక్రయిస్తే యూరియా అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్, ఇన్‌చార్జి ఏడీఏ సైదా నాయక్, మార్క్‌ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.





## కష్టపడిన వారికి పదవులు దక్కుతాయి

### ఎమ్మెల్యే మందుల సామేలు

**ప్రజాపక్షం/నూతన్‌కల్:** ఈనెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఉమాదేవి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. పార్టీలో కష్టపడిన వారికి పదవులు దక్కుతాయని, విభేదాలు లేకుండా కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలవుతాయని ప్రతి కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని కోరారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు మండల నుండి మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మహిళ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ జన్నారెడ్డి, వివేక్‌రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాయం జయసుధ సుధాకర్‌రెడ్డి, పాల్వాయి నాగరాజు, కందాల దామోదర్‌రెడ్డి, దరిపెల్లి వీరన్న, కట్టా మల్లారెడ్డి పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులకు ప్రాధాన్యం

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



**ప్రజాపక్షం/యాదాద్రి :** భూ భారతి రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మండల తహసీల్దార్ లను ఆదేశించారు. గురువారం మినీ మీటింగ్ హాల్ మండల తహసీల్దార్ లతో భూ భారతి, రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. భూభారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా విభజిస్తూ సత్వరమే వాటిని ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. రెవిన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తూ త్వరతగతిన వాటిని పరిష్కరించాలన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాలన్నారు. అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, మండల తహసీల్దార్‌లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పంద్రాగస్టు నాటికి భూ సమస్యలు పరిష్కారం

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** పంద్రాగస్టు నాటికి భూ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టర్ చాంబర్ నందు జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి ఆర్డీవోలతో, తహసిల్దార్ లతో వెబ్ ఎక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి సదస్సులలో ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలకు సంబంధించి భూ భారతి చట్టంలోని సెక్షన్స్ అమలు చేసుకుంటూ అర్జీదారులకు నోటీసులను అందజేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, తదుపరి రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని ఆర్డీవోలు సమన్వయం చేసుకుంటూ తహసిల్దార్లచే వేగవంతంగా అర్జీలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. తదుపరి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన అర్జీలను గ్రామాల వారిగా సిబ్బంది ద్వారా అర్జీదారులకు నోటీసులు అందజేయాలని సూచించారు. నూతన రేషన్‌కార్డు కోసం వచ్చిన దరఖాస్తులు వేగవంతంగా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని తెలిపారు. ఈ వెబ్ ఎక్స్ సమావేశంలో ఆర్డీవోలు వేణుమాదవరావు, సూర్యానారాయణ, శ్రీనివాసులు, సెక్షన్ సూపరిండెంట్ సాయిగౌడ్, తహసిల్దార్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ధర్మచక్ర పరివర్తన మహోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ లోని అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన బుద్ధ వనంలో ఘనంగా ధర్మచక్ర పరివర్తన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సిద్ధార్థుడు బుద్ధునిగా మారిన తర్వాత ఆషాడ పౌర్ణమి రోజున తన శిష్యులకి ఇచ్చే మొదటి ఉపన్యాసాన్ని ధర్మ చక్ర పరివర్త దినోత్సవంగా జరుపుకుంటారు. ఈవేడుకలను బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కుందూరు జానారెడ్డి బుద్ధవ నంలోని బుద్ధ చరిత వనములో ఉన్న బుద్ధపాదాల వద్ద స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సిద్ధార్థుని పాత్రధారి, రామచంద్ర పాత్రధారి బాలీవుడ్ నటుడు గగన్ మాలిక్, వరల్డ్ బ్యాంక్ కన్సల్టెంట్ రవి బంకర్ లతో కలిసి పుష్పాంజలి ఘటించి వందనం సమర్పించారు. అనంతరం చారుసిన్హా ఐపీఎస్ అధికారి బహుకరించిన బుద్ధగయ నుండి తెచ్చిన బోధి మొక్కను బుద్ధ వనములోని ధ్యానవనములో వారు నాటి అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించి బౌద్ధ సాంప్రదాయ ప్రార్థన చేశారు.ఆ తర్వాత జనారెడ్డి గౌతమ బుద్ధుని గొప్పతనాన్ని,అతని సాధారణ జీవితాన్ని తెలియజేశారు. శాసనసభ్యులకు జయ్వీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో పేరు పొందుతున్న బుద్ధవనాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో బుద్ధవనం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ బుద్ధవనంతో పాటు సాగర్ జలాశయంలో ఉన్న చాకలి గట్టును పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, దానితో పాటు సాగర్ జలాశయం మధ్యలోఉన్న ఐలాండ్ పైన 150 అడుగుల బౌద్ధ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బాలీవుడ్ నటులు గగన్ మాలిక్ మాట్లాడుతూ బ్రాండ్ అంబాసిడర్ గా ప్రపంచ దేశాల బౌద్ధ కేంద్రాలతో బుద్ధ వనాన్ని సమన్వయం చేయడానికి కృషి చేస్తామన్నారు. వరల్డ్ బ్యాంకు కన్సల్టెంట్ రవి బంకర్ మాట్లాడుతూ నార్త్ ఇండియా నుండి బుద్ధవనానికి పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రపంచ స్థాయి బౌద్ధ కేంద్రాలను బుద్ధ వనములో నెలకొల్పడానికి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర, ఆర్ట్, ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావు, ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి నజీష్,దైవజ్ఞ శర్మ, సాగర్ సిఐ శ్రీను నాయక్, ఎస్ఐ ముత్తయ్య, ఎస్‌పిఎఫ్ ఎస్ఐ రఘు, ఇంటలిజెన్స్ ఏఎస్ఐ వెంకటరెడ్డి, వెటర్నరీ డాక్టర్ కేశవ్ అజ్మీర, యోగ మాస్టర్ సైదయ్య, మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు, స్థానిక బీసీ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు బౌద్ధాభిమానులు పాల్గొన్నారు.

## తిరుపతి దేవస్థానంలో భజనలు చేసిన రామాపురం గ్రామ భక్త మండలి


**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామ శివకేశవ భజన మండలి భక్తులు గురువారము తిరుమల తిరుపతి దేవస్థానంలో భజనలు చేశారు. గురుపౌర్ణమి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరినామ సంకీర్తనలో భాగంగా శివ కేశవ భజన మండలి భక్తులు భజన చేసినట్లు తిరుమలలో జరిగే అఖండ హరినామ సంకీర్తనలు ప్రతి సంవత్సరము నియమ నిష్టతతో స్వామి వారి సన్నిధిలో భజనలు చే స్తామని అక్కడ భజనలు చేయడం వల్ల తమ జీవితం ధన్యమైనట్లు భా విస్తామని ఈ భజన మండలిలో రామాపురం గ్రామానికి చెంది 15 మంది భక్తమండలి భక్తులం భజన చేస్తామని స్వామి వారి దగ్గర భజన చేయడం వల్ల తమ మనసు పులకిస్తుందని ఈ సందర్భంగా భజన భక్తులు అన్నారు. రామాపురం గ్రామ శివ కేశవ భజన మండలి భక్తులు తిరుమల తిరుప తిలో భజనలో చేయడం వల్ల తమ గ్రామ కీర్తి ప్రతిష్టలు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా పాగుతాయని భజన చేసిన బృందానికి ఈ సందర్భంగా గ్రామంలో ఉండే ప్రజలతో పాటు మండల తాలూకా జిల్లా స్థాయి ప్రజలు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల సహకారంతోనే శుభ్రత



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ప్రజల సహకారంతోనే పరిశుభ్రత సాధ్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంతరెడ్డి అన్నారు. గురువారం స్థానిక 35వ వార్డులో 100 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా ప్రజలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్షకాలం వస్తున్న నేపథ్యంలో నివాస ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమల ఉత్పత్తిని అడ్డుకోవడం అత్యవసరమని సూచించారు. నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని, తాగునీటి భద్రతలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. తడి, పోడి, హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అప్పగించడం ద్వారా సమర్ధవంతమైన ముడి సమాచార నిర్వహణ సాధ్యమవుతుందన్నారు. వీధుల్లో సంచరించే మూక కుక్కల నియంత్రణకు టీకాలు, బెల్టులు తప్పనిసరి అని, పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సత్యారావు, సానిటిరీ ఇన్స్‌పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎఇ తరుమల్లయ్య, వార్డు ఆఫీసర్ ప్రశాంత్, ఎన్వీరాల్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టిఎంసి శ్వేత, సయ్యద్ సమ్మి పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడుతున్న దుకాణాలపై మున్సిపల్ అధికారుల దాడులు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ వాడుతున్న దుకాణాలపై గురువారం మున్సిపల్ అధికారులు ఆకస్మికంగా దాడులు చేశారు. పట్టణంలోని ఆర్‌పి రోడ్ లోని పలు చికెన్ సెంటర్ తో పాటు కిరాణం దుకాణాలలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ ఆదేశాల మేరకు సహాయపు కమిషనర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 120 మైక్రాలకు తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లను వాడుతున్న రెండు దుకాణాలకు 2000 చొప్పున జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతం రోజురోజు పర్యావరణాన్ని కలుషితం చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 120 మైక్రాలకు పైబడిన ప్లాస్టిక్ నే వాడాలని సూచించారు. పట్టణంలో అన్ని దుకాణాలపై దాడులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ రైతు సమాజ నిర్మాణం కోసం సాగే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు నంద్యాల ప్రదీప్ రెడ్డి గడ్డం శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బధిర విద్యార్థులకు జాబ్ మేళా

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీ హైద్రాబాద్ వారు గురువారం జాబ్‌మేళా, అప్రెంటీస్‌షిప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన 16 మంది బదిర విద్యార్థులు అప్రెంటీస్‌షిప్‌కు ఎన్నికయ్యారు. వారికి 2 సంవత్సరాలు రూ.15వేలు స్టైఫండ్, భోజనం, రవాణా సౌకర్యాలు కల్పించడుతుందన్నారు. తరువాత కాలంలో అర్హులను రెగ్యులర్ జాబ్‌లోకి తీసుకుంటారు. హెచ్‌ఆర్ డిపార్ట్‌మెంట్ నాగభూషణం, ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, సమన్వయకర్త నల్లగంటి రామకృష్ణ, కట్ల వెంకటేశ్వర్లు, ఇరుగు మధుకర్, గొల్ల స్వామి, బంటు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## ఏకలవ్య మోడల్‌స్కూల్‌లో వైద్యశిబిరం



**ప్రజాపక్షం/వెల్దండ :** మండలపరిధిలోని ఏకలవ్య మోడల్‌స్కూల్లో గురువారం విద్యార్థులకు వైద్యశిబిరం నిర్వహించినట్లు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సింధు పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్‌వ్యాధులు, బలవర్ధకమైన పౌష్ఠిక ఆహారం తీసుకోవాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మురళీకృష్ణ, కవిత, పర్యవేక్షకులు జహంగీర్, చంద్రకళ, పద్మావతి, లక్ష్మ ణ్ పాల్గొన్నారు.

## సమ్మెలో పాల్గొన్న కార్మిక వర్గానికి అభినందనలు



**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి :** ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో గురువారం కార్మిక సంఘాల జాయింట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి. వెంకటేష్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, టీయూసీఐ జిల్లా నాయకులు డి.రాములు మాట్లాడుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బుధవారం రోజు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన సభలో ర్యాలీలలో పెద్ద ఎత్తున పాల్గొని బిజెపి మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో దేవరకద్ర, జడ్చర్ల, మహబూబ్ నగర్ పట్టణంలో నియోజకవర్గ కేంద్రాల్లో వేలాదిమంది కార్మికులు ఉద్యోగులు పారిశ్రామిక కార్మికులు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ , బ్యాంకు, ఎస్ఐసి, పోస్టల్ టెలికం తదితర రంగాల కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని సమ్మెను జయప్రదం చేసిన కార్మిక వర్గానికి ట్రేడ్ యూనియన్ల నాయకులు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని ఈ ఉద్యమంలో కార్మిక వర్గం మొక్కవోని దీక్షతో పాల్గొని మోడీ ప్రభుత్వ విధానాలను వెనక్కి కొట్టడానికి మరో పోరాటానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.

## ఫింగర్ ప్రింట్ డివైస్‌తో ఆకస్మిక తనిఖీలు : ఎస్ఐ వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/నారాయణపేట జిల్లా :** నారాయణపేట జిల్లా కేంద్రంలో దొం గతనాల నివారణకు జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఎక్లాసుపూర్ ప్రధాన రహదారిపై ఫింగర్ ప్రింట్ డివైస్‌తో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపా రు. కర్ణాటక నుంచి వచ్చే పోయే వాహనాలను, అపరిచిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా కేం ద్రంలో ఎవరైనా అనుమానస్పదంగా తిరిగిన, కనిపించిన వెంటనే ప్రజలు లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్సై తెలిపారు.

## విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి




**ప్రజాపక్షం/ కృష్ణ :** గురువారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మురహరి దొడ్డిను మండల విద్యాధికారి నిజాముద్దీన్ పర్యవేక్షణ చేసి ఎఫ్ఎల్ఎన్ అమలులో భాగంగా విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని సూచన చేశారు. పర్యవేక్షణలో భాగంగా 5వ తరగతి గది పరిశీలన చేసి విద్యార్థులతో బోర్డు పై రాసిన తెలుగు పదాలు చదివించడం, ఎక్కాలను అడగడం జరిగింది. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది. మధ్యాహ్న భోజనంకు సంబంధించిన రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ పర్యవేక్షణలో భాగంగా మండల విద్యాధికారి నిజామ్ముద్దీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న, ఉపాధ్యాయులు యం.ఆర్. అజయ్ పాల్గొనడం జరిగింది.

## ఆకస్మికంగా పాఠశాల తనిఖీ



**ప్రజాపక్షం/మక్తల్ :** పట్టణ కేంద్రంలోని ఎంపిపిఎస్ ఎస్‌సి పాఠశాలను గురువారం ఎంఇఒ అనిల్ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల బోధనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బహుళ తరగతి బోధన జరుగుతున్నప్పుడు ఇతర తరగతుల విద్యార్థులు పాఠ్యపుస్తకాలు, కథల పుస్తకాలు చదవడంలో నిమగ్నమై ఉండాలని సూచించారు. పాఠ్య ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని టిఎల్ఎం టీచింగు లెర్నింగ్ మెటీరియల్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలని, అనిల్ గౌడ్ ఆదేశించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని, అలాగే ఎఫ్ఎల్ఎన్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీలో భాగంగా ఐదు రోజులు పాఠాలు బోధిస్తూ ఆరవ రోజు అసెస్మెంట్ నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రతి నెల మూడవ శనివారం జరిగే పిటిఎం పెరెంట్ టీచర్ మీటింగులో ఎఫ్ఎల్ఎన్ గురించి చర్చించాలని సూచించారు. గ్రంథాలయ పుస్తకాలను విద్యార్థులచే చదివించడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజనం మెనూను ఖచ్చితంగా పాటించాలని ఎంఇఒ అనిల్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కన్యాకుమారి, ఉపాధ్యాయులు పి.బాలరాజు, వివేకానంద పాల్గొన్నారు.

## వ్యక్తి మిస్సింగ్ : కేసు నమోదు



**ప్రజాపక్షం/పెబ్బేరు :** జానంపేట గ్రామానికి చెందిన వీరపాగ విజయ్ (40) అను వ్యక్తి గత కొన్ని సంవత్సరాల నుండి కంచిరావుపల్లి గ్రామంలో ఆర్ఎంపి డాక్టర్‌గా పని చేసుకుంటూ తన కుటుంబంతో కలిసి పెబ్బేరు పట్టణంలో నివాసం ఉంటున్నాడు. అయితే బుధవారం సాయంత్రం సమయం లో బీచుపల్లి గుడికి వెళ్లి వస్తానని తన భార్యకు చెప్పి ఇంటి నుండి బయలుదేరి వెళ్లడం జరిగింది. తర్వాత ఇంటికి రాకపోవడంతో తన భార్య భర్తకు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉన్నది. నిన్నటి నుండి అన్ని చోట్ల వెతికిన తన భర్త ఆచూకి గురించి తెలియకపోవడంతో పోలీస్ స్టేషన్‌ను వచ్చి అతని భార్య లక్ష్మి ఫిర్యాదు ఇవ్వగా మిస్సింగ్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ యుగంధర్ రెడ్డి తెలిపారు.

# శిశు గృహాలోని శిశువుల ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం



**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి :** శిశు గృహాలోని శిశువుల ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలో మెట్టుగడ్డ సమీపంలో ఉన్న చిల్డ్రన్ హోమ్ నిర్మాణంలో ఉన్న కొత్త భవనాన్ని, శిశు గృహ, డైట్ కాలేజీలో నిర్మాణంలో ఉన్న కొత్త భవనం నిర్మాణం ఎగ్జిబిషన్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న చిల్డ్రన్ హోమ్ భవనాన్ని పరిశీలించి భవన నిర్మాణం ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. చిల్డ్రన్ హోమ్ భవనం ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. శిశు గృహాను సందర్శించారు. శిశు గృహంలో మెనూ ప్రకారం ఆహారం లేక పోవడం గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శిశు గృహాలోని పిల్లలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని శిశు గృహాలోని శిశువులు, బాలల సంరక్షణలో విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్య సంరక్షణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించారదని అన్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు. చిన్నారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు ఇంటి వాతావరణంలో పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శిశుగృహాలోని ప్రత్యేక అవసరాలు అందిస్తున్నట్లు వివరించారు. ఫిజియోథెరఫి సేవలు అందిస్తున్నారా ఫిజియోథెరఫీ సేవలు అందిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. చిన్నారులు ఆహ్లాదకర వాతావరణంలో పెరిగేందుకు పార్కును పరిశీలించి ప్రతిరోజు పిల్లల్ని పార్క్ లో ఆడించాలని తెలిపారు. పిల్లలకు ఉపయోగపడే ఆటలు ఆడించాలని అన్నారు. ప్రతి ఒక్క చిన్నారి ఆరోగ్య వివరాలు సేకరించి వారికి సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం డైట్ కాలేజీలో నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించి నిర్మాణ పనుల ప్రగతి తెలుసుకున్నారు. డైట్ కళాశాల విద్యార్థినిలు ఏర్పాటు చేసిన ఒక రోజు ఎగ్జిబిషన్ కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా మహిళా, శిశు, వయో వృద్ధులు, దివ్యాం గుల సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రుల బృందం పర్యటన

**ప్రజాపక్షం/వెల్దండ :** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలకేంద్రంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ , జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదరరాజనర్సింహ్మ, రోడ్లుభవనాలశాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పర్యాటకశాఖమంత్రి జూపల్లికృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు మండలకేంద్రంలోని రూ.65కోట్ల అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 11.45నిమిషాలకు మండలకేంద్రంలోని వెల్దండ నుండి సిర్సనగండ్లవరకు రూ.40కోట్లతో నిర్మించే బిటిరోడ్డు రెండువరుసల రోడ్డుకు , 12.30నిమిషాలకు మండలకేంద్రంలో బోజన విరామం , మధ్యాహ్నం 1.30నిమిషాలకు కొట్రచౌరస్తావద్ద తలకొండపల్లినుంచి కల్వకుర్తి సుమారు 22కిలోమీటర్ల వరకు రూ.65కోట్లతో నిర్మించే బిటిరోడ్డు రెండువరుసల రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు.

### బ్రిడ్జిని పరిశీలించిన ఎస్ఐ

వెల్దండనుండి చారకొండవరకు రెండు వరుసల బిటిరోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా మండలపరిధిలోని బైరాపూర్ గ్రామంలో నూతనంగా వాగుపై బ్రిడ్జి నిర్మాణం నిమిత్తం రీటెండరింగ్ చేసి పనులను గురువారం బ్రిడ్జిని ఆర్అండ్‌బి అధికారులు ఎస్ఈ శివకుమార్, సిఇ మోహన్‌నాయక్, ఈఈ దేశ్యనాయక్, డిఇ నాగలక్ష్మి, కాంట్రాక్టర్ శశిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు రాజు యాదవ్ పరిశీలించారు.



## ఉపాధ్యాయుల సంక్షేమమే తపస్ లక్ష్యం



**ప్రజాపక్షం/ నారాయణపేట్ :** నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా తపస్ పని చేస్తుందని తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని గ్రౌండ్, బాలికల ఉన్నత పాఠశాలలో సభ్యత్వ అభియాన్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన



**ప్రజాపక్షం/వీపనగండ్ల :** విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు పాఠాలను బోధించాలని మండల విద్యాధికారి నర్సింహ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను, పిఎం వీపనగండ్ల, ఎంఆర్‌సి పాఠశాలను, పిఎస్, బిసి కాలనీ పాఠశాలను తనిఖీ చేశారు. కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఏ విద్యార్థులు అయితే గణితంలో వెనుకబడి ఉన్నారో వారిపై ప్రత్యేక దృష్టి వహించేటట్లు చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. బేస్ లైన్ టెస్ట్‌కి సంబంధించిన మార్కులు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో అప్లోడ్ చేయాలని, మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన మెనూ ప్రకారం విద్యార్థులకు అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాయిలత, కల్పన, అరుణ, ఉపాధ్యాయులు రవి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## వీరన్నపేట, గుర్రంగట్టు ప్రాంతంలో చిరుత సంచారం




**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి :** మహబూబ్ నగర్ పట్టణంలో వీరన్నపేట, గుర్రంగట్టు ప్రాంతం వద్ద చిరుత సంచారం. గత పది రోజుల నుండి గుర్రంగట్టు ప్రాంతం వద్ద చిరుతపులి సంచరిస్తూ ప్రజలను భయబాంతులను కలిగిస్తున్నది. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి పులి తిరిగే ప్రదేశంలో బోను అమర్చినారు. ప్రజలను అవగాహన కల్పించి అప్రమత్తంలను చేసివారు. చిరుతను, ప్రజల సురక్షణ కోరకు పోలీసుల సహకారం కూడా తోడుగా తీసుకోవడం జరిగింది. ఇట్టి విషయమై జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, అటవీ క్షేత్రధికారి, కమాలుద్దిన్, లక్ష్మి కాంత్ రావు, నాగజ్యోతి, డిఆర్ఓలు, బీట్ అధికారులు సంఘటన స్థలాన్ని పర్యవేక్షించారు. కాగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి , జిల్లా ఎస్పి డి.జానకితో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. చిరుత సంచారంతో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు ఉత్పన్నం కాకుండా సంబంధిత అధికారులు అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ, పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## పత్తిసాగులో అధిక సాంద్రత క్షేత్ర ప్రదర్శన



**ప్రజాపక్షం/బిజినేపల్లి :** మండలంలో అధికసాంద్రత పత్తిసాగు చేస్తున్న గ్రామాలలో కృషివిజ్ఞాన కేంద్రం పాలెం శాస్త్రవేత్తలు గురువారం క్షేత్రపరిశీలన నిర్వహించారు. అధికసాంద్రత పత్తిసాగు చేస్తున్న అల్లిపూర్ , పోలేపల్లి, మహాదేవునిపేట్, వడ్డెమాన్ గ్రామాలలోని పంటను పరిశీలించారు. అనంతరం కృషివిజ్ఞానకేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీదేవి మాట్లాడుతూ సాగులోమేలైన యాజమాన్య పద్ధతులు సకాలంలోపాటిస్తే నాణ్యతతో పాటు అధికదిగుబడులు పొందవచ్చని రైతులకు సూచించారు. కీటకశాస్త్రవేత్త డాక్టర్ శైల పత్తిలో ఆశించే పురుగులగురించి వివరిస్తూ వాటి నివారణ చర్యలగురించి రైతులకు క్షుణ్ణంగా వివరించారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**ప్రజాపక్షం / పాన్‌గల్ :** అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అ న్నారు. గురువారం పాన్‌గల్ మండల పరిధిలోని జమ్మాపూర్ గ్రామంలో వివిధ గ్రామాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ పారటీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు పర్చడంలో విఫలం అయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో ప్రజల నుండి తీవ్ర తీవ్ర వ్యిరేకతను మూటకట్టుకుందన్నారు. రేమొదదుల గ్రామంలో సాగు నీటి కాలువలను పూడ్చి మైనింగ్ చేస్తున్నారని, నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సంబంధిత మైనింగ్ నిర్వాహకులపై కేసు నమోదు చేయించడం జరిగిందన్నారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే మైఇనంగ్ పనులను ఆపించాలని లేనిచో రైతుల పక్షాన ఉద్యమం చేపడతామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, రైతు బంధు మండల మాజీ కో ఆర్డీనేటర్ వెంకటయ్య నాయుడు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చంద్రశేఖర్ నాయక్ , జ్యోతి, నందన్ రెడ్డి, అడ్వకేట్ రవి, దశరథ్ నాయుడు, భాస్కర్ రెడ్డి, సంగనమోని శేఖర్ , సుధాకర్ యాదవ్ , రాజేష్ రెడ్డి, వీరసాగర్ , వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లా టెస్సా నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి :** తెలంగాణ ఎకనామిక్ &స్టాటిస్టికల్ సబార్డినేట్ అసోసియేషన్, మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన ఎన్నికలకు డా॥పి. కృష్ణ మోహన్, ట్రెజరర్ టిఎన్‌జిఒ మమబూబ్ నగర్ జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఇట్టి ఎన్నికలలో బందిగి నర్సిములు, ఉప గణాంక అధికారి, జిల్లా అధ్యక్షునిగా జె. శ్రీకాంత్ , మండల ప్రణాళిక గణాంక అధికారి కార్యదర్శి గా అబ్దుల్ ముజఫర్, మండల ప్రణాళిక గణాంక అధికారి ఉపాధ్యక్షునిగా, విజయ లక్ష్మి సీనియర్ అసిస్టెంట్ మహిళా జాయింట్ కార్యదర్శిగా జ్యోతి, మండల ప్రణాళిక గణాంక అధికారి ట్రెజరర్‌గా ఖాజాపాషా, మండల ప్రణాళిక గణాంక అధకారి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి. శ్రీకాంత్, మండల ప్రణాళిక గణాంక అధికారి, పబ్లిక్ కార్యదర్శిగా ఎజె సంతోష్, ఫౌజియా బేగంలు మండల ప్రణాళిక గణాంక అధికారి, ఇసి మెంబర్లుగా 202528 సంవత్సరాల పదవీ కాలానికి గాను ఎన్నికయ్యారు. అదేవిధంగా బి. రాజేష్ కుమార్ జీ ఉప గణాంక అధికారి టి.ఎన్.జీ.ఓ కేంద్ర కార్య వర్గములో ఇసి మెంబరుగా స్థానం కల్పించినందుకు టిఎన్‌జీఓ, మహబూబ్ నగర్ జిల్లా కార్యవర్గానికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గము కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జాతీయ మత్స్య రైతుల దినోత్సవం



**ప్రజాపక్షం/ ధన్వాడ/ నారాయణపేట్ :** నారాయణపేట జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఏ. కాంత్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ మత్స్య కారులు కేక్ కటింగ్ జరుపుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కాంత్ కుమార్ మాట్లాడుతూ ముదిరాజులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం జీవో నంబర్ 69 ద్వారా రాబోయే కాలంలో మన జిల్లాకు రిజర్వార్లు ఏర్పాటు కావడం ద్వారా మత్స్య సంపద పెరుగుతుందన్నారు. త్వరలో చేప పిల్లల పంపిణీ టెండర్ల నోటిఫికేషన్ వస్తుందని ఈ సందర్భంగా అధ్యక్షులు కాంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్ నాగరాజు, జిల్లా మత్స్య శాఖ అధికారి ఎస్ఏ రెహమాన్ జిల్లా మత్స్య శాఖ ఉపాధ్యక్షలు నీరటి నరసింహ నాయులు, జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్లు శ్రీనివాస్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**ప్రజాపక్షం/మక్తల్ :** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్‌డిఒ ఆధ్వర్యంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గురువారం ఉదయం మక్తల్ నియోజకవర్గంలోని జక్లేర్ మాగనూరు కృష్ణ మండలాలలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పాటలు పాడుతూ నృత్యాలు ప్రదర్శిస్తూ ప్రతి మహిళా సంఘం ద్వారా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని తద్వారా కుటుంబంలో సుఖశాంతులు ఉండేలా కృషి చేయాలని తెలియజేశారు. కుటుంబంలో ఉన్న కిశోర బాలికలు పదవతరగతి 12వ తరగతి పాసైన పిల్లలు ఆర్థికంగా ముందు చూపుతో మహిళా సంఘాలుగా ఏర్పడవచ్చని చెప్పారు. నేడు ప్రభుత్వం కిశోర బాలికల ద్వారా పొదుపు ఏర్పాటు చేస్తుంది. విడిపోయిన సంఘాలు ఏ గ్రేడ్‌కు చేరుకుంటే వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. సంఘంలో ఉన్న మహిళా ఇన్సూరెన్సు చేసుకుంటే రెండు లక్షల వరకు బీమా వర్తిస్తుందని అలాగే ప్రమాదం జరిగినప్పుడు 10 లక్షలు కుటుంబాన్ని ఆదుకుంటాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఏపీఎంలో సీసీలు, లీడర్లు బుక్కీపర్లు, మహిళలు తదితరులు కళాకారులు రవిశంకర్, కిరణ్, ఎర్ర బాలయ్య, అరుణ, సుగుణ పాల్గొన్నారు.

### కృష్ణ మండల కేంద్రంలో

కృష్ణ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో కళాకారులు పాటలు పాడుతూ నృత్యాలు ప్రదర్శిస్తూ ప్రతి మహిళా సంఘం ద్వారా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం బస్వరాజ్, ఎంఎస్ఏ అశ్విని, కాలేజీ మహిందర్, వివోఏ లక్ష్మి, సంఘ సభ్యులు, కళాజాత రవి బృందం పాల్గొన్నారు.



## పాతపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**ప్రజాపక్షం/ నారాయణపేట్ :** నారాయణపేట జిల్లా ధన్వాడ మండలంలోని పాతపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని పిడియస్‌యు ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా ఆర్టీసీ డిపో ఎస్ఐ అలువేలుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ధన్వాడ మండల్ పిడియస్‌యు అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ పాత పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు చదువుల కోసం ధన్వాడ మండల కేంద్రానికి అలాగే జిల్లా కేంద్రానికి చుట్టూ 2,3 కిలోమీటర్ల దూరం నడవాలసీ వస్తుందని దానివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని కోంతమంది చదువులు నిలిపిస్తున్నారన్నారు. అందుకని నారాయణపేట నుండి నర్వపోయే బస్సును పాతపల్లి గ్రామంలోకి వచ్చేలా చేయాలని ఆయన అన్నారు. దానివల్ల విద్యార్థులు పై చదువుల కోసం పక్కన ఉన్న బిజ్వార్‌కి పోవడానికి అలాగే నారాయణపేట జిల్లా కేంద్రంలో రావడానికి అనుకూలంగా ఉంటుందని అన్నారు. అందుకని వెంటనే ఆ గ్రామానికి బస్సు నడిపించాలని వారి డిమాండ్ చేశారు. ఒకవేళ లేని పక్షాన పిడియస్‌యు ఆధ్వర్యంలో విద్యార్థులతో విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా నాయకులు సురేష్, పివైయల్ డివిజన్ నాయకులు గణేష్, పాతపల్లి పిడిఎస్‌యు గ్రామ నాయకులు, అరవింద్, ప్రవీణ్, ఆంజనేయులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## 13న మహిళ సైకిలింగ్ ఎంపికలు



**ప్రజాపక్షం/ మక్తల్ :** నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి మహిళల సైకిలింగ్ ఎంపికలను, ఈనెల 13న ఆదివారం ఉదయం 9 గంటలకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో కేలో ఇండియా సీనియర్ మహిళలు 2006 కంటే ముందు జన్మించిన వారికి 20 కిలోమీటర్లు రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలు, జూనియర్ బాలికలు 2007 తర్వాత జన్మించిన వారికి 10 కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి మోడల్స్, సర్టిఫికెట్స్ అందజేసి ఈనెల 20 న ఆదివారం హైదరాబాదులో జరుగు కేలో ఇండియా మహిళల, బాలికల సౌత్ జోన్ జాతీయ స్థాయి సైకిలింగ్ పోటీలకు పంపుతామని జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గోపాలం తెలిపారు. సొంత సైకిల్ తో, బోనపైడ్, క్రీడా దుస్తులు, హెల్మెట్ , షూస్ ధరించి పాల్గొనాలని. కేలో ఇండియా మహిళల పౌత్ జోన్ జాతీయ స్థాయి సైకిలింగ్ పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి మెరిట్, సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుందని ఉన్నారు. ఈ సర్టిఫికెట్స్ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలలో, మెడిసిన్, ఇంజనీరింగ్ ఇతరపై చదువుల కోరకు చాలా ఉపయోగపడుతుందని గోపాలం తెలిపారు. సైకిలింగ్ క్రీడల్లో ఆసక్తి గల మహిళలు, బాలికలు తమ పేర్లను ఈనెల 12 సాయంత్రం 5 గంటల లోపు నమోదు చేసుకోవాలన్నారు. మిగతా వివరాలకు 7702713139 ను సంప్రదించలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఇటిలు పాల్గొన్నారు.

# రీల్

## 13 నుంచి తనికెళ్ళ భరణి నాటకరంగ స్వర్ణోత్సవాలు





ప్రముఖ సినీ నటుడు, రచయిత తనికెళ్ళ భరణి జీవిత నాటక రంగ స్వర్ణోత్సవాలు ఈనెల 13, 14తేదిల్లో జరుగుతాయని తనికెళ్ళ భరణి తెలిపారు. రెండు రోజుల పాటు ఈ నాటకోత్సవాలు రవీంద్ర భారతిలో జరుగుతాయని అన్నారు. 13వ తేదిన సాయంత్రం ఈ నాటకాలు ప్రారంభమవుతాయని చెప్పారు. గోరహణం, కొకొరొక్కో, గార్దబంధం, చల్ చల్ గుర్రం, జంబుద్వీపం వంటి నాటకాలను ప్రదర్శిస్తామని ఆయన తెలిపారు. సినీ నటులు ప్రకాష్ రాజ్, తమ్మారెడ్డి భరద్వాజ, కేవి రమణాచారి, బొల్లినేని క్రిష్ణయ్య, వరప్రసాద్ రెడ్డి, ఝాన్సి అతిధులుగా హాజరవుతారని భరణి పేర్కొన్నారు.



## మహావతార్ నరసింహ ట్రైలర్ రిలీజ్

హోంబాలే ఫిలమ్స్ సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ మహావతార్ సినిమా నుంచి నరసింహ అవతారం ట్రైలర్ రిలీజ్ చేశారు. హిరణ్యకశిపుడు బ్రహ్మ దేవుడి వరం కోసం ఘోర తపస్సు చేసే సీక్వెన్స్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. విష్ణువుపై భక్తితో ప్రహ్లాదుడు, తన నాస్తిక తండ్రి హిరణ్యకశిపుడి నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటాడు. ప్రహ్లాదుడిని రక్షించడానికి దిగివచ్చిన విష్ణువు అవతారమైన మహావతార్ నరసింహుడి రాకతో ట్రైలర్ ఆసక్తి కలిగించింది. ఈ సందర్భంగా నిర్మాత శిల్పా ధావన్ మాట్లాడుతూ నరసింహ ఇతిహాస కథను ఆవిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాము! ప్రతి ఫ్రేమ్, ప్రతి క్షణం, ప్రతి హార్ట్ బీట్ ఈ గొప్ప కథకు ప్రాణం పోసింది. నర్సింహ గర్జన వస్తోంది' అన్నారు ఈ చిత్రానికి దర్శకుడు అశ్వనీ కుమార్.ఈ చిత్రం 3డీలో ఐదు భారతీయ భాషలలో 2025 జూలై 25న విడుదలవుతోంది.




## ధనుష్ డి54 షూటింగ్ ప్రారంభం

డాక్టర్ ఇషారి కె. గణేష్ నేతృత్వంలోని వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ బ్యానర్‌పై ధనుష్ హీరోగా నటిస్తున్న డి54 చిత్రం షూటింగ్ ప్రారంభమైంది ఈ చిత్రంలో జాతీయ అవార్డు గ్రహీత ధనుష్ ప్రధాన పాత్రలో నటించగా, మమిత బైజుతో కలిసి నటించారు. ఈ చిత్రంలో ధనుష్ తొలిసారిగా అతనితో జతకట్టారు. కెఎస్ రవికుమార్, జయరామ్, కరుణాస్, సూరజ్ వెంజరమూడు, పృథ్వీ పాండియరాజన్ వంటి ప్రముఖ నటులు కూడా ఉన్నారు.జాతీయ అవార్డు గ్రహీత స్వరకర్త జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ , శ్రీజిత్ సారంగ్ ఎడిటింగ్ పని చేస్తున్నారు.



## ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కు ప్రభాస్ బర్త్ డే విషెస్

రాజాసాబ్ సినిమా షూటింగ్ సెట్‌లో నిర్మాత ఎస్ కేఎన్ కు రెబల్ స్టార్ ప్రభాస్ బర్త్ డే విషెస్ చెప్పారు తాజాగా ప్రభాస్‌ను రాజా సాబ్ సెట్ లో కలిశారు. ఈ సందర్భంగా ప్రభాస్‌తో తీసుకున్న ఫొటోను సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు ఈ ఫొటోలో ప్రభాస్ న్యూ స్టైలిష్ లుక్ వైరల్ గా మారింది. రాజా సాబ్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్ వ్యవహరిస్తున్నారు ఎస్ కేఎన్. డిసెంబర్ 5న రాజా సాబ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.



## కార్తీ కొత్త సినిమా షురూ

తమిళ నటుడు కార్తీ హీరోగా మార్షల్ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. పూజా కార్యక్రమాలతో ఈ సినిమా షూటింగ్ ను ప్రారంభించారు. యాక్షన్ నేపథ్యంలో వైవిధ్యమైన కథతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. కార్తీ సరసన కళ్యాణీ ప్రియాన్ హీరోయిన్ గా నటిస్తుంది. ఇతర పాత్రల్లో సత్యరాజ్, ప్రభు, ఈశ్వరీరావు, మురళీ శర్మ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు.



## ఆగస్టు 1న 'ఉసురే' విడుదల

యదార్థ సంఘటనలతో రూపొందిన ఓ వైవిధ్యమైన గ్రామీణ ప్రేమకథగా 'ఉసురే' ఆగస్టు 1న థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టీజయ్ అరుణాసలం, జననీ కునశీలన్ హీరో, హీరోయిన్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రానికి నవీన్ డి.గోపాల్ దర్శకుడు. శ్రీకృష్ణ ప్రొడక్షన్స్ సమర్పణలో బకియా లక్ష్మి టాకీస్ పతాకంపై మౌళి ఎం రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్నాయి. సీనియర్ హీరోయిన్ రాశి ఈ చిత్రంలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ '' ఇదొక వైవిధ్యమైన ప్రేమకథ. ఎంతో రియలిస్టిక్ అప్రోచ్‌తో ఈ ప్రేమకథ అందరి హృదయాలకు హత్తుకుంటుంది. సమాజంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించాం. రొమాన్స్, కామెడి, డ్రామా గా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి అంశం ఎంతో ఆస్తకికరంగా, ఉత్కంఠగా ఉంటుంది.కొత్తదనం కోరుకునే తెలుగు ప్రేక్షకులకు ఈ చిత్రం తప్పకుండా నచ్చుతుంది' అన్నారు.



## ఆగస్టు 22న యూనివర్సిటీ రిలీజ్

స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్ లో ఆర్ నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం యూనివర్సిటీ (పేపర్ లీక్). ఈ చిత్రం ఆగస్టు 22 న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా ప్రసాద్ ల్యాబ్ లో మీడియా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ నారాయణ మూర్తి, గోరేటి వెంకన్న, అద్దంకి దయాకర్, దేశపతి శ్రీనివాస్, అందేశ్రీ, జయరాజ్, నందిని సిద్దారెడ్డి, ప్రొఫెసర్ ఖాసీం తో పాటు పలువురు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు. ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ: ఈ సినిమాలో 5 పాటలు ఉన్నాయి. కీర్తిశేషులు స్వర్గీయ గద్దర్ , జలదంకి సుధాకర్, వేల్పుల నారాయణ, మోటపలుకుల రమేష్ గొప్పగా రాశారు. ఈ చిత్రం కథాశం ఏమిటంటే గత కొన్నేళ్లుగా మన విద్యారంగంలో జరుగుతున్న పేపరు లీక్ లు గ్రూపు 12 లాంటి ఉద్యోగ ప్రశ్న పత్రాల లీకులు చూస్తుంటే ఈ చదువుల కేమైంది అని పిస్తుంది. ఇలా జరుగుతూ వుంటే విద్యార్థుల భవిష్యత్ ఏం కావాలి ? నిరుద్యోగుల జీవితాలు ఏమైపోవాలి ? కుంభకోణాలు జేస్తూ ఉంటుంటే రెక్కలు తెగిన జ్ఞాన పావురాలు విలవిల కొట్టుకుంటూ ఊపిరాడక నెల రాలుతుంటే కన్న తల్లితండ్రులు ఏమై పోవాలి. ప్రశ్న పత్రాలు లీకులు మాయం కాకూడదు. అందుకే విద్యను ప్రవేటు మాఫియా కబంధ హస్తాల నుంచి విముక్తి చేసి విద్యను జాతీయం చేయాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి.అని చాటి చెప్పేదే ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ చిత్రం. ఆగస్టు 22 న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నాము అని అన్నారు.ఎడిటింగ్ మాలిక్, కెమెరా బాబూరావు దాస్ పని చేస్తున్నారు.



# నేతన్నలకు రుణమాఫీ నిధులు వారి ఖాతాలో వేసేలా చర్యలు

### అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం


ప్రజాపక్షం/హైదరాబాద్ : చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాల పరిశీలనను స్వతరమే పూర్తిచేసి, వారి ఖాతాలలో రుణమాఫీ నిధులు తక్షణమే జమ చేయాలని వ్యవసాయ, చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధింత అధికారులను ఆదేశించారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పనీతీరుపై చేనేత జౌళిశాఖ అధికారులతో మంత్రి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే ఏడాదికి గాను ''అన్ని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్ల నుండి అవసరమైన వస్త్రాల కోసం సెప్టెంబర్ నెలలోగానే ఆర్డర్లు తెప్పించుకోవడం ద్వారా నేత కార్మికులకు సంవత్సరం పొడవునా పని కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చిన ప్రభుత్వ శాఖలకు దుస్తుల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. టెస్కో నుండి సంఘాలకు వస్త్రాల ఉత్పత్తికి వర్క్ ఆర్డర్లను వెనువెంటనే అందచేసి, సకాలంలో వస్త్రాల ఉత్పత్తి జరిగేటట్టుగా చర్యలు తీసుకోవాలి.. స్వయం సహాయక సంఘాల మహిళలకు అందచేసే మహిళశక్తి చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలి. ఉత్పత్తి త్వరితగతిన పూర్తి చేయడానికి పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. టెస్కో షోరూంల పనితీరును మెరుగుపర్చి లాభాల బాటలో నడిపించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నష్టాలలో ఉన్న టెస్కో షోరూంలను లాభాలలో ఉన్న షోరూంలలో విలీనం చేయాలని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ హ్యాండీక్రాఫ్ట్స్ సంస్థలో మానవ వనరులను సక్రమంగా వినియోగించుకొని, సంస్థను అభివృద్ధి బాటలో నడిచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టి)ని హైద్రాబాద్ నుండి యాదాద్రి జిల్లా పోచంపల్లిలో శాశ్వత ప్రాతిపదికన సంవత్సరంలోగా ఏర్పాటు చేయాలిఅంతకు ముందు జౌళిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ జౌళి శాఖలో అమలవుతున్న వివిధ పథకాల అమలు తీరు తెన్నులను మంత్రికి వివరించారు.

**చేనేత పురస్కారం- గ్రహీతలకు సన్మానం :** భారత ప్రభుత్వం చేనేత, జౌళి మంత్రిత్వ శాఖ ప్రకటించిన జాతీయ చేనేత పురస్కారం 2024 కి ఎంపికైన యాదాద్రి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండలం, పుట్టపాక గ్రామానికి చెందిన గజం నర్మద, గూడ పవన్ ను జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ జాతీయ చేనేత అవార్డుకు ఎంపికై చేనేత రంగంలో ఆదర్శంగా నిలిచి, తెలంగాణ రాష్ట్రానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తేవడం గర్వకారణమన్నారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, అడిషన్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

### కూనంనేని సాంబశివరావుకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ ఆసోసియేషన్ వినతి

ప్రజాపక్షం/హైదరాబాద్ : సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ ఆసోసియేషన్ నాయకులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావుకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ కూనంనేని సాంబశివరావుకు వినతి పత్రం అందజేశారు. సింగరేణి విశ్రాంత కార్మికులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు గాను హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తామని, సింగరేణి ఛైర్మెన్ సి.ఎం.డి బలరాం ప్రకటించారని ఇది త్వరగా కార్యరూపం దాల్చేలా కృషి చేయాలని కూనంనేనికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తక్కువ పెన్షన్ పొందే విశ్రాంత ఉద్యోగులకు తెల్ల రేషన్ రేషన్ కార్డులు మంజూరు, ఉచిత అపరిమిత వైద్య సౌకర్యం కల్పించడంతోపాటు కనీస పెన్షన్ రూ.10 వేలు చెల్లించే విధంగా ప్రభుత్వాలతో చర్చించి పై సమస్యల పరిష్కరించాలని కోరారు.




## హరించే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. అనేక సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడి ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9వ తేదీన కార్మిక, ఉద్యోగ దేశవ్యాప్త సమ్మె విజయవంతమైందని, ఇలాంటి ఉధృతమైన పోరాటాలను దేశ ,కార్మికవర్గ, పేదల ప్రయోజనాల కోసం భవిష్యత్తులో కొనసాగించాల్సిన అవసరముందన్నారు. కుల, మత రహిత సోషలిస్టు సమాజ నిర్మాణం కమ్యూనిస్టుల లక్ష్యమని, ఆ లక్ష్యం కోసం, మెరుగైన భారత దేశం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతామని ఉద్ఘాటించారు.

**విప్లవోద్యమ నిలయం మఖ్దూంభవన్**

పునర్‌నిర్మితమైన సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూభవన్ కేవలం పార్టీ కార్యాలయం కాదని, ఇది తెలంగాణ రాష్ట్రంలో విప్లవోద్యమానికి నిలయమని, విప్లవ పోరాట కార్యక్రమాలకు, విప్లవోద్యమ సాహిత్యానికి నిలయమని, ఇక్కడికి వచ్చిన కమ్యూనిస్టు శ్రేణులు పోరాట స్ఫూర్తితో ముందుకు వెళతారని రాజా అన్నారు. కమ్యూనిస్టులు అంటే ఒక జీవన విధానం అని, మానవతావాదులని, ఒక సిద్ధాంతం, ఒక సంస్కృతి అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు లౌకిక, ప్రజాస్వామ్య శక్తులలో సిపిఐకి మంచి గుర్తింపు ఉండడం అభినందనీయమని ఆయన అన్నారు.





**వర్గ దోపిడీ కొనసాగినంత కాలం కమ్యూనిస్టులు ఉంటారు : సురవరం సుధాకర్ రెడ్డి**

ప్రపంచంలో వర్గ దోపిడీ కొనసాగినంత కాలం కమ్యూనిస్టులు ఉంటారని సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సువరం సుధాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాపంగా నేడు తీవ్ర సంక్షోభంతో పాటు యుద్ధ వాతావరణం నెలకొందన్నారు. అమెరికా అధ్యక్షులుగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత యుద్ధ ప్రమాదాలు మరింత తీవ్రతరమయ్యాయని తెలిపారు. ఫలితంగా నిరుద్యోగం పెరిగి ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతుండగా, మరోవైపు కార్మికులు, యువత తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడీ కొనసాగుతోందన్నారు. ఆ క్రమంలో ప్రపంచంలో పలు దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తుండగా, భారతదేశానికి ఉత్తరాన ఉన్న నేపాల్, దక్షిణాన ఉన్న శ్రీలంకలో కమ్యూనిస్టులు అధికారం చేపట్టడం హర్షనీయమన్నారు. దేశంలోప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఫాసిస్టు పాలన కొనసాగుతుందని, ఇది పూర్తి ఫాసిజమా, పాక్షిక ఫాసిజమా అని చర్చ జరుగుతోందని, అయితే ఈ ప్రభుత్వం మాత్రం ఫాసిజం వైపు వెళుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ బుధవారం జరిగిన సార్వత్రిక సమ్మెలో 25 కోట్ల మంది పాల్గొని నిరసన వ్యక్తం చేశారని, శ్రామిక వర్గానికి తన విప్లవ జేజేలు అని అన్నారు. ప్రజా సమస్యలపై వర్గ పోరాటం చేసి ఎంతో మంది అమరులయ్యారని, ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న విజయాలను నిలబెట్టేందుకు పోరాటాలను మరింత ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. తాము విద్యార్థి నాయకులుగా ఉన్న సమయంలో నిర్మించిన మఖ్దూంభవన్‌ను 50 ఏళ్ల తర్వాత పునర్ నిర్మితం చేసిన భవనాన్ని తాను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## ఫీజుల పెంపు వ్యవహారంపై నేడు తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

పెంపునకు ప్రభుత్వం నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ పలు ఇంజనీరింగ్ కాలేజీలు హైకోర్టులో లంచ్‌మోషన్ రూపంలో పిటిషన్లు దాఖలు చేశాయి. ఫీజులు పెంపుపై శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రకటించారు. కమిటీ మార్చిలో సమావేశమైతే ఇప్పటి వరకు కాలేజీలు ఎందుకు కోర్టుకు రాలేదన్నారు. మార్చిలో సమావేశం జరిగినట్లు నమోదు చేసిన రిజిస్ట్రర్ వెంటనే కోర్టు ముందు ఉంచాలని అధికారులను ఆదేశించారు. సాయంత్రం రిజిస్టర్‌ను పరిశీలన చేశారు టీఏఎఫ్‌ఆర్‌సీ తరఫు సీనియర్ న్యాయవాది శ్రీరఘురాం వాదిస్తూ, కాలేజీలు వ్యాపారం చేయకూడదని, లాభాలతో సంబంధం లేకుండా నిర్వహించాలని సుప్రీంకోర్ట చెప్పిందన్నారు. ఫీజుల పెంపుపై నిర్ణయం తీసుకునేందకు సమయం పడుతుందన్నారు. కాబట్టి బ్లాక్ పిరియడ్(2022–23 నుంచి 2024–25)లోని ఫీజులనే 2025–26కు సిఫార్సు చేసిందన్నారు. ప్రభుత్వం తరఫున స్పెషల్ జీపీ రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. కమిటీ ప్రతిపాదనలను ఆమోదించడం మాత్రమే సర్కార్ బాధ్యతన్నారు. కొన్ని కాలేజీలు 70 శాతం వరకు పెంపును కోరాయన్నారు.

**బడిలో మరుగుదొడ్లు ఉండాల్సిందే**

జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లిలో ఆరున్నర దశాబ్దాలుగా నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 12 మరుగు దొడ్ల నిర్మాణాలను నిలివేయాలన్న పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఆ విద్యా సంస్థలో 365 మంది విద్యార్థుల్లో 250 మంది బాలికలేనని చెప్పింది. ఉండవల్లి జడ్పీ హైస్కూలులో తమ నివాసాల పక్కన మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టడాన్ని సవాలు చేస్తూ గ్రామానికి చెందిన బి. నూతన్‌కుమార్‌రెడ్డి వేసిన పిటిషన్‌ను జస్టిస్ కె. లక్ష్మణ్ బుధవారం కొట్టేస్తూ తీర్పు చెప్పారు.

**గిరి ప్రాంతాల్లో నూరు శాతం స్థానిక రిజర్వేషన్లపై రిట్**

గిరిజన ప్రాంతాల్లో స్థానిక సంస్థల పదవులన్నీ గిరిజనులకే కేటాయించాలన్న రాష్ట్ర ప్రభుత్వ చట్ట సవరణ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలైంది. నాన్ ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ వేసిన పిటిషన్‌ను జస్టిస్ టి.మాధవీదేవి గురువారం విచారణ కొనసాగించేందుకు నిరాకరించారు. సీజే బెంచ్ ముందు పిటిషన్ విచారణకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించారు. తొలుత పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ, మొత్తం పదవులను 100 శాతం రిజర్వేషన్ల వల్ల గిరిజనులు లేని విలేజ్‌ల్లో ఎన్నికలు నిలిచిపోతాయన్నారు.

## హమాస్ అంగీకారం

(మొదటి పేజీ తరువాయి)

శాంతి నెలకొంటుందని, ఈ కీలక ఆటంకాలు ఇంకా తొలగిపోలేదని తెలిపింది. ఈ రెండు సమస్యల పరిష్కారానికి సానుకూలదృష్టితో కృషి చేస్తామని ప్రకటించింది. ఒకవైపు వైట్‌హౌస్‌లో ట్రంప్–నేతన్యాహూ పరస్పర పొగడ్తల విజయభేరీ విందు సమావేశం, మరోవైపు దోహాలో ఖతార్, ఈజిప్టు మధ్యవర్తి దేశాల ద్వారా ఇజ్రాయెల్–హమాస్ పరస్పర షరతుల మధ్య పరోక్ష చర్చలు, ఇంకోవైపు గాజాలో భీకరమైన గగనతల దాడులు, హింసాత్మక చర్యల నడుమ గడచిన ఐదు రోజులూ సందిగ్ధంలో కొనసాగాయి. 60 రోజుల కాల్పుల విరమణకు రెండు దేశా ల నుండీ సంకేతాలు అందాయని ట్రంప్ ప్రకటించిన కొద్దిరోజులకు, నాలుగురోజుల పరోక్ష చర్చల తర్వా త బందీల విడుదలపై హమాస్ ప్రకటన వచ్చింది. ఏదోవిధంగా ఇజ్రాయెల్–హమాస్ మధ్య ఒప్పందం జరుగుతుందన్న వాతావరణాన్ని ట్రంప్ సృష్టించారు. హమాస్‌కు ఇదే అత్యుత్తమమైన, మేలైన చివరి అవకాశమని ట్రంప్ చెప్పిన మాటలకు హమాస్ సానుకూలంగా స్పందించినప్పటికీ చర్చల దగ్గరమాత్రం తుది నిర్ణయంపై ఊగిసలాడింది. బుధవారం మూడోరోజు చర్చల్లో రాత్రి పొద్దుపోయేవరకూ ప్రతిష్ఠంభన నెలకున్నది. ఇజ్రాయెల్ సైన్యాలు గాజాను ఖాళీచేసి వెళ్ళాలన్న హమాస్ షరతు దగ్గర చర్చలు ఆగిపోయాయి. ఇజ్రాయెల్ మొండిగా వ్యవహరిస్తున్న పరిస్థితుల్లో చర్చలు జరపలేమని పేర్కొన్న తర్వాత ఎట్టకేలకు 10 మంది బందీల విడుదలకు హమాస్ అంగీకరించింది. వీరితోపాటు మరో 18 మృతదేహాలను కూడా ముందుగా నిర్దేశించిన ప్రకారం స్వాధీనం చేయాల్సి ఉంటుంది. 2023 అక్టోబరు ఏడో తేదీన హమాస్ చేసిన దాడిలో 251మంది ఇజ్రాయెలీ పౌరులను బందీలుగా తీసుకుపోయింది. వీరిలో ఇంకా 49 మంది హమాస్ వద్దే ఉన్నారు. కానీ వీరిలో 27 మందిమరణించినట్లు భావిస్తున్నారు.

**వెస్ట్‌బ్యాంక్‌లో 50 మంది అరెస్టు :** ఇజ్రాయెల్ ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్ ప్రాంతంలో 50 మంది పాలస్తీనియన్లను ఐ డి ఎఫ్ సైనికులు గురువారంనాడు అరెస్టు చేశారు. మరోవైపు న్యాబెలస్, క్వాక్విల్యా, టుబ్రాస్, హెబ్రాస్, జెనిన్, బెత్లెహామ్, రమల్లా తదితర ప్రాంతాలలో ఇజ్రాయెల్ సైన్యం విచ్చలవిడి దాడులు కొనసాగించింది. ఆక్రమిత గాజాలో ఇళ్ళకూల్చివేత కార్యక్రమాన్ని శరవేగంగా కొనసాగిస్తోంది. యుద్ధం ప్రారంభమైనప్పటినుండీ 21 నెలల్లో ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో 1000 మంది పాలస్తీనయన్లను ఇజ్రాయెల్ సైన్యం హత్య చేసింది. గడచిన 50 యేళ్ళలో ఎన్నడూలేనంత ఎక్కువసంఖ్యలో ఇళ్ళను ఐ డి ఎఫ్ సైనికులు కూల్చివేస్తున్నారు. ఒకవైపు దోహాలో శాంతి చర్చలు జరుగుతుండగా మరోవైపు ఇజ్రాయెల్ బుధవారంనాడు 643 గాజాలో చేసిన గగనతల దాడుల్లో 40 మంది పాలస్తీనియన్లు మరణించారు. మృతుల్లో 17 మంది మహిళలు, 10 మంది పిల్లలు ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన 10 మది మరణించారు. వీరిలో ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆ హార కేంద్రాలవద్ద ఐ డి ఎఫ్ చేసిన కాల్పుల్లో 750 మంది మరణించారు. ఈ ఏడాది మార్చి 18 నుండి ఇప్పటివరకూ గాజాలో 7,200 మంది పాలస్తీనియన్లు మరణించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com